RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం




Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 13 | సంచిక : 75 | ఆదిలాబాద్ | శనివారం,జూలై 19, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12



## భారీ వర్షాల నేపథ్యంలో

### నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

గ్రేటర్ హైదరాబాద్ నగర ప్రజలకు మేయర్ సూచన వర్ష ఫిర్యాదులపై వేగంగా స్పందించాలి. అధికారులకు మేయర్ ఆదేశం

హైదరాబాద్

భారీ వర్షాల నేపథ్యంలో నగర ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అవసరమైన సాయం కోసం జీ.హెచ్.ఎమ్.సీని ఆశ్రయించాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సూచించారు.గురువారం సాయంత్రం మొదలైన వర్షం గ్రేటర్ హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో కురిసింది. ఈ నేపథ్యంలో మేయర్ విజయలక్ష్మి గురువారం నగరవాసులను అప్రమత్తం చేయడంతోపాటు, అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. భారీ వర్షాలు ఉన్నాయని, అత్యవసరమైతేనే బయటకు రావాలని లేదంటే ఇంటికే పరిమితం కావాలని సూచించారు. నగరవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, మాన్‌సూన్ ఎమర్జెన్సీ, హైడ్రా బృందాలు ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని ఆమె ఆదేశించారు.

# టీపీసీసీ చీఫ్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడు

- కేవలం వార్తల్లో ఉండేందుకే మహేష్ గౌడ్ అబద్దాలు చెప్పడాన్నే పనిగా పెట్టుకున్నారు
- మైనంపల్లి హనుమంతరావు ఉడత ఊపులకు భయపడే వారు ఎవ్వరూ లేరు
- ఇంచార్జీ మంత్రి వివేక్ జిల్లా కు ఏం చేస్తారో చెప్పకుండా చవకబారు మాటలు మాట్లాడారు
- మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మాదేవేందర్ రెడ్డి

హైదరాబాద్ : టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడు అని మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మాదేవేందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతు... కేసీఆర్ ,హరీష్ రావు లపై టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యల్లో ఆవగింజతైనా నిజాలు లేవు, కేసీఆర్ తెలంగాణ తేకపోతే నీకు పీసీసీ అధ్యక్షుడుని పదవి ఎక్కడిది అని ప్రశ్నిచారు. ఉమ్మడి రాష్ట్రం ఉంటె మీరు జన్మలో పీసీసీ అధ్యక్షుడువి అయ్యేవాడివా .రేవంత్



మెప్పు కోసం నీ స్థాయిని దిగజార్చుకుని బజారు భాష మాట్లాడుతున్నారని అన్నారు. ప్రత్యక్ష ఎన్నికల్లో ఎన్నడూ గెలవని మీరు ప్రజలకు సంబంధం లేని విషయాలు మాట్లాడుతున్నారు. కేసీఆర్ హరీష్ రావులను తిట్టడం లో ఉన్న శ్రద్ధ, రైతులకు యూరియా అందించడం లో చూపించండి. సింగూర్ నుండి సాగు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోండి. కేసీఆర్ ,హరీష్ రావుల రాజకీయ అనుభవం ముందు మీరు ఎంత. 19 నెలల్లోనే 2 లక్షల కోట్ల అప్పు తెచ్చి పదేళ్లలో frbm పరిమితి కి లోబడి నాలుగు లక్షల 20 వేల కోట్ల అప్పు తెచ్చిన కేసీఆర్ ని తప్పుబట్టడానికి సిగ్గు ఉండాలి . ఏడాది లో 2 లక్షల ఉద్యోగాల ఉద్యోగాలు ఇస్తామని ప్రియాంక తో యూత్ డిక్లరేషన్ విడుదల చేయించి మరీ 11 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు.ఆరవై వేల ఉద్యోగాలు ఇచ్చామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. వాటిలో 50 వేలు కేసీఆర్ హయం లో ఇచ్చిన నోటిఫికెషన్లే .నెలకు పది వేల కోట్ల అప్పు తెస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ డబ్బులను ఎక్కడకు మళ్లిస్తుందో మహేష్ కుమార్ గౌడ్ చెప్పాలి .కేసీఆర్ అప్పు తెచ్చి అభివృద్ధి ,సంక్షేమాల్లో తెలంగాణ ను దేశంలో అగ్రగామిగా తెలంగాణ రాష్ట్రంగా మార్చారు. తెలంగాణ లో అనేక శాశ్వత ఆస్తులు సృష్టించిన ఘనత కేసీఆర్ ది. కేసీఆర్ వచ్చాకే కరెంటు కు సాగు తాగు నీళ్లకు నోచుకోని తెలంగాణ అన్నింటా సర్ప్లస్ అయ్యింది. ప్రజాదర్బార్ పెట్టి రోజూ ప్రజలను కలుస్తానన్న రేవంత్ కోతల పై మహేష్ మాట్లాడాలి. అప్పుల కోసం అడ్డదారులు తొక్కుతూ ప్రజలకు మీరే భారంగా మారారు. స్థానిక ఎన్నికల్లో మీరు ఎన్ని ప్రలోభాలు పెట్టినా హస్తం గుర్తుకు ఓటేసేందుకు ప్రజలు సిద్ధంగా లేరు .నదీజలాల్లో రేవంత్ రాష్ట్రానికి చేస్తున్న ద్రోహాన్ని అంకెలతో సహా బయటపెట్టినందుకే మా హరీష్ రావు పై మహేష్ గౌడ్ రంకెలు వేస్తున్నారు.రాహుల్ గాంధేమో రాజ్యాంగం పట్టుకుని దేశం తిరుగుతుంటే రేవంత్ ,మహేష్ కుమార్ గౌడ్ ల నుంచి కింది స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల దాకా రాజకీయ కట్టుబాట్లు దాటి ప్రవర్తిస్తున్నారు. సాగునీటి రంగం మీ కాంగ్రెస్ నేతల ఎత్తులు హరీష్ రావు అనుభవం ,పరిజ్ఞానం ముందు నిలబడేవి కావు .హరీష్ రావు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ను టైం ఉన్నపుడు చూడండి. ఇందిరా గాంధీ 1984 లో మరణించారు, 40 యేండ్లు దాటింది అయినా చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకుంటున్న కాంగ్రెస్ నేతల తీరును చూసి జాలేస్తుంది. కేసీఆర్ మెదక్ బిడ్డ ..మెదక్ ప్రజలకు ఎవరేమిటో అంతా తెలుసు. నిజామాబాద్ నుంచి వచ్చిన మహేష్ కుమార్ గౌడ్ చెప్పాల్సిన అవసరం లేదు .మెదక్ జిల్లా కేంద్రంగా మారినా ,మెడికల్ కాలేజీ వచ్చినా ,ఘనపురం ఆయకట్ట సమర్థం పెంచడం, చెక్ డ్యామ్ ల నిర్మాణం కేసీఆర్ ఘనతే. అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ నేతలకు లేదు.బనక చర్ల పై తప్పు చేసి ఇంకా బొంకితే నమ్మడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా లేరు .ఆరవై వేల ఉద్యోగాలు ఇచ్చామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు ..వాటిలో 50 వేలు కేసీఆర్ హయం లో ఇచ్చిన నోటిఫికెషన్లే .అసెంబ్లీ ని ప్రభుత్వం లో ఉన్నవాళ్లు పెడతారు. ప్రతిపక్షం కాదు అనే సోయి కూడా లేదు. అసెంబ్లీ పెట్టండి చర్చకు సిద్ధం అని హరీష్ రావు గారు రోజూ చెబుతున్నారు, అసెంబ్లీ గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సింగూర్ నుండి సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.



## నాగర్ కర్నూల్ జిల్లాలో "ప్రజా పాలన- ప్రగతి బాట" సభ

### ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం జటప్రోలులో శుక్రవారం "ప్రజా పాలన–ప్రగతి బాట" సభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. సభకు పెద్ద ఎత్తున స్థానికులు తరలివచ్చారు.

## సమాచార భవన్ కార్యాలయంలో ఘనంగా బోనాల ఉత్సవాలు



హైదరాబాద్, జూలై 18 : సమాచార పౌర సంబంధాల శాఖ సమాచార భవన్, మాసబ్ ట్యాంక్ లో బోనాల ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సమాచార శాఖ ఉద్యోగుల కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్సవ ఊరేగింపులు, బోనాల సమర్పణ తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. సమాచార భవన్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో బోనాల సంబరాలు జరిగాయి. సమాచార శాఖ ప్రత్యేక కమీషనర్ శ్రీమతి సి.హెచ్.ప్రియాంక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం ఊరేగింపులో డప్పు విన్యాసాలు, పోతరాజుల ప్రదర్శనలతో పలు కళారూపాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో సమాచార శాఖ సంచాలకులు ఎల్.ఎల్.ఆర్. కిషోర్ బాబు, అదనపు సంచాలకులు డి.ఎస్.జగన్, జాయింట్ డైరెక్టర్లు డి.శ్రీనివాస్, కె.వెంకటరమణ, సమాచార శాఖ మాజీ డైరెక్టర్ సుభాష్ గౌడ్, సీఐఈ రాధాకిషన్, డిప్యూటి డైరెక్టర్లు యం.మధుసూధన్, సి.రాజారెడ్డి, జి.ప్రసాద్ రావు, కె.వి.సురేష్, ఆర్.ఐ.ఈ రామ్మూర్తి, సహాయ సంచాలకులు ప్రణీత్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, బిమల్ దేవ్, డిప్యూటీ ఐ.ఈ.నర్సింహా గౌడ్, అకౌంట్స్ ఆఫీసర్లు పద్మ, హేమ, టీ.ఎన్.జీ.వో నాయకులు అనిల్, జితేందర్ , దుర్గప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

## చంద్రబాబుకు తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్న సీఎం రేవంత్

- బనకచర్ల పై చర్చ జరిగిందని ఏపీ మంత్రి అంటే లేదని రేవంత్ బుకాయించాడు
- నాపై చిట్ చాట్ లో చిల్లర మాటలు మాట్లాడాడు
- ఒక్క ఆరోపణను కూడా నిరూపించలేక పోయిన ముఖ్యమంత్రి
- ఖమ్మం ప్రెస్ మీట్ లో కేటీఆర్



హైదరాబాద్ : బనకచర్ల విషయంలో అడ్డంగా దొరికన రేవంత్ రెడ్డి దాన్ని కప్పిపుచ్చుకునేందుకే డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా తనపై నికృష్టపు మాటలు మాట్లాడారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారక రామారావు విమర్శించారు. బనకచర్ల పేరుతో తన గురువు చంద్రబాబుకు రేవంత్ ఇస్తున్న గురుదక్షిణను అడ్డుకుంటామని హెచ్చరించారు. గోదావరి మిగులు జలాల్లో 1950 టీఎంసీలు, నికర జలాల్లో 968 టీఎంసీల వాటా తెలంగాణకు ఉందని మోడీ ప్రభుత్వం ప్రకటించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కాళేశ్వరం తో పాటు తెలంగాణ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా చంద్రబాబు నాయుడు వేయించిన కేసులను ఉపసంహరించుకోవాలన్నారు. అప్పుడే తెలంగాణకు న్యాయం జరుగుతుందన్నారు. ఖమ్మం లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్, రేవంత్ నోరు తెరిస్తే డ్రైనేజ్ కంటే ఎక్కువ కంపు వస్తుందన్నారు. రాష్ట్ర ప్రజలు ఆయన ప్రెస్ మీట్లు, చిట్ చాట్ లకు దూరంగా ఉండి ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల సాక్షిగా అడ్డంగా దొరికిన దొంగ రేవంత్ రెడ్డి, చిట్ చాట్ ల పేరుతో చిల్లర ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. ఒక్క తప్పు కూడా చేయలేదు కాబట్టే ధైర్యంగా మాట్లాడుతున్నామన్న కేటీఆర్, తనపై చేసిన ఆరోఫణలను రేవంత్ రెడ్డి నిరూపించాలన్నారు. లై డిటెక్టర్ టెస్టుకు కూడా సిద్దమన్న మొదటి నాయకున్ని తానే అన్నారు. ఎవరైనా మంచి మానసిక వైద్యుడికి రేవంత్ రెడ్డిని చూపించాలని ఆయన కుటుంబసభ్యులకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో రేవంత్ చేస్తున్న మోసాన్ని బీసీలు అర్థం చేసుకున్నారన్నారు.

## మల్లేష్ కులదురహంకార హత్యకు పాల్పడిన హంతకులను కఠినంగా శిక్షించాలి

-కులాంతర వివాహితులకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలి

-కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు డిమాండ్

హైదరాబాద్ :రాష్ట్రంలో ఈ ఏడాది కాలంలోనే 10 కుల దురహంకార హత్యలు జరిగాయని,ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి సర్కార్ కులాంతర వివాహిత రక్షణ చట్టం తెస్తామన్న వాగ్దానం ఎందుకు అమలు చేయట్లేదని ఇంకా ఎంతమంది ఈ కులదురహంకారానికి బలి కావాలో కాంగ్రేస్ ప్రభుత్వం సమాదానం చెప్పాలని కేవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం కిషన్ రావు పేట గ్రామంలో నలుగురి మల్లేష్ (26) అదే గ్రామానికి చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన యువతి గత కొన్నేళ్లుగా ప్రేమలో ఉన్నారని ఆ యువతికి వేరే వ్యక్తితో పెళ్లికి సిద్ధం చేస్తున్న సమాచారంతో వారి ఇంటికి వెళ్లి మల్లేష్అడిగాడని,ధీంతో ఆ యువతి తండ్రి బాబాయి కత్తులతో దాడి చేసి కులదురహంకార హత్యకు పాల్పడ్డారని చెప్పారు మల్లేష్ తక్కువ కులం వాడు కావడంతో ఈ హత్య జరిగిందన్నారు కుల దురహంకారం రోజురోజుకి పెట్రేగిపోతుందని రాష్ట్ర ప్రభుత్వం ఈ హత్యలను అరికట్టడంలో ఘోరంగా విఫలమవుతుందన్నారు రాజ్యాంగం ప్రకారం చట్టబద్ధంగా ఇద్దరూ మేజర్లు అయిన తర్వాత వివాహం తప్పు కాదన్నారు కుల అహంకారంతో ఆ జంటను విడతీయటం లేదా యువకుడిని పొట్టన పెట్టుకోవడం పరిపాటిగా మారిందన్నారు కులాంతర వివాహితులకు రక్షణ చట్టం చేయకుండా వీటిని అరికట్టలేమని చెప్పారు నలుగురు మల్లేష్ తాను ప్రేమించిన యువతి తోటే కాపురం చేస్తానని చెప్పడం ఏ విధంగా నేరమవుతుందన్నారు వివాహానికి కావలసింది వయసు గుణం మాత్రమేనన్నారు కులం మతం ప్రాంతం వివాహానికి అడ్డు రాకూడదన్నారు తక్షణమే నలుగురు మల్లేష్ కుల దురహంకారహత్య వెనుక ఉన్న పాత్రధారులను సూత్రధారులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో ఈ పదేండ్ల కాలంలో 132కులదురహంకార హత్యలు జరుగాయన్నారు ఇప్పటికైన కులాంతర వివాహితుల ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని పోలీసులు చట్ట ప్రకారంగా మేజర్లు అయిన జంటలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో మరో హత్య జరుగకుండా ప్రభుత్వం అప్రమత్తం కావాలన్నారు ప్రజలు ప్రజాస్వామిక వాదులు మల్లేష్ హత్యను ముక్తకంఠంతో ఖండించాలని అన్నారు.

# తెలంగాణ పల్లెల్లో జోరుగా పచ్చదనం పండుగ

- గ్రామాల్లో జన మహోత్సవాన్ని తలపిస్తున్న వన మహోత్సవం
- ఇప్పటి వరకు కోటి 70 లక్షల మొక్కలు నాటిన పంచాయతీ గ్రామీణాభివృద్ధి శాఖ
- మంత్రి సీతక్క నేతృత్వంలో గ్రామాల్లో ఊపందుకున్న వన మహోత్సవం

హైదరాబాద్, జూలై 18 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమం పల్లెల్లో జోరుగా సాగుతోంది. ప్రతి రోజు లక్షల సంఖ్యలో మొక్కలు నాటుతున్నారు. వనమహోత్సవ కార్యక్రమంలో బాగంగా పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏటా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం జరుగుతోంది. గత సంవత్సరం ఏకంగా 6 కోట్ల 90 లక్షల మొక్కలు నాటిన ఘనతను సాధించిన పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, ఈ సంవత్సరం 7 కోట్ల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకుని అదే దిశగా చురుకుగా పని చేస్తోంది.. ఈ ఏడాది నిర్దేశించుకున్న లక్ష్యంలో పీఆర్ ఆర్ డీ శాఖ ఆద్వర్యంలో శుక్రవారం నాటికి 1.7 కోట్ల మొక్కలను నాటారు. ఇది నిర్దేశించుకున్న మొత్తం లక్ష్యంలో 39 శాతమని అధికారులు తెలిపారు. ఇక మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని పీఆర్ఆర్డీ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. అనుగుణంగా అధికారులు పనులను వేగవంతం చేశారు. మొక్కులు నాటేందుకు గుంతలు తవ్వే కార్యక్రమం చివరి దశకు చేరుకుంది. ఇప్పటి వరకు 85 శాతం మేర గుంతలు తవ్వి మొక్కులు నాటేందుకు సిద్దం చేసినట్లు అధికారులు తెలిపారు.



అయితే నల్గొండ జిల్లాల్లో వన మహోత్సవం కాస్త మందకోడిగా సాగుతోంది. ఇప్పటి వరకు ఆ జిల్లాలో 42 వేల మొక్కలను మాత్రమే ఇప్పటి వరకు నాటారు. దీంతో ఆ జిల్లాల్లో వన మహోత్సవంలో వేగం పెంచాలని పీ ఆర్ ఆర్డీ శాఖ అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. ములుగు, ఇల్లందు, కామారెడ్డి, పెద్దపల్లి, భూపాలపల్లి వంటి నియోజకవర్గాల్లో పర్యటించిన మంత్రి సీతక్క స్వయంగా మొక్కలు నాటి ప్రజల్లో పచ్చదనం పట్ల చైతన్యం కలిగించారు. పచ్చదనం లేకపోతే భవిష్యత్తు ఉండదని, పిల్లల భవిష్యత్తు కోసమని భావించి మొక్కలను అందరూ సంరక్షించాలని పిలుపునిచ్చారు. పల్లెల్లో వనమహోత్సవం కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, మహిళా సంఘాలు, యువత, రైతులు, స్వచ్ఛంద సంస్థలు, బడి పిల్లలు పెద్దఎత్తున పాల్గొంటున్నారు. పచ్చదనం విస్తరణతో పాటు నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ తద్వారా గ్రామాల్లో మౌలిక మార్పులకు వనమహోత్సవం దోహదపడనుందని అవగాహన కల్పిస్తున్నారు. దీంతో పెద్ద ఎత్తున ప్రజలు వనమహోత్సవంలో పాల్గొంటున్నారు. దీంతో వనమహోత్సవ కార్యక్రమాలు జనమహోత్సవాన్ని తలపిస్తున్నాయి. ఈ దఫా వనమహోత్సవంలో బాగంగా పీఆర్ ఆర్ డీ శాఖ పండ్ల తోటలకు, ఉద్యానవన పంటలకు అధిక ప్రధాన్యతనిస్తోంది. ఈ సారి 22 వేల ఏకరాల్లో పండ్ల తోటలు పెంచాలని లక్ష్యం పెట్టుకోగ..ఇప్పటి వరకు 4521 ఎకరాల్లో పండ్ల మొక్కలను నాటారు. ఇది మొత్తం లక్ష్యంలో 21 శాతంగా ఉంది. మంత్రి సీతక్క, శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ ఎన్. శ్రీధర్, డైరెక్టర్ జీ. సృజన ప్రతి రోజు సమీక్షలు నిర్వహిస్తూ పనులను వేగవంతం చేస్తున్నారు. దీంతో త్వరలోనే మొక్కలు నాటే కార్యక్రమంలో నిర్దేశిత లక్ష్యాన్ని త్వరలోనే పూర్తి చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## చత్తీస్‌ఘడ్ మాజీ ముఖ్యమంత్రి భూపేశ్ భగల్ ఇంట్లో ఇవాళ ఈడీ సోదాలు

రాయ్‌పూర్ జూలై 18 : చత్తీస్‌ఘడ్ మాజీ ముఖ్యమంత్రి భూపేశ్ భగల్ ఇంట్లో ఇవాళ ఈడీ అధికారులు తనిఖీలు నిర్వమించారు. భూపేశ్ భగల్ కుమారుడు చైతన్య భగల్‌తో లింకున్న లిక్కర్ స్కామ్‌లో ఆ సోదాలు జరిగాయి. లిక్కర్ స్కామ్ ద్వారా వచ్చిన సొమ్మును చైతన్య భగేల్ మనీ ల్యాండరింగ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో దుర్గ్ జిల్లాలోని బిలాయి పట్టణంలో ఉన్న భగేల్ ఇంటికి ఈడీ అధికారులు వెళ్లారు. భూపేశ్, చైతన్య భగల్ ఇద్దరూ ఒకే చోట ఉంటున్నారు. అయితే లిక్కర్ స్కామ్‌తో లింకున్న చైతన్య భగల్ కోసం మాత్రమే ఆ ఇంటికి వెళ్లినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఇవాళ ఉదయం భారీ స్థాయిలో మాజీ సీఎం ఇంటి ముందు పోలీసులు ఉన్నారు. మార్చి 10వ తేదీన కూడా చైతన్య భగల్ ఇంట్లో ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు.ఈడీ తనిఖీలను వ్యతిరేకిస్తూ భూపేశ్ భగల్ తన ట్విట్టర్‌లో ఇవాళ ఓ పోస్టు పెట్టారు. ఇవాళ అసెంబ్లీ సమావేశాలకు చివరి రోజు అని, రాయ్‌ఘడ్ జిల్లాలోని తామ్నార్ తహిసిల్‌లో అదానీ గ్రూపు బొగ్గు గని కోసం చెట్లను నరికివేస్తున్నారని, ఆ అంశాన్ని ప్రస్తావిస్తామన్న నెపంతో ఈడీని తన ఇంటికి పంపినట్లు తన ట్వీట్‌లో భూపేశ్ ఆరోపించారు. లిక్కర్ స్కామ్ వల్ల రాష్ట్ర ఆదాయానికి భారీగా గండి పడిందని, లిక్కర్ సిండికేట్ నడిపిన వారికి సుమారు 2100 కోట్ల లాభం ముట్టినట్లు ఆరోపలు ఉన్నాయి. ఈ కేసులో ఇప్పటికే ఈడీ పలువుర్ని అరెస్టు చేసింది.

# సంపాదకీయం

## మరో చారిత్రక పోరాటం అవశ్యం

ప్రపంచ తత్వవేత్త కారల్ మార్క్స్ 1867 క్యాపిటల్ గ్రంథంలో ఒక అంశాన్ని నొక్కి చెప్పారు. 'పెట్టుబడిదారుల, కార్మికుల మధ్య వర్గ పోరాటమంటే పని గంటల పోరాటమే' అన్నారు. ఎప్పుడో పద్దెనిమిదవ శతాబ్దకాలంలో చెప్పిన ఆయన మాటలు రెండు వందల సంవత్సరాలు దాటినా మననం చేసుకుంటున్నామంటే నేటికీ కార్మికవర్గాన్ని పెట్టుబడిదారి సమాజం ఎంతగా దోచుకుంటుందో అర్థం చేసుకోవచ్చు. దేశంలో మిత్రపక్షాల సహకారంతో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ కార్పొరేట్లకు మరింత ఊడిగం చేసేందుకు పావులు కదుపుతున్నది. కార్మిక చట్టాల స్థానంలో లేబర్‌కోడ్స్ తెచ్చి అమలు చేయజూస్తోంది. ఓవైపు దాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమిస్తున్న కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం పుండుమీద కారం చల్లింది. జూలై 5న పని గంటలు 8 నుండి 10కి పెంచుతూ జీఓ నెం.282ను విడుదల చేసింది. తెలంగాణ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్–1988 పరిధిలోకి వచ్చే సంస్థల్లో పని దినానికి అనుమతించింది. బీజేపీ విధానాలకు తాము వ్యతిరేకమని నిత్యం మాట్లాడే కాంగ్రెస్ సర్కార్ రాష్ట్రంలో యాజమాన్యల లాభాల కోసం "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" పేరిట ఈ జీఓ తెచ్చింది. కార్మికుల శ్రమను దోచిపెట్టడంలో బీజేపీ, తమకు విధానపరంగా తేడా లేదని కాంగ్రెస్ నిరూపించింది. కేంద్రంలో 'బడా భారు' లేబర్ కోడ్‌లు తెస్తే రాష్ట్రంలో 'చోటా భారు' షాప్స్ యాక్ట్‌కు సవరణలు చేశారు. తెలంగాణ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్–1988 పరిధిలోకి వచ్చే సంస్థల్లో రోజుకు పది గంటల పని దినం పెంచుతూ షాప్స్‌కు మినహాయింపు ఉంటుందని జీఓలో పేర్కొన్నారు. ఈ చట్టంలోని సెక్షన్ 16, 17లకు సవరణలు చేస్తూ వ్యాపార సంస్థల్లో, కార్యాలయాల్లోని ఉద్యోగులంతా ఇక నుండి రోజుకు పది గంటలు పనిచేయాలి, వారానికి 48 గంటలు మించరాదని నిబంధన పెట్టారు. అలాంటప్పుడు ఆరు రోజులు రోజు పది గంటలకు ఎందుకు పెంచారు? సమాధానం లేదు. వారానికి అరవై గంటలు పని చేయిస్తారు. మూడు నెలల్లో 144 గంటలకు మించరాదని పేర్కొన్నారు. రోజులో ఆరు గంటలు పని చేస్తే అరగంట మాత్రమే విశ్రాంతి ఉంటుందట. కార్మికులు యంత్రాల మాదిరి పనిచేయాలి. ఓవర్ టైమ్ వేతనాలతో రోజుకు పన్నెండు గంటలు పెంచుకోడానికి వారానికి 72 గంటలకు అవకాశం కల్పించారు. కేంద్రం లేబర్ కోడ్‌లో కూడా ఇదే చెప్పింది. ఇన్ఫోసిస్, ఐటి అధిపతులు ఇదే కోరారు. పక్క రాష్ట్రంలోని ప్రపంచ బ్యాంకు ప్రియమైన ముఖ్యమంత్రి అన్ని కంపెనీల్లో, ఫ్యాక్టరీల్లో పది గంటలు పనిదినానికై నిర్ణయం తీసుకున్నారు. గతంలో యుపి, మధ్యప్రదేశ్, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పన్నెండు గంటల పనిదినం ప్రవేశపెట్టారు. ఇటీవల కర్నాటక, తమిళనాడులో ఇదే ప్రయత్నం చేశారు. ఇదే కోవలో రాష్ట్రంలో పనిదినం పెంచింది. తర్వాత అన్ని కంపెనీలకు వర్తించే విధంగా తీసుకువస్తారు.


రాష్ట్రంలో కార్మిక శాఖ లెక్కల ప్రకారం 7,79,223 ఎస్టాబ్లిష్‌మెంట్స్ ఈ జీఓ పరిధిలో ఉన్నాయి.

ఇందులో సుమారు 24,66,360 మంది ఉపాధి పొందుతున్నారు. వీరికి షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ జీఓ నెం.116 (2007) ప్రకారం వేతనాలు నిర్ణయించారు. నేటికి కనీస వేతనం రూ.12,420లు మాత్రమే. 18 ఏండ్లు గడిచినా కనీస వేతనాలు సవరించలేదు. ప్రతి ఐదేండ్లకోసారి సవరించాలి. అందుకు ప్రభుత్వాలు సిద్ధపడలేదు. కానీ 365 రోజులు 24 గంటలు తెరిచి వ్యాపారం చేసుకోడానికి పది గంటల పాటు పని చేయించుకోడానికి ఆగమేఘాల మీద జీఓ ఇచ్చారు. ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు ఇంత కన్నా నిదర్శనం ఏముంటుంది? అధిక పనిగంటల వల్ల కార్మికులు, ఉద్యోగులు ఎంత నష్టపోతారు? వ్యాపారులు ఎంత లాభ పడతారో పరిశీలిద్దాం! ఉదా: కార్మిక శాఖ షాప్ ఎంప్లాయిస్‌కు ఇచ్చిన జీఓ 116 ప్రకారం సగటున రూ.13వేలు కనీస వేతనం ఉంది. రోజుకు పదిగంటల చొప్పున నెలకు 26 రోజులకు గాను 260 గంటలు పని చేస్తారు. 8 గంటల చొప్పున 208 గంటలే పని చేయాలి. 52 గంటలు ఓవర్‌టైమ్‌కు డబుల్ వేతనం లెక్కిస్తే చట్టం ప్రకారం మరో రూ.6,500లు ఇవ్వాలి. మొత్తం 25 లక్షల మందికి ఓవర్‌టైమ్ వేతనాలను లెక్కిస్తే నెలకు రూ.1,625 కోట్లు, ఏడాదికి రూ.19,500 కోట్లు రెండు గంటలు పని పెంచడం వల్ల కార్మికులు శ్రమదోపిడీకి గురవుతారు, యజమానులు లాభపడతారు. పెరిగిన ధరల ప్రకారం కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కార్మిక సంఘాలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం కనీస వేతనాలు పెంచకపోవడం వల్ల ఒక్క ఉద్యోగి నెలకు రూ.13వేలు ఇప్పటికే నష్టపోతున్నాడు. అవి లెక్కిస్తే 25 లక్షల మందికి ఏడాదికి మరో రూ.32,500 కోట్లు నష్టపోతున్నారు. ఇదంతా ఏడాది లెక్కనే. రాష్ట్రంలోని మొత్తం 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌లో కోటి మందికి పైగా ఉన్నారు. వారందరికీ లెక్కిస్తే ఏడాదికి లక్షా 30 వేల కోట్ల రూపాయలు కార్మికులు దోపిడీకి గురవుతున్నారు. పెట్టుబడిదారి వర్గం ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి వేతనాలు పెంచనివ్వడం లేదు. ఏండ్ల తరబడి వేతన సవరణ కూడా లేదు. కార్మిక శాఖ ప్రతి పాదనలపై ముఖ్యమంత్రి మంత్రులతో కమిటీ వేసి వేతనాలు ఎలా తగ్గించాలా అని ఆలో చిస్తున్నారు. పని గంటలు పెంచడానికి మాత్రం కమిటీ వేయలేదు. చర్చ కూడా జరగలేదు. గుట్టుచప్పుడు కాకుండా జీవో జారీచేశారు.కార్మికుల శ్రమను దోచుకోవడం వల్ల పోగుపడిన పెట్టుబడి క్రమంగా గుత్త పెట్టుబడిగా మారింది. ప్రపంచీకరణ వల్ల విశ్వవ్యాప్తంగా ఫైనాన్స్ పెట్టుబడిగా విస్తరించింది. అది ఇప్పుడు దేశాల ఆర్థిక వ్యవస్థలనే అతలాకుతలం చేస్తున్నది. తన ఆటంకాలను తొలగించాలని ఒత్తిడి చేస్తున్నది. వాటిలో కీలకమైంది కార్మిక సంక్షేమ చట్టాల మార్పు లేదా రద్దు చేయడం. చారిత్రకంగా ఎన్నో పోరాటాలు, త్యాగాల వల్ల ఎనిమిది గంటల పనిదినం సాధ్యమైంది. ప్రపంచ చరిత్రలో మొదటిసారిగా 1810 రాబర్ట్ ఓవెన్‌లో 8 గంటల పనిదినం ఆలోచన రేకెత్తింది. 1817లోనే 8 గంటల పని, 8 గంటలు విశ్రాంతి, 8 గంటల వినోదం ఫార్ములా ముందుకు తెచ్చింది. ఇంగ్లాండ్‌లో కార్మికవర్గం పోరాడి 1847లో ఫ్యాక్టరీల చట్టం ద్వారా పది గంటలు చట్టబద్ధమైంది. 1866లో అంతర్జాతీయ వర్కింగ్ మెన్ అసోసియేషన్‌లో మార్క్స్ చొరవతో తీర్మానం చేసింది. 1886 అమెరికా చికాగో వీరుల త్యాగం తెలిసిందే. రష్యా విప్లవం తర్వాత ఎనిమిది గంటల పని అనేక దేశాలు సాధించుకున్నాయి. భారతదేశంలోనే 1862 హౌరా రైల్వే కార్మికుల సమ్మె 8 గంటల పని కోసం జరిగింది.

1919 ఐఎల్‌ఓ ఏర్పడ్డ తర్వాత అన్ని దేశాల్లో అమలు ప్రయత్నాలు ఊపందుకున్నాయి. ఐఎల్‌ఓ మొదటి కన్వెన్షన్‌లోనే 8 గంటల పనిదినం నిర్ణయమైంది. కానీ దీన్ని మోడీ ప్రభుత్వం ఉల్లంఘిస్తున్నది. రాష్ట్రంలోని కాంగ్రెస్ కూడా ఐఎల్‌ఓ కన్వెన్షన్ తీర్మానాన్ని ధిక్కరించి పెట్టుబడిదారులకు కార్మిక వర్గాన్ని తాకట్టు పెట్టి బానిసత్వంలోకి నెట్టివేస్తున్నది. ప్రధాని, ముఖ్యమంత్రి ఇద్దరు పెట్టుబడిదారుల కోసం ప్రపంచ పర్యటనలు చేస్తున్నారు. అక్కడి దేశాల పనిగంటలు పరిశీలించారా? అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, స్వీడన్, ఆస్ట్రేలియా, నెదర్లాండ్స్ లాంటి దేశాల్లో ఐదు రోజుల పని, రెండు రోజుల పాటు సెలవులిస్తున్నారు. వారానికి 30 గంటల నుండి నలభై గంటలలోపే అమలు చేస్తున్నారు అవసరాలకు సరిపడే వేతనాలు నిర్ణయిస్తున్నారు.కానీ మన దేశంలో పనిగంటలు పెంచుతూ చట్టాలు చేస్తున్నారు. బహుళజాతి కంపెనీలు మన దేశంలో చవకగా లభించే శ్రమశక్తి దోచుకోడానికి వస్తున్నాయి. సంపద మూటగట్టుకొని పోతున్నాయి. అందుకు పాలకవర్గాలు విధానాలను మార్పు చేసి ఏకపక్షంగా సహకరిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర కార్మికవ్యతిరేక నిర్ణయాల్ని దేశంలో వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు మాత్రమే ప్రతిఘటిస్తున్నాయి. పది కార్మిక సం ఘాలు ఒక్కటై జూలై 9న 25 కోట్ల మందితో సమ్మె చేశాయి. అయినప్పటికీ పాలక వర్గాల్లో మార్పురావడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో కార్మికవర్గమంతా ఒక్కతాటిపైకి రావాలి. దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినం కోసం మరో చారిత్రక పోరాటానికి సిద్ధమవ్వాలి.

# సమాజ సేవకు నూతనరూపం బ్యాంకుల జాతీయీకరణం

1969లో భారతదేశ ఆర్థిక చరిత్రలో ఒక ప్రధాన మలుపుగా నిలిచిన సంఘటన బ్యాంకుల జాతీయీకరణ.అదే ఏడాది జూలై 19న, ప్రధానమంత్రి ఇందిరా గాంధీ నాయకత్వంలో భారత ప్రభుత్వం తీసుకున్న బ్యాంకుల జాతీయీకరణ నిర్ణయం దేశ ఆర్థిక రంగాన్ని, ముఖ్యంగా బ్యాంకింగ్ వ్యవస్థను సమూలంగా మార్చేసింది. అప్పటి వరకు బ్యాంకింగ్ రంగం ఒక పరిమిత వర్గానికి మాత్రమే సేవలందించేది. ముఖ్యంగా పారిశ్రామిక వేత్తలు, పెద్ద రైతులు, పట్టణ వాణిజ్య వర్గాలకే ఇది అందుబాటులో ఉండేది. గ్రామీణ భారతం, వ్యవసాయ రంగం, చిన్న పరిశ్రమలు, పేద ప్రజలు బ్యాంకింగ్ వ్యవస్థకు దూరంగా ఉండిపోయారు. ఈ పరిస్థితిని మార్చాలని భావించిన ఇందిరా గాంధీ ప్రభుత్వం "బ్యాంకింగ్ ఆన్ ది డోర్ స్టెప్ ఆఫ్ ద పూర్" అనే ధ్యేయంతో బ్యాంకుల జాతీయీకరణ చర్యను చేపట్టింది. 1960వ దశకం భారతదేశానికి ఆర్థికంగా, రాజకీయంగా అనేక సవాళ్లను ఎదుర్కొన్న కాలం. స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు అధికారిక బ్యాంకింగ్ వ్యవస్థకు దూరంగా ఉన్నారు. ప్రైవేట్ బ్యాంకులు, ఎక్కువగా పారిశ్రామిక వర్గాల నియంత్రణలో ఉండి, ప్రధానంగా పెద్ద పరిశ్రమలు మరియు స్థాపిత వ్యాపారాల క్రెడిట్ అవసరాలను తీర్చడానికి మొగ్గు చూపాయి. వ్యవసాయం, చిన్న తరహా పరిశ్రమలు మరియు ఇతర ప్రాధాన్యత రంగాలను నిర్లక్ష్యం చేశాయి. ఇది రుణ పంపిణీలో గణనీయమైన అసమానతలకు దారితీసింది, సమ్మిళిత ఆర్థిక వృద్ధికి ఆటంకం కలిగించింది. అలాంటి పరిస్థితులలో...జాతీయీకరణ ద్వారా ప్రభుత్వం, బ్యాంకులలో డబ్బులను నిర్లక్ష్యం చేయబడిన రంగాలకు మళ్లించగలదని, తద్వారా సమతుల్య ప్రాంతీయ అభివృద్ధిని ప్రోత్సహించవచ్చని మరియు పేదరికాన్ని తగ్గించవచ్చని భావించారు. ప్రధానంగా నికర డిపాజిట్లు 50 కోట్లకు మించిన 14 ప్రైవేట్ షెడ్యూల్డ్ బ్యాంకులను జాతీయీకరించారు. వీటిలో అల్లాహాబాద్ బ్యాంక్, బాంక్ ఆఫ్ బరోడా, బాంక్ ఆఫ్ ఇండియా, బాంక్ ఆఫ్ మహారాష్ట్ర, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కేనరా బ్యాంక్, దేనా బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సిండికేట్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూకో బ్యాంక్ ఉన్నాయి. ఈ బ్యాంకులు దేశ డిపాజిట్లలో



85% వరకూ నిర్వహిస్తున్నట్లుగా ఉండటంతో వాటి జాతీయీకరణ ద్వారా ప్రభుత్వానికి అధిక ఆర్థిక నియంత్రణ కలిగింది. బ్యాంకింగ్ రంగాన్ని సామాజిక అభివృద్ధికి వినియోగించే దిశగా ఇది మలుపు తీసుకొచ్చింది. బ్యాంకుల జాతీయీకరణ ద్వారా కొన్ని ప్రధాన లక్ష్యాలు చేరుకోవడం జరిగింది – వ్యవసాయ రంగానికి, చిన్న పరిశ్రమలకు, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు రుణాలందింపు పెరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంక్ శాఖల విస్తరణకు ఇది నాంది పలికింది. జాతీయీకరణ వల్ల ప్రధానంగా నాలుగు ప్రధాన మార్పులు చోటుచేసుకున్నాయి. ఒకటి... గ్రామీణ బ్యాంకింగ్ విస్తరణ. రెండోది...వ్యవసాయ, మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజులకు రుణాల లభ్యత. మూడోది ... ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు బ్యాంకుల మద్దతు. నాలుగోది ... మహిళలు, ఎస్సీ, ఎస్టీ, ఇతర బహిష్కృత వర్గాల ఆర్థిక చేర్పు. 1969 నాటికి దేశవ్యాప్తంగా 8,200 బ్యాంక్ శాఖలే ఉండగా, 1991 నాటికి వాటి సంఖ్య 60,000 దాటింది. ఇందులో 30,000కు పైగా గ్రామీణ శాఖలు. వ్యవసాయరంగానికి బ్యాంకులు ఇచ్చిన రుణాల శాతం 1969లో 2.2% ఉండగా, 1980 నాటికి 15.8%కి పెరగడం గమనార్హం. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన వర్గాలు మొదటిసారిగా అధికారిక ఆర్థిక వ్యవస్థకు చేరువయ్యాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నిరుద్యోగ భృతి, రైతు రుణ మాఫీ, విద్యా రుణాలు మొదలైనవి బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా అమలవుతూ వచ్చాయి. ఇక ఇందిరా గాంధీ పాలనకు ఇది రాజకీయంగా పెద్ద బలాన్ని ఇచ్చింది. బ్యాంకుల జాతీయీకరణ పేద ప్రజల్లో మద్దతును పెంచడంతో పాటు, ఆమెను సామాజిక న్యాయమూర్తిగా ప్రజల్లో ప్రతిష్ఠించేందుకు దోహద పడింది. అయితే 1970లో సుప్రీంకోర్టు ఈ ఆర్డినెన్స్‌ను కొంతవరకూ చట్టవిరుద్ధంగా ప్రకటించడంతో, ప్రభుత్వం చట్ట సవరణ చేసి తిరిగి జాతీయీకరణను అమలు చేసింది. దీనికితోడు 1980లో మరోసారి ఆరు ప్రైవేట్ బ్యాంకులను జాతీయీకరించడం జరిగింది. వీటితో కలిపి ప్రభుత్వ యాజమాన్యం లోని షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకుల సంఖ్య 20కి చేరింది. అయితే జాతీయీకరణ తరువాత కూడా సమస్యలు లేవని చెప్పలేం. బ్యాంకుల్లో రాజకీయ దుర్వినియోగం, సంక్షేమ పథకాల పేరిట నష్టరుణాల మాఫీ, నిర్వాసిత ఆస్తుల శాతం పెరగడం, ప్రభుత్వ నియామకాల వల్ల పరిపాలనలో నైపుణ్యాల కొరత వంటి అంశాలు వ్యాపించాయి. అయినా ఇవన్నీ కలిపి చూసినపుడు, జాతీయీకరణ ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు ఒక సుదీర్ఘ, సామాజిక ధోరణిలో దిక్సూచి చూపడం జరిగింది. దేశంలో సగానికి పైగా జనాభా బ్యాంకింగ్ సేవలకు మించి ఉండే స్థితిలో ఉన్నది ఈ విధానానికే ఫలితం. 1991 ఆర్థిక సంస్కరణల అనంతరం ప్రైవేట్ బ్యాంకులకు తిరిగి ప్రవేశం లభించినా, జాతీయీకరణ ద్వారా ఏర్పాటైన బ్యాంకింగ్ మౌలిక సదుపాయాలు, సామాజిక దృక్కోణం భారత ఆర్థిక వ్యవస్థను స్థిరంగా నిలిపాయి. నేటి ఆర్థిక చర్చల్లో బ్యాంకుల విలీనాలు, సంస్థాగత పునఃనిర్మాణం, డిజిటల్ బ్యాంకింగ్ వంటి అంశాలు ముందుకు వస్తున్నా వాటికి బీజం వేసింది 1969లో తీసుకున్న బ్యాంకుల జాతీయీకరణే. ఇది కేవలం పాలనా నిర్ణయం కాదు, దేశ ఆర్థిక ప్రణాళికలో ఒక మైలురాయిగా నిలిచింది. పేదల ఆర్థిక చేర్పును, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని లక్ష్యంగా చేసుకున్న విధానాల మొదటి మెట్టు ఇదే. ఇలాంటి చర్యల ద్వారానే సమతా, సమగ్ర అభివృద్ధికి దారులు వెలుస్తాయి.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# స్వాతంత్ర్య సమరయోధుడు మంగళ్ పాండే

బ్రిటిష్ పాలన నుంచి విముక్తి కోసం అలనాడు జరిగిన పోరాటంలో ఎందరో ధీరులు ప్రాణాలర్పించారు. తెల్ల దొరలపై యుద్ధాన్ని ప్రకటించిన తొలి స్వాతంత్ర్య సమర యోధుడు మంగళ్ పాండే. ప్రాణాలకు లెక్కచేయక (బ్రిటీష్ వారి మీద తుపాకీ ఎక్కు పెట్టిన ధైర్యవంతుడు.బ్రిటిష్ వారి పెత్తనానికి తలవొగ్గి వాళ్ళు చేస్తున్న అరాచకాలు, అవమానాలు మౌనంగా భరించిన భారతీయుల ఆలోచనలను స్వేచ్ఛా స్వాతంత్ర్యాల వైపు మళ్లించిన ఘనత నిజంగా మంగళ్ పాండేదే. బ్రిటిష్ రాజ్ నుండి దేశాన్ని విడిపించేందుకు తన ప్రాణాలను అర్పించిన స్వాతంత్ర్య సమర యోధుడుగా మంగళ్ పాండే భారత చరిత్రలో ప్రసిద్ధి చెందాడు. 1857 నాటి తిరుగు బాటులో ఆయన కీలక పాత్ర పోషించాడు. మూడు పదుల వయసుకు చేరకుండానే ఉరికంబం ఎక్కేందుకు ఏమాత్రం వెనకడుగు వేయని ధైర్యవంతుడు, తన త్యాగం దేశంలోని యువతను మేల్కొలుపుతుందని, విశ్వసించాడు. తన ఆత్మ త్యాగం మరిందరో వీరులకు స్ఫూర్తిని కలిగిస్తుందని, అలా స్ఫూర్తిని పొంది భరతమాత దాస్య విముక్తికి అంకితం అవుతారని, ఆ దిశగా యత్నం చేస్తారని భావించాడు. సుమారు రెండు శతాబ్దాలు మన దేశాన్ని పాలించిన శ్వేత జాతీయులపై తిరుగుబాటును ప్రకటించిన తొలి స్వాతంత్ర్య సమర యోధుడు మంగళ్ పాండే. మంగళ్ పాండే 1827 జూలై 19 న నేటి ఉత్తర ప్రదేశ్ నందు గల పైజాబాద్ జిల్లాలోని సుర్హపుర అను గ్రామంలో ఒక సాంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. 22 సంవత్సరాల వయసులో మంగళ్ పాండే తనకు తెలిసిన వ్యక్తి ద్వారా తాను సిపాయిగా చేరాడు. శిక్షణ అనంతరం పాండేని 34 బెంగాల్ రెజిమెంట్ లోని 6వ కంపెనీకి సిపాయిగా పంపించారు. సెలవులకు ఇళ్లకు వెళ్లి వచ్చిన సైనికుల ద్వారా బ్రిటీషు వారి దోపిడీలు, దేశమంతటా చెలరేగుతున్న స్వాతంత్ర్య ఉద్యమం గురించి వార్తలు అందుతుండేవి. దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న స్థానిక పాలకులు సంఘటితంగా బ్రిటిషు వారిపై 1857 మే 31 న తిరుగుబాటు జరపాలని నిర్ణయించు కున్నారు. ఈ తిరుగు బాటుకు నాయకత్వం వహించిన వారిలో ఝాన్సీ రాణి లక్ష్మిబాయి, తాంతియా తోపె, బహదూర్ షా తదితరులు ఉన్నారు. తుపాకీ తూటాల తయారీలో గోవు, పంది కొవ్వు వాడుతున్న విషయం సైనికులకు తెలిసి లోలోపల రగిలి పోయారు. గోమాంసం వాడకం గురించి తెలుసుకున్న మంగళ్ పాండే ఉడికి పోయి, తోటి సైనికులతో తిరుగు బాటుకు పథకం వేశాడు. ఈ విషయం బ్రిటిషు అధికారులు మార్చి 29 న గుర్తించారు. తమ తమ తుపాకీలను సిద్ధంగా ఉంచుకొని, కన్పించిన బ్రిటిషు అధికారినల్లా కాల్చి పారేయాలని తోటి సైనికులందర్నీ ఉత్తేజ పర్చాడు. ఈ లోగా అధికారి వాగ్ రావటం మంగళ పాండే అతని మీద తూటా పేల్చటం జరిగింది, కానీ అది గురితప్పి అతని గుర్రానికి తగిలింది. చేతి పిస్టల్ తో కాల్పులు జరిపాడు వాగ్. తప్పించుకున్న మంగళ్ పాండే తిరగబడి, తన తుపాకీ తో కొట్టబోయాడు. అప్పటికే చేరుకున్న శార్జంట్ హ్యూసన్ వచ్చి పాండే చేతిలోని తుపాకీని నెట్టి పారేశాడు. పాండేను అరెస్ట్ చేయమని అధికారులు ఆదేశించినా ఎవ్వరూ ముందుకు రాలేదు. తెల్లవారి చేతికి చిక్కటం ఇష్టం లేక, తన తుపాకీతో తానే కాల్చుకాగా, ఆ బుల్లెట్ గాయం చేసింది, కానీ ప్రాణం తీయలేదు. తర్వాత భయంతో అతన్ని బ్రిటిషు అధికారులు సమీపించి ఆస్పత్రికి తరలించారు. వారం రోజుల్లో కోలుకున్న మంగళ్ పాండే మీద రాజద్రోహం, తిరుగుబాటు నేరాలు మోపి కోర్టులో హాజరు పరిచారు. వీలైనంత త్వరగా విచారణ ముగించటం, ఉరిశిక్ష విధించటం ఆంగ్లేయ పాలకుల దుర్నీతికి పరాకాష్ఠ. అదే జరిగింది. విచారణలో మంగళ్ పాండే ధైర్యంగా ఇలా ప్రకటించాడు... "నేను చేసిన తిరుగుబాటు నా దేశం కోసం, నా ధర్మం కోసం చేశాను. ఇది నా స్వప్రేరణతో నా మాతృభూమి కోసం చేశాను, అంతే కానీ దీనికి మరెవ్వరినీ బాధ్యులని చేయొద్దు". విచారణ పూర్తిచేసి, ఏప్రిల్ 18న ఉరితీయాలని ఉత్తర్వులు జారీ చేశారు. అప్పటికే తిరుగుబాటు వార్త వ్యాపించి, అనేక రెజిమెంట్లలో చైతన్యం మొదలయ్యింది. మరో వైపు అనేక రాజ సంస్థానాలు, సంస్థానాల్లోని ప్రజలు తిరుగుబాటుకు ఏకమయ్యారు. భారత దేశమంతా ప్రథమ స్వతంత్ర్య సంగ్రామానికి తెర లేచింది. మంగళ్ పాండే ఉరి ప్రభావంతో సైనికుల్ని అణచి వేయటానికి ఏప్రిల్ 8 నే ఉరిశిక్షను అమలు చేశారు. మంగళ్ పాండే ప్రభావమున్న సైనిక కంపెనీని పూర్తిగా రద్దు చేశారు. 2005 లో మంగళ్ పాండే పై ఒక హిందీ సినిమా తీసారు. భారత ప్రభుత్వం మంగళ్ పాండే గౌరవార్థం, అక్టోబరు 5, 1984 న ఒక తపాళా దీని చిత్రకారుడు ఢిల్లీ కి చెందిన సి.ఆర్. ప్రకాశ్.బిళ్ళను విడుదల చేసింది. భారత దేశ స్వాతంత్ర్య పోరాటపు తొలిసారి తిరుగుబాటు బావుటా ఎగురవేసిన వీరునిగా, మంగళ్ పాండే... 1857 నాటి తిరుగు బాటుకు మూలమైన వాడు, బ్రిటీష్ సిపాయిగా పనిచేస్తూ బ్రిటీష్ పాలకుల మీద తిరుగు బాటు చేసిన సాహసిగా, తొలి స్వాతంత్ర్య సమర యోధుడిగా చిర కాలం గుర్తుండి పోతాడు.

# అజరామరాలు... చందమామ శంకర్ చిత్రాలు

మన తెలుగు సంస్కృతికి ప్రతీక, భారతీయ సనాతన సంప్రదాయానికి పతాక, చక్రపాణి మానస పుత్రిక బి.నాగిరెడ్డి పిల్లల పత్రిక...చందమామ. దాదాపు ఆరున్నర దశాబ్దాల క్రితం, 1947 జూలై నెలలో తొలిసారిగా 'చందమామ' ఆవిష్కృతం అయింది. సరళమైన భాష, చక్కటి శైలి, చిన్న చిన్న పదాలు అర్థవంతమైన భాష, ఆకర్షణీయ మైన బొమ్మలు. చందమామ అనిర్వచనీయ కథలన్నీ ఆ బాల గోపాలాన్నీ మరో ప్రపంచానికి తీసుకెళ్ళే వశీకరణ రూపాలే. చందమామ గురించి కవిసమ్రాట్, 'చందమామ నా చేత కూడా చదివిస్తున్నారు. పత్రిక రావడం ఆలస్యమైతే కొట్టువాడితో దెబ్బలాడతా' అని ఒక సందర్భంలో అన్నారంటే చందమామ ఎంత ప్రసిద్ధి పొందిందో, పిల్లల పెద్దల మనసులో ఎంత స్థానం సంపాదించుకుందో అర్థం చేసుకోవచ్చు. చందమామతో ప్రత్యేక సంబంధం అనుబంధం కలిగిన అసమాన చిత్రకారుడు శంకర్. చందమామ తాతయ్యగా గుర్తింపు పొందిన శంకర్ పేరు తీయగానే గుర్తొచ్చేవి భేతాళ కథలు. ప్రతినెలా శవంలోకి బేతాళుడు ప్రవేశించి కథచెప్పి, ప్రశ్నలడిగి, హెచ్చరించి, విక్రమార్కుడికి మౌనభంగం చేసి, అతను వచ్చిన పని కాకుండా చేసేవాడు. బాలల పత్రిక చందమామలో చిత్రకారునిగా "విక్రం, భేతాళ" కథలలో చిత్రాలు వేయడం ద్వారా శంకర్ గుర్తించ బడ్డారు. ఆయన చిత్రాలలో "శంకర్" అనే సంతకం ఉంటుంది. ఆయన వేసిన బొమ్మలు అన్నీ ఒక ఎత్తు, బేతాళ కథలకు శీర్షిక బొమ్మగా వేసిన బొమ్మ ఒక ఎత్తు. బేతాళ కథలకు ప్రత్యేక శీర్షిక బొమ్మగా విక్రమార్కుడు చేతిలో కరవాలం భుజాన శవాన్ని మోసుకుంటూ వెడుతూ ఉంటే, శవంలోని బేతాళుడు కథ చెప్పటం ఆయన వేసిన బొమ్మ ప్రపంచ ప్రసిద్ధి పొందింది. తెలుగు పత్రికా చరిత్రలో అతి ఎక్కువకాలం ధారావాహికగా కొనసాగిన శీర్షిక చందమామలో బేతాళ కథలే. చందమామలో చివరివరకూ ఆయన వేసిన బేతాళ బొమ్మనే కొనసాగించారు. చందమామ పత్రికతో 60ఏళ్లకు పైగా మమేకమై, మొట్ట మొదట పనిచేసిన చిత్రకారులైన వడ్డాది పాపయ్య, తోడా వీర రాఘవన్ (చిత్రా) లతో పాటు కలిసి పని చేశారు. 1955లో చక్రపాణి, కుటుంబరావు తెలుగులో బేతాళ కథలకు అప్పటివరకు వస్తున్నవాటిని మార్చి కొద్దిగా మార్పులు చేర్పులు చేసి బొమ్మలు గీయమని సూచించగా, 2012 చివరి వరకు ఆయన చిత్రాలు గీస్తూనే వచ్చారు. చందమామలో శంకర్ బొమ్మలు వాటిని అనుసరించిన పిల్లలకు పౌరాణిక పాత్రలు ఇలా ఉంటాయని చెరగని ముద్రలు వేసిన గొప్పదనం శంకర్ కే దక్కింది. చందమామలో వచ్చిన రామాయణం, మహాభారతం సీరియల్స్‌కి వేసిన బొమ్మలతో పౌరాణిక పాత్రలకు దివ్యత్వం కలిగించిన గొప్ప ఆర్టిస్టు శంకర్. పురాణాల పాత్రలను పిల్లలకే కాదు పెద్దలకు కూడా కళ్ళకు కట్టిన ఘనత ఆయనది. సుపరిచితుడైన చిత్రకారుడైన కరతొలువు చంద్రశేఖరన్ శివ శంకరన్ (కె.సి.శివశంకరన్) "శంకర్" గా 1924 జూలై 19న తమిళనాడు లోని ఈరోడ్ సమీపంలోని గ్రామంలో జన్మించారు. శంకర్ తన బాల్యం నుండే కళ పట్ల మక్కువ పెంచుకున్నారు. తన చరిత్ర పరీక్షలలో అతను చారిత్రక పాత్రల చిత్రాలను గీసేవారు. నాగిరెడ్డి కూడా చదువుకుంటున్న కుతియాల్ పేట్ ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ ఉపాధ్యాయుడు శంకర్ లోని ప్రతిభను గుర్తించారు. ఆదివారాలలో అతని వద్దకు వచ్చేటట్లు చేసారు. అక్కడ శంకర్ ఇతర విద్యార్థులు గీచిన చిత్రాలను సదిదిద్దడం ద్వారా తన డ్రాయింగ్ ఉపాధ్యాయునికి సహాయం చేస్తూ అందుకు బదులుగా చిత్రలేఖనానికి అవసరమైన సామాగ్రి అయిన డ్రాయింగ్ పుస్తకాలు, పెన్సిల్స్, ఎరేజర్లను సంపాదించారు. 1946లో తమిళ పత్రిక కలైమగై లో చిత్రకారునిగా నెలకు 85 రూపాయల వేతనంతో చేరారు. 1952 లో అతని సంపాదన 150 రూపాయలు. తన పెద్ద కుటుంబానికి పోషించడానికి సరిపోని స్థితిలో ఆయన మరొక 150 సంపాదించడానికి ఇతర పత్రికలను ఆశ్రయించారు. ఆ సంవత్సరం నాగిరెడ్డి చందమామ పత్రికలో చిత్రకారునిగా 350 రూపాయల నెల జీతంతో నియమించారు. కానీ రికార్డులలో వేతనం 300 మాత్రమే చూపించేవారు. ఎందుకంటే అప్పటికే పనిచేస్తున్న ప్రధాన చిత్రకారుడు చిత్రాకు కూడా జీతం 350 రూపాయలు. చిత్రా, శంకర్ లు ప్రత్యర్థులుగా వృత్తిజీవితంలో ఉన్నా, 1978లో చిత్రా మరణించే వరకు మంచి స్నేహితులుగా ఉన్నారు. నాగిరెడ్డి ఒక సందర్భంలో చిత్రా, నాగిరెడ్డి చందమామ పత్రికకు రెండు ఎద్దులు. రెండూ లేకుండా ఎద్దుల బండి గ్రామానికి చేరుకోలేదు అని వ్యాఖ్యానించారు. చందమామ పత్రికలో శంకర తో పాటు రాజి, వడ్డాది పాపయ్య కూడా కలిసి పని చేశారు. శంకర్ 2020, సెప్టెంబరు 29న చెన్నై సమీపంలోని పోరూర్ లోని స్వగృహంలో మరణించారు.

# ఆటలతోనే ఆరోగ్య భాగ్యాలు



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

మైదాన ఆటలు పిల్లలు, యువతకు మాత్రమే కాదని, పెద్దలు కూడా ఆడుతూ మన ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. "ఆరోగ్యకర దేహంలో చురుకైన మెదడు (సౌండ్ మైండ్ ఇన్ సౌండ్ బాడీ)" ఉంటుందని మనం తెలుసుకోవాలి. ఏ పని సజావుగా, విజయవంతంగా పూర్తి చేయాలన్నా మనకు సంపూర్ణ ఆరోగ్యం ఉండాలి. ఆరోగ్య పరిరక్షణకు అనునిత్యం కొంత సమయం కేటాయించాలి, ఆరోగ్యంగా ఉన్నపుడుదాని విలువ తెలియదు. అనారోగ్యం చుట్టుముట్టినపుడు ఆరోగ్యం విలువ అవగతం అవుతుంది. ఆరోగ్యానికి తప్పనిసరిగా అరగంట నుండి గంట సమయం కేటాయిస్తే ఆరోగ్య దేవత మన శరీరంలో కొలువు ఉంటుంది. ఆటలు ఆడడం వల్ల శారీరక దృఢత్వం పెరిగి మానసిక చురుకుదనం కలుగుతుంది. ఆటలతో ఆనందం కలగడమే కాకుండా శారీరక, మానసిక వికాసం కలిగి శ్రేయస్సుకు దోహదపడుతుంది. నిత్య జీవితంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించాసన్నా, సమస్యలకు పరిష్కార నిర్ణయాలు తీసుకోవాలన్నా, జట్టు స్ఫూర్తి అనుభవంలోకి రావాలన్నా, సృజనాత్మక ఆలోచనలు అంకురించాలన్నా, జీవితం ఆనందమయం కావాలన్నా మైదాన ఆటలను ఆశ్రయించాలని నిపుణులు పేర్కొంటున్నారు. మన శరీరంలో ఆటలకు సంబంధించిన జన్యువులా ఉంటాయని, ఆటలు ఆడినవారిలో ఇవి చురుకుగా ఉంటూ మెదడు చురుదనాన్ని పెంచుతాయని శాస్త్ర పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. నిత్యం ఆటలు ఆడే వ్యక్తులు స్మార్ట్‌గా, స్ట్రాంగ్‌గా, హాపీగా ఉంటారని వెల్లడైంది. ఆటలు ఆడే పిల్లలు, యువత, పెద్దల్లో సహితం చురుకైన మెదడు, ఆలోచనా శక్తి పెరగడం, మానసిక శారీరక ఒత్తిడి తగ్గడం, జట్టుగా సమన్వయంతో పని చేసే అలవాటు కావడం, ఆత్మ విశ్వాసం పెరగడం, ప్రాబ్లమ్–సాల్వింగ్ స్కిల్స్ పెరగడం, విలక్షణ ఆలోచనలకు బీజాలు పడడం, ఓపిక పెరగడం, అనుకోని మార్పులను ఆకళింపు చేసుకొని ముందుకు సాగడం, శారీరక దృఢత్వం పెరిగి అన్ని ప్రతికూల వాతావరణాలను తట్టుకునే శక్తి పెరగడం, సామాజిక మానవీయ సంబంధాలు పెరగడం, నూతన మిత్రులు పెరగడం, ఉపశమనం కలగడం, విశ్రాంతి కలగడం, రీచార్జ్ కావడం లాంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలుసుకోవాలి. పెద్దలు ఆటల్లో పాల్గొనడం వల్ల తమలోని బాల్యం నిద్ర లేస్తుంది, అమితానందాన్ని బహుకరిస్తుంది. సంతోషాల మూటలను బహుకరిస్తుంది క్రీడా మైదానం. వయస్సును మరిచి మనందరం ఆటలను మనం అలవాటు చేసుకోవాలి. మన ఆరోగ్య పరిరక్షణకు మనమే ఆటపాటల్లో పాల్గొనాలి. మైదాన ఆటలు, సైక్లింగ్, వ్యాయామాలు, యోగా లాంటి అంశాలకు తగిన సమయాన్ని కేటాయిస్తూ, రేపటి మన ఆరోగ్యానికి నేడు పెట్టుబడి పెడదాం, ఆయురారోగ్యాలు, ఆనందమయ క్షణాలను ఆస్వాదిద్దాం.

# భరత్ స్కూల్ లో ఘనంగా బోనాల వేడుక





మధిర జూలై 18 (వుదయం ప్రతినిధి) మధిర భరత్ స్కూల్ లో ఆషాడ మాసం లో జరిగే బోనాల సెలెబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు సాంప్రదాయ బద్దంగా బోనాలను తయారు చేయటం జరిగింది. ఈ కార్యక్రమనుద్దేశిచి డైరెక్టర్ విద్యాలత వెంకటరెడ్డి బోనాల విశిష్టతను తెలియజేయటం జరిగింది ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ జె. కోటేశ్వరరావు,డీన్ కె.రవీంద్రారెడ్డి, స్రవంతి,రాజేశ్వరి,పద్మ,ధనుష, ప్రియాంక,త్రివేణి,వరలక్ష్మి,నీలిమ తదితరులు పాల్గొన్నారు

# సెయింట్ జార్జ్ సీబీ ఎస్ ఇ పాఠశాలలో బోనాలు వేడుకలు




కరీంనగర్ 18(వుదయం ప్రతినిధి):కరీంనగర్ స్థానిక సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల( CBSE )లో శుక్రవారం రోజున బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పోతురాజు, అమ్మవారి వేషధారణలతో బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్ళ మధ్య సంప్రదాయ వేషధారణలతో సందడి చేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి గారు పాల్గొని మొదటిగా అమ్మవారికి దీపారాధన చేసారు. తదుపరి మాట్లాడుతూ ప్రకృతిని జగన్మాతగా భావిస్తూ అమ్మ అనుగ్రహం కావాలని ప్రకృతి మాతను ప్రసన్నం చేసుకోవడానికి ఆషాడమాసంలో బోనాల పండుగ నిర్వహిస్తారని పండుగ ప్రాముఖ్యతను తెలిపారు మరియు చిన్నారులు అద్భుతమైన వేషధారణలతో, నృత్యాలతో అలరించారని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ డా.పి. ఫాతిమా రెడ్డి , ప్రిన్సిపాల్స్ ప్రియదర్శిని భార్గవ్, కోఆర్డినేటర్ వనిత , ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పశువులు రోడ్లపై సంచరించకుండా చూడాలని ఏఎస్పీకి వినతి పత్రం అందజేత



ఖానాపూర్,జూలై 18(వుదయం విలేకరి) ఉట్నూర్ పట్టణంలోని ప్రధాన రహదారిపై పశువుల సంచారం లేకుండా చూడాలని బిఆర్ఎస్వీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్ కోరారు.శుక్రవారం రోజున ఉట్నూర్ ఏఎస్పి కాజల్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. పట్టణంలోని పాత బస్టాండ్, అంగడి బజార్, అంబేద్కర్ చౌక్, కొత్త బస్టాండ్ ప్రాంతాలలో ఎక్కువగా పశువులు సంచరించడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పశువులు సంచరించకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో దూట మహేందర్, సాజిద్ సిద్దిక్, తదితరులు ఉన్నారు.

# నిరుపేద విద్యార్థికి సైకిల్ అందజేత




జన్నారం, జూలై 18(వుదయం విలేకరి) జన్నారం పట్టణంలోని అక్కపెల్లి గూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థికి పూర్ణచందర్రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైకిల్ ను అందజేశారు.శుక్రవారం రోజున ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ముడుగు ప్రవీణ్ ఆ పాఠశాలలో చదువుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన జాదవ్ ఉమేష్ కు సైకిల్ ను అందజేసి తమ మంచి మనసును చాటుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాగుల శంకర్, మూల భాస్కర్ గౌడ్, గంగన్న , చింతల సతీష్, రాజన్న, హెడ్ మాస్టర్ జాజల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కొలిచిన వారికి నిలువెళ్ల "బంగారు" మైసమ్మ

◆ బోనాల పండుగకు ముస్తాబైన శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి ఆలయం

◆ కోరుకున్న వారికి కొంగుబంగారంగా నిలుస్తున్న అమ్మవారు





మేడిపల్లి జూలై 18(వుదయం ప్రతినిధి): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉప్పల్ డిపో సమీపంలో వరంగల్ హైవే ప్రక్కన వెలిసిన శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి ఆలయం లో ఆదివారం జరగబోయే బోనాల పండుగని పురస్కరించుకొని ఆలయ కమిటీ చైర్మన్ పానుగంటి రాఘవ గౌడ్, వైస్ చైర్మన్ పానుగంటి గుణాకర్ గౌడ్ బంగారు మైసమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణం చాలా సుందరంగా అలంకరించి సుమారు 200 మీటర్ల దూరం నుంచి లైట్లను అమర్చి, ఆలయ ప్రాంగణం మొత్తం పూలతో అలంకరించి అమ్మవారిని కనుల పండుగగా అతి సుందరంగా పండ్లు, పూలు, ఆభరణాలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పానుగంటి రాఘవ గౌడ్ మాట్లాడుతూ...... గత 35 సంవత్సరాలుగా తమ తండ్రిగారైన కీర్తిశేషులు పానుగంటి ఆంజనేయులు గౌడ్ ఆలయ ధర్మకర్త ప్రతి ఏటా అంగరంగ వైభవంగా అమ్మవారి బోనాలు జరిపించుకుంటూ వస్తున్నారని, తాము కూడా ఆయన ఆశీస్సులతో అమ్మవారి బోనాలు అత్యంత వైభవంగా జరిపిస్తున్నామని తెలియజేశారు, అమ్మవారు కోరుకున్న వారికి కొంగుబంగారంగా నిలుస్తుందని, అమ్మవారి చల్లని చూపు తమని నమ్మిన భక్తుల పైన ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు. ఈ ఆదివారం జరగబోయే అమ్మవారి బోనాలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి చల్లని కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

# ఈనెల25 న భూపాలపల్లికి మందకృష్ణ మాదిగ రాకను విజయవంతం చేయండి.

వేలాదిగా తరలి రండి మీ హక్కులను సాధించుకోండి.

ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి రుద్ర రాపు రామచందర్.

విహెచ్పిఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ అబ్బోరి వినోద్ రెడ్డి.




భూపాలపల్లి జూలై 18(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని వికలాంగుల జిల్లా సదస్సు కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో ఇన్చార్జి అంబాల చంద్రమౌళి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా జిల్లా కో ఇన్చార్జి. అంబాల చంద్రమౌళి మాదిగ మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాకు మంద మందకృష్ణ మాదిగ రానున్న సందర్భంగా వికలాంగులు అత్యధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ను తప్పి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పారని. వికలాంగులకు 6000 .వితంతువులకు వృద్ధులకు 4000 రూపాయల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని రిజర్వేషన్లు నాలుగు శాతం రాజకీయంగా సంక్షేమాలు అమలు చేయాలని వారి ఆత్మాభిమానాన్ని కించపరిచే విధంగా చూస్తే ఊరుకునేది లేదని వికలాంగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారి డిమాండ్ల ను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. మరియు ముఖ్యఅతిథిగా రుద్రారపు రామచంద్రం మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 25న రానున్న తరుణంలో గ్రామాల్లోని వికలాంగులు వితంతువులు వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యల పైన పోరాటానికి మరో మారు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులను మోసం చేయటం లో మొదటి అడుగులో వుందని మ్యానిఫెస్టోలో పెట్టినా హామి ఇంత వరకూ అమలు చేయక పోవడం చాలా హీనమైన చర్య అని దివ్యంగులకు ఇచ్చిన మాట కూడా నిలపెట్టుకోలేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వికలాంగులకు న్యాయం చెయ్యాలని అదే కాకుండా . మంద కృష్ణమాదిగ భూపాలపల్లి కి రానున్న తరుణంలో వికలాంగుల ఆత్మగౌరవాన్ని మరో మారు సాటి చెప్పేలా ఉండాలని అన్నారు వి ఎచ్ పి ఎస్ .జిల్లా ఇన్చార్జి వినోద్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని వికలాంగులు వృద్ధులు వితంతువులకు అండగా ఎమ్మార్పీఎస్ శ్రేణులు మన కోసం తమ విలువైన సమయాన్ని వెచ్చించి మరో మారు మన వెను వెంట ఉండటానికి సిద్ధంగా ఉన్నారని జిల్లాలోని వికలాంగుల సమాజం పెద్ద మొత్తంలో భూపాలపల్లి నీ చుట్టు ముట్టేలా. తరలిరావాలని మందకృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా ఆ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వి ఎచ్ పి యస్ జిల్లా అధ్యక్షులు మాచర్ల. వంశి క్రిష్ణ గౌడ్ ఎం ఎస్ పి జిల్లా నాయకులు బొల్లి బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ. గాజుల భిక్షపతి మాదిగ. మరియు ఎం అర్ పి యస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేసారపు నరేష్ మాదిగ

వి హెచ్ పి యస్. దుర్గం శంకరయ్య . పంచిక కుమార్ యాదవ్ విహెచ్పిఎస్ నాయకులు మాదిగ జిల్లా యూత్ అధ్యక్షుడు. మంద తిరుపతి మాదిగ ఎంఎస్పి భూపాలపల్లి మండల అధ్యక్షులు ఎర్ర భద్రయ్య మాదిగ ఎమ్మెస్పీ భూపాలపల్లి టౌన్ అధ్యక్షులు రేణి కుంట్ల రవి మాదిగ భూపాలపల్లి ఎవ్మార్పీఎన్ టౌన్ ప్రధాన కార్యదర్శి మంచినీళ్ళ వైకుంఠం మాదిగ నేర్పటి పాణి

. మహాదేవపూర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ. వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు వీరగంటి సమ్మయ్య . మహ ముత్తారం ఇన్చార్జి జిల్లెల నాగరాజు మాదిగ కో ఇన్చార్జి సమ్మయ్య మాదిగ. కటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ. వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు మండల. గోగే రవీందర్ . చిట్యాల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొడ్డ శంకర్ మాదిగ. గొరికొత్తపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బట్టు శ్రీనివాస్ మాదిగ కుంట్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 23న విద్య సంస్థల బందు ను విజయవంతం చేయండి.

ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి.




పరకాల జులై 18 మెట్రో డిజిటల్ న్యూస్ : ఈ నెల జూలై 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర విద్య సంస్థల బందు ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం రోజున శాయంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బందు ను విజయవంతం చేయాలని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 8 వేల కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్లో ఉందన్నారు రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులాలకు సొంత భవనాలు లేవన్నారు విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ చదువుకుంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు గురుకులల లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడం లేదన్నారు. ఈ మధ్యకాలంలో తెలంగాణలో ఫుట్ పాయిజన్ కారణంగా 48 మంది విద్యార్థులు రాష్ట్రంలో చనిపోవడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ విద్య సంస్థలలో చదువుకునే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అన్నారు ప్రభుత్వ హాస్టల్స్ ల లో చదువుకునే విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలి అన్నారు అలాగే రాష్ట్ర వ్యాప్తంగా చదువుకునే విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలి అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న కూడా రాష్ట్రంలో ఇప్పటి వరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వ విద్య రంగాన్ని తెలంగాణ రాష్ట్రంలో పూర్తిగా నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ కార్పొరేట్ విద్య సంస్థలకు కొమ్ము కాస్తుందన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఈనెల 23న రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యా సంస్థల బందు నిర్వహించడం జరుగుతుంది.ఈ బందులో విద్యార్థులు మేధావులు అందరు పాల్గొని విజయవంతం చేయలని కోరడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జస్వంత్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సమీర్ భరత్ గణేష్ రాజ్ కుమార్ అజయ్ సందీప్ ప్రతిమ ప్రవళిక అంజలి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన యుగంలో నిశ్శబ్ద అంత్యక్రియలు మోషే వారు... ఏడ్చే వారు ఉండరు... ఎవరింట్లో వారు చేసుకుంటున్నారు



పెద్దపల్లి జిల్లా:జులై,18, (వుదయం) ప్రతినిధి: జీవిత పరంపరలో ఒక చివరి దశ అయిన మరణానంతర సంస్కారాలు కూడా నేటి సమాజంలో నిదానంగా మారిపోతున్న తత్వాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. ఒక అవెజాన్లో ఊరంతా పోటెత్తి, మృతుని కుటుంబానికి భరోసా ఇచ్చే రోజులు ఉండేవి. కానీ నేడు, నగరాల జీవనశైలి ప్రభావంతో కుటుంబాలకు గాని సమయం లేదు, కలిసే మనస్సులు లేవు.ఇటీవల చోటుచేసుకుంటున్న ఘటనల్లో, ఇంట్లో మరణం సంభవించినా సన్నిహిత బంధువులు కూడా రావడం లేదు. సామాజిక మాధ్యమాల్లో రిప్ పోస్టులు పెట్టడమే పరమౌతంగా మారిపోయింది. అంత్యక్రియలు సైతం తక్కువ మందిలో, చట్టపరమైన ప్రక్రియలకే పరిమితమై, మానవీయతతో కూడిన అంతిమ వీడ్కోలు అందరికి అందకుండానే సాగిపోతున్నాయి.వృద్ధుల మాటల్లో చెప్పాలంటే "ఇప్పుడు మరణించినా ఎవరు మోషే వారు... ఏడ్చే వారు ఉండరు... ఎవరింట్లో వారు చేసుకుంటున్నారు."ఇది కేవలం కుటుంబ సంబంధాలే కాదు, మనిషి మనిషికి ఇచ్చే విలువలు ఎలా తగ్గిపోతున్నాయన్నదానికి అద్దం పట్టే పరిణామం. మరణం మీద కన్నీటి హక్కూ ఈ నూతన యుగంలో మెల్లగా మాయమవుతోంది.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ట్రాన్స్ఫారం ఎర్త్ వైర్ తాకి కోడె మృతి.

రైతుకు సుమారుగా 30 వేల ఆస్తి నష్టం.

విద్యుత్ అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం.






ఖానాపురం జూలై 18(వుదయం ప్రతినిధి): మండలంలోని మనుబోతులగడ్డ గ్రామంలోని విద్యుత్ ట్రాన్స్ఫారం ఎర్త్ వైరు తాకి కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు మాజీ వార్డు సభ్యుడు మంచే బాలరాజు అనే రైతు కోడె మృతిచెందగా రైతుకు సుమారుగా 30 వేల ఆస్తి నష్టం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన సొసైటీ పర్సన్ నెంబర్ ఆబోతు అశోక్ యాదవ్, మరి కొంతమంది గ్రామస్తులు మాట్లాడుతూ గత సంవత్సరం క్రితమే విద్యుత్ అధికారులకు గ్రామం నడిబొడ్డున విద్యుత్ ట్రాన్స్ఫారం ఉందని ట్రాన్స్ఫారం పక్కనే వాటర్ ట్యాంక్ ఉండడంతో వాటర్ ట్యాంక్ ఓవర్ ఫుల్ అయినప్పుడెల్లా ట్రాన్స్ఫారం వద్దకు నీరు వెళ్లడం అట్టి నీటితో గ్రామస్తులకు చాలామందికి విద్యుత్ షాక్ గురైనట్లు తెలుపుతూ ఇట్టి విషయమై విద్యుత్ అధికారులకు తెలపగా విద్యుత్ ట్రాన్స్ఫారంను మారుస్తామని చెప్పి నేటి వరకు మారవలేదని గతంలో ఇరువురు రైతుల గేదెలు, గొర్రెలు విద్యుత్ షాక్ గురై మృతి చెందిన సంఘటనలు ఉన్నాయని విద్యుత్ అధికారులకు తెలిసినా కూడా నేటి వరకు విద్యుత్ ట్రాన్స్ఫారంను మార్చకపోవడంతో మరొ రైతు కోడె విద్యుత్ షాక్కు గురై మృతి చెందడంపై విద్యుత్ అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి తక్షణమే గ్రామం నడిబొడ్డున ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫారంను మార్చి వేరే ప్లేస్ లో వేయాలని గ్రామస్తులు విద్యుత్ అధికారులను కోరుతున్నట్లు ఆయన తెలిపారు. లేనియెడల రహదారిపై ధర్నాలు రాస్తారోకో చేయడానికి వెనకాడేది లేదని విద్యుత్ అధికారులను హెచ్చరించారు.

# ప్రత్యేక అవసరాలున్న పిల్లలను భవితా కేంద్రాలకు పంపాలి : కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ 18 (వుదయం ప్రతినిధి):ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను జిల్లాలో ఉన్న వివిధ భవిత కేంద్రాలకు పంపించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తల్లిదండ్రులకు సూచించారు. ముఖరంపురలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు ఉన్న 38 మంది పిల్లల తల్లిదండ్రులకు టిఎల్ఎం కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అలీం కో సంస్థ ద్వారా గతంలో ప్రత్యేక అవసరాలు ఉన్న భవితా కేంద్రంలోని విద్యార్థుల కోసం క్యాంపు నిర్వహించామని తెలిపారు. ఇందులో పిల్లల మానసిక స్థితిని బట్టి వారికి అవసరమైన లెర్నింగ్ మెటీరియల్ ఏమిటన్నది గుర్తించామని తెలిపారు. ప్రస్తుతం ప్రత్యేక అవసరాలున్న 38 మంది విద్యార్థులకు ఈ మెటీరియల్ అందించామని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 1485 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఉండగా కొంతమందిని మాత్రమే భవిత కేంద్రాలకు పంపిస్తున్నారని తెలిపారు. భవిత కేంద్రాల్లో అనుభవజ్ఞులైన ప్రత్యేక శిక్షణ పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులు వివిధ పద్ధతుల ద్వారా బోధిస్తారని అన్నారు. దీనివల్ల మానసిక దివ్యాంగులు, ప్రత్యేక అవసరాలున్న విద్యార్థుల మనోవికాసం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రభుత్వం తరపున ప్రతినెలా కొంత ఆర్థిక సహాయం కూడా అందుతుందని, అందువల్ల ప్రత్యేక అవసరాలు ఉన్న చిన్నారులను ఈ కేంద్రాలకు పంపించాలని కోరారు. వారి బాధ్యతను ప్రభుత్వం కూడా తీసుకుంటుందని అన్నారు. కేంద్రాలకు వచ్చిన వారిలో చాలామందికి పరిపూర్ణత వచ్చిందని అన్నారు. వీలైనంత మేర మేనరిక వివాహాలు చేసుకోవద్దని, గర్భిణీగా ఉన్నప్పుడు టీఫా స్కాన్ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. ఈ స్కాన్ ద్వారా పుట్టబోయే శిశువుల లోపాలను గుర్తించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, విద్యాశాఖ కోఆర్డినేటర్లు మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, అశోక్ రెడ్డి, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# శస్త్ర చికిత్సతో ప్రాణం కాపాడిన పేట యశోద కేర్ ఆసుపత్రి



నారాయణపేట టౌన్ జూలై 18(వుదయం ప్రతినిధి) అత్యవసర శస్త్ర చికిత్స నిర్వహించి ఓ ప్రాణం కాపాడినట్లు నారాయణపేట యశోద కేర్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ ప్రీతి రెడ్డి, డాక్టర్ భరద్వాజ్ ఎండి తెలిపారు. వారు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నారాయణపేట మండలం లింగంపల్లి పిల్లిగుండ్ల తండా కు చెందిన ఓ వివాహిత మహిళలు యశోద కేర్ ఆసుపత్రికి 17వ తేదీ రాత్రి 11:30 గంటల ప్రాంతంలో ప్రాణాపాయ స్థితిలో తీసుకువచ్చారు. మహిళ తీవ్ర రక్తహీనత వల్ల షాక్ (హైపోవోలెమిక్ షాక్)కు లోనైనది. ఆమె రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి కేవలం 5.6 గ్రాములు మాత్రమే ఉండటాన్ని గుర్తించినట్లు వైద్యులు తెలిపారు. మొదట అబ్డొమెన్, పెల్విస్ అల్ట్రాసౌండ్ పరీక్ష నిర్వహించి లోపలి నుంచి రక్తస్రావం రావటన్ని గమనించారు. వెంటనే సీఈసీటీ స్కాన్ చేసి పరిశీలించారు. ట్యూబేక్టమి ఆపరేషన్ ఫెయిలైయి,విస్ఫోటనం చెందిన ఎక్టోపిక్ గర్భధారణ, దాదాపు 11 ఐ 12 సెం.మీ. పరిమాణంలో పేగులలో రక్తం (హిమోపెరిటోనియం) ఉన్నట్లు తేలింది. దీంతో వైద్యులు తక్షణమే ఆమెను శస్త్రచికిత్స గదికి తరలించి, అత్యవసరంగా విదారిత గర్భధారణ తొలగింపు శస్త్రచికిత్స (ఎక్స్ప్లోరేటరీ లాపరోటమీ)తో పాటు ఎడమ ఫలాపు, గర్భాశయ నాళం తొలగింపు (సాల్పింగో–ఓఫరెక్టమీ)చేసారు. ఈ శస్త్రచికిత్స ద్వారా లోపలి రక్తస్రావాన్ని నియంత్రించారు.దీంతో ఆ వివాహిత మహిళ ప్రాణాపాయ పరిస్థితి నుండి పూర్తిగా కోలుకుంటుందని వైద్యులు తెలిపారు.ఈ అత్యవసర శస్త్రచికిత్సను స్త్రీ రోగ నిపుణురాలు డా. ప్రీతి రెడ్డి ఎంబిబిఎస్,ఎంఎస్,డా. భారద్వాజ్ ఎండీ నిర్వహించి మహిళా ప్రాణాలు కాపాడినందుకు మహిళ కుటుంబ సభ్యులు వైద్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అమలు పరుస్తూ బలహీనవర్గాల ప్రజలకు చేయూత నందించడంతో పాటు, జిల్లాను అభివృద్ధి దిశగా నడిపించడమే కాకుండా సమస్యలను చర్చించడానికి కాకుండా పరిష్కరించడానికి సమావేశమవ్వాలని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు, జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ దిశ కమిటీ ఛైర్మన్ ఈటెల రాజేందర్ తెలిపారు.



మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా జూలై 18(వృదయం ప్రతినిధి): కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ దిశ సమావేశానికి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు, జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ దిశ కమిటీ ఛైర్మన్ ఈటెల రాజేందర్ హాజరై అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి కమిటీ సభ్యులు మేడ్చెల్ ఎంఎల్ఎ మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎంఎల్ఎ మర్రిరాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ ఎంఎల్ ఎ బండాం లక్ష్మారెడ్డి, మెంబరు సెక్రటరీ జిల్లా కలెక్టరు మను చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ ఛైర్మన్ ఈటెలరాజేందర్ జిల్లాలోని అన్ని శాఖల ద్వారా కేంద్ర, రాష్ట్ర పథకాల అమలును, పురోగతిని సమీక్షించారు. జిల్లాలో సంక్షేమ శాఖల వారీగా నిర్వహిస్తున్న పథకాల లబ్దిదారుల ఎంపికలో పారదృకత పాటించాలన్నారుఅధికారులు చేసే పనుల ద్వారా వ్యవస్థ పై ప్రజలకు విశ్వాసం కల్పించాలన్నారు. ఎక్కువగా పరిష్కారం కాని సమస్యల పై దృష్టి కేంద్రీకరించి పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అనే వ్యత్యాసం చూపకుండా ప్రజలకు సత్ఫలితాలు చేకూరేలా చూడాలన్నారు. జిల్లాలోని జవహార్ నగర్, బాలాజీ నగర్ లలో డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాలలో త్రాగునీరు, విద్యుత్తు,రోడ్లు,రవాణ, డ్రైనేజీ వంటి మౌళిక వసతుల కొరత ఉన్నదని, అక్కడ నివసించే ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఛైర్మన్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వారికి అన్ని సౌకర్యాలు కల్పించేందుకు వీలైనంత త్వరగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా డబుల్ బెడ్ రూం ఇళ్ల దగ్గర ఒక అంగన్ వాడీ సెంటర్, వైద్య సదుపాయం కల్పించాలన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పథకం ద్వారా జిల్లాలో గ్రామణ పేదలకు 17911జాబ్ కార్డులు అందించి 19322 మందికి రూ. 10.89 లక్షల వేతనలు అందించామని డిఆర్డిఎ ఇంఛార్జి పిడి కాంతమ్మ వివరించారు. దీన్ దయాల్ అంత్యోదయ యోజన జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో మొత్తం 3498 ఎస్ హెచ్ జి గ్రూపుల ద్వారా 821 యూనిట్లకు 4930.79 కోట్ల లక్ష్యం కాగా జూలై 2025 నాటికి 618యునిట్లకు గాను 38.85 కోట్లతో 75.27 శాతం లక్ష్యాన్ని సాధించామన్నారు. దీన్ దయాళ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్యయోజన క్రింద జిల్లాలో ఇప్పటి వంకు 2598 మంది అభ్యర్థులకు వివిధ కోర్సులలో శిక్షణ అందించి 1804 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందిన్నారు.జాతీయ సామాజక సహాయ పథకం కింద వృద్దాప్య, వితంతు, వికలాంగుల వంట 11 కేటగిరిలకు గాను కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రతి నెల 1,42,873 మంది కి రూ. 34,43,43,184/- ఫింఛన్లు అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటి వంకు పపూరైన ప్రధాన మంత్రి ఆవాస్యోజన పథకం కిందరెండు పడక గదులు ఇళ్ల నిర్మాణంలో 30068 పూర్తి కాగా, అందులో 29094 ఇళ్లను




లబ్దిదారులకు కేటాయించడం జరిగిందని, ఇంకా 974 ఇళ్లు కేటాయించవలసి ఉన్నాయన్నారు. జాతీయ పట్టణ జీవనోపాధ మిషన్ కింద మెప్మా ద్వారా పట్టణ పేదల పేదరికం తగ్గించేందుకు వీధి వ్యాపారాల పథకం లో 3273 మందికి ఉపాధికల్పించడం జంగిందన్నారు. సమగ్ర శిక్షా అభియాణ్ పథకం కింద జల్లాలో 507 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలలో 87,054 మంది విద్యార్థులు చదువుతున్నారని వీరికి మధ్యాహ్న భోజనుం, యూనిఫాం అందంచడం జరుగుతుందన జిల్లా విద్యాశాఖ అధాకారి తెలిపారు. జిల్లాలోని వివిధ శాఖల పథకాల పురోగతి వివరాలు తెలిపిన అనంతరం ఛైర్మన్ వారి వారి శాఖలకు సంబంధించిన సలహాలు సూచనలు అందజేస్తూ ఏలాంటి సమస్యలు ఉన్న కలెక్టరు ద్వారా తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైన నిధులకు, పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని జల్లా అధకారులకు సూచించారు. అదే విధంగా ప్రభుత్వ పథకాల ద్వారా ప్రతి పేదవారికి లబ్ది చేకూర్చేందుకు జల్లాయంత్రాంగం అన్ని వేళల కృషి చేయాలని అందుకు అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని ఛైర్మన్ ఈటెల రాజేందర్ తెలిపారు. ఎంపల్ఎలు తమ తమ నియోజకవర్గాల సమస్యలను ఛైర్మన్, కలెక్టరు దృష్టికి తెస్తూ తగిన సలహాలను సూచనలను వివరించారు. ప్రజా ప్రతినిధుల సలహాలను, సూచనలను తప్పక పరిగణిస్తూ, సమస్యలను పరిష్కరిస్తామని జిల్లాను అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళతామని జిల్లా కలెక్టరు మను చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే తాటి



దమ్మపేట,జూలై 18(వృదయం ప్రతినిధి): ఖమ్మం ఉమ్మడి జిల్లా పర్యటనకు విచ్చేసిన మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ను మర్యాదపూర్వకంగా కలిసిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు

## తల్లీ, కూతురు అదృశ్యం

గజ్వేల్,జూలై 18(వృదయం ప్రతినిధి): తన కూతురుతో ఓ మహిళ కలసి అదృశ్యమైన సంఘటన కొండపాక పరిధిలో చోటుచేసుకుంది. త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్ వివరాలు. సిర్సనగండ్లకు చెందిన దివ్య ఈనెల 15న వైద్యం నిమిత్తం ఆస్పత్రికి వెళ్తున్నానంటూ భర్త సంతోష్ కుమార్ కు ఫోన్ చేసింది. ఆటోలో భర్త రమ్మనడంతో ఐదేళ్ల కూతురితో కలిసి వస్తున్నానని చెప్పి రాలేదన్నారు. ఆమె ఆచూకీ కోసం యత్నించినా ఫలితం దక్కలేదు. సంతోష్ కుమార్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## భూ తగాదాలు. పోలీస్ స్టేషన్‌లోనే హత్యాయత్నం

సిద్దిపేట,జూలై 18(వృదయం ప్రతినిధి): సిద్దిపేట జిల్లా కొమురవెల్లిలో భూ వివాదం ఫ్యాక్షన్ సినిమాను తలపించేలా మారింది. ఐనాపూర్‌కు చెందిన ఆలేటి రాంరెడ్డి, నాయిని ప్రతాప్‌రెడ్డి మధ్య భూతగాదాలు ఉన్నాయి. రాంరెడ్డి కొమురవెల్లిలో వైన్స్ వద్ద మద్యం తాగుతుండగా ప్రతాప్‌రెడ్డి తన అనుచరులతో కలిసి దాడి చేశాడు. దీంతో రాంరెడ్డి భయంతో పక్కనే ఉన్న పోలీస్‌స్టేషన్‌కు వెళ్తుండగా, ప్రత్యర్థులు కారుతో వెంబడించి ఢీకొట్టారు. దీంతో రాంరెడ్డికి తీవ్రగాయాలయ్యాయి.

## సిద్దిపేటలో న్యాయవాద దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానం

గజ్వేల్, జూలై 18(వృదయం ప్రతినిధి): అంతర్జాతీయ న్యాయవాద దినోత్సవాన్ని పురస్కరించుకొని సిద్దిపేట బార్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాదులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బాబాయ్ మాత మాట్లాడుతూ "న్యాయవాద వృత్తి ఒక పవిత్రమైన వృత్తి న్యాయాన్ని గెలిపించే బృహత్తర బాధ్యతను న్యాయవాదులు భుజాలపై వేసుకుంటారు" అని పేర్కొన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్నడోలి సోని




జన్నారం,జూలై18 (వృదయం విలేకరి) జన్నారం మండల కేంద్రానికి చెందిన డోలి సోనికి గవర్నర్ గోల్డ్ మెడల్ అందజేశారు.పొనకల్ గ్రామపంచాయతీ పరిధిలోని చెరుకు గూడెం గ్రామానికి చెందిన డోలి మల్లేష్ కుమార్తె డోలి సోని తెలుగులో మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ పూర్తి చేయగా తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్,డిచ్ పల్లి లో మంగళవారం రోజున నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకుంది.గోల్డ్ మెడల్ అందుకున్న డోలి సోని ని కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో పాటు పలువురు అభినందించారు.

# ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో జరిగిన అవక తవకలను విచారించాలి

### : ఖమ్మంపాడు గ్రామ ప్రజలు



మధిర జూలై 18 (వృదయం ప్రతినిధి) మధిర మండలం ఖమ్మంపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పంపకంలో తీవ్రమైన అవినీతి జరిగిందని అర్హుల కంటే అనర్హులకే ఇళ్లు ఎక్కువగా కేటాయించారని పేదలమైన మేము రేకుల షెడ్ లో పట్టాలు కట్టుకొని నివాసముంటున్న వర్షానికి గాలిదముడికి ఇల్లు పడిపోయిన పేదలకు వృద్ధులకు వికలాంగులకు వంటరి మహిళలకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదు పైగా గ్రామంలో పెద్ద మొత్తంలో పొలం ఉన్న ఉద్యోగస్తులు ఉన్న ట్రాక్టర్లు ఉన్న పక్క ఇల్లు ఉన్న అమెరికాలో జాబ్ చేస్తున్న కుటుంబాలకు గత ప్రభుత్వం హయాంలో ఇల్లు వచ్చిన వారికి ఇల్లు రావడం ఏమిటని గ్రామస్తులు నిరదీశారు. గ్రామంలో లబ్ధిదారులను ఎంపిక చేయడంలో గ్రామ సభ పెట్టకుండా విచారణ జరిపించకుండా అధికారులు ఇందిరమ్మ కమిటీ నాయకులు ఇలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలను తుంగలో తొక్కి ప్రవర్తించటం ఏమిటని ప్రశ్నించారు. ఇల్లు ఇస్తారని నమ్మకంతో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే అనర్హులకు ఇల్లు ఇచ్చి మమ్మల్ని హేళన చేయడం ఏంటని ప్రశ్నించారు. గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ళను మళ్ళీ విచారణ జరిపించి అనర్హులను తొలగించి అర్హులకు మాత్రమే ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సమస్యలతో కూడిన వెనుక పత్రాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారులు స్పందించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క స్పందించవలసిందిగా గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

ఈ ఆందోళన కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు పాల్గొని ప్రసంగించారు. అర్హులైన పేదలకు ఇల్లు ఇచ్చేంతవరకు వారి పోరాటానికి సిపిఎం పార్టీ మద్దతు తెలియజేస్తుందని అండగా నిలబడుతుందని అన్నారు. గ్రామ నాయకులు బాజినేని వెంకట నరసయ్య, అంగడాల అమరయ్య, బడిత్యలాలు వైకుంఠపు వెంకటేశ్వరరావు, తేజావత్ వజ్రమ్మ, షేక్ మీరా, బి ధనలక్ష్మి ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన జిల్లా రైతులు

దమ్మపేట,జూలై 18(వృదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండగులపల్లి గ్రామంలోని తన స్వగృహంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన జిల్లా రైతులు కలిశారు,ముందస్తుగా సాగునీరు విడుదల చేసినందుకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి తుమ్మల తోనే సాధ్యమని,ఎక్కడ చూసినా ఆయన పనులను గుర్తు చేసే శిలాఫలకాలే కనిపిస్తున్నాయి. అభివృద్ధి అంటే తుమ్మల అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యల అచ్యుతరావు, కాసాని నాగప్రసాద్, చల్లగుల్ల నరసింహారావు, సత్యనారాయణ, వెల్లి జగన్మోహన్, ఫయాజుద్దీన్, పెనుబల్లి సీతారాం, బండి భాస్కర్, చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ సరఫరా లో అంతరాయం

జయశంకర్ భూపాలపల్లి జూలై 18(వృదయం ప్రతినిధి) నేడు విద్యుత్ సరఫరా లో అంతరయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ మహాదేవపూర్ మండల ఏఈ శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు సూరారం తోపాటు పెద్దంపెట్ సబ్స్టేషన్ మరమ్మత్తు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని సబ్ స్టేషన్ లో పరిధిలోని గ్రామాలలో నేడు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ వినియోగదారులందరూ సహకరించాలని కోరారు.

## బీ ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం.



ధర్మసాగర్ జూలై 18(వృదయం ప్రతినిధి): ధర్మసాగర్ మండల కేంద్రంలో,బీబ ఆర్ ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ, ధర్మసాగర్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల బిక్ష కడియం శ్రీహరికి ఎమ్మెల్యే పదవి... మోసం చేసిన కడియం శ్రీహరి కి తగిన సమయంలో గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ గత 18 నెలలుగా రాష్ట్ర ప్రజలకు,నియోజకవర్గ ప్రజలకు చేసింది శూన్యం,బీ ఆర్ ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలను అమలు చేయడంలో కూడా విఫలం అయింది, అక్కడ రేవంత్ రెడ్డి దోచుకుంటూ ఉంటే, ఇక్కడ కడియం శ్రీహరి దోచుకుంటున్నాడు...ఇక్కడ పక్కనే ఉన్న దేవునురు లో సుమారు 20 ఏకరాల భూమి బినామీల పేరు మీద ఉంది,నాకు ఒక్క గంట భూమి లేదు అని అబద్ధం చెపుతున్నాడు,స్థానిక సంస్థల ఎన్నికలలో ఓట్లు అడిగే హక్కు కేవలం మన బీ ఆర్ ఎస్ పార్టీకే ఉంది,కాంగ్రెస్ పార్టీ చేసింది శూన్యం.. మన ప్రభుత్వం పది సంవత్సరాలలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని, ధర్మసాగర్ మండాలన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకున్నాం, రేపు స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి వెళ్ళినప్పుడు మనం చేసిన పనులు చెప్పుకుంటు, కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలిసేలా చేయాలి...రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి ఐక్యంగా పని చేసి ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగిరేలా కృషి చేయాలి.ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మండల మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ ప్రతినిధులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో యుపిఐ లావాదేవీలను విస్తరించడానికి ఫినో పేమెంట్స్ బ్యాంక్ యుపిఐ ఐడి "గటి" ' GATI ' ఖాతాను ప్రవేశపెట్టింది

హైదరాబాద్,జూలై 18(వృదయం పతినిధి): బ్యాంకింగ్‌ను సులభంగా, సరళంగా మరియు సౌకర్యవంతంగా మారుస్తూ, ఫినో ఫేమెంట్ బ్యాంక్ ఇప్పుడు కొత్త బ్యాంక్ ఖాతా తెరవగానే కస్టమర్లు తక్షణమే లావాదేవీలు చేయగలిగేలా దృష్టి పెట్టింది. ఈ లక్ష్యంతో, ఫినో ఈ రోజు "గతి" అనే కొత్త సేవింగ్స్ అకౌంట్‌ను విడుదల చేసింది, ఇది చాలా భారతీయ భాషల్లో 'వేగం' లేదా GATI ' అనే అర్థం కలిగి ఉంది.ఈ ప్రోడక్ట్ ప్రత్యేకంగా డిజిటల్ వేదికలను ఉపయోగించి బ్యాంకింగ్ సేవలను ఆర్థికంగా పొందాలనుకునే కస్టమర్ల అవసరాలను తీర్చడానికి రూపొందించబడింది. భారత్‌లో డిజిటలైజేషన్ వేగంగా వ్యాపిస్తున్న నేపథ్యంలో, ఈ కస్టమర్ సెగ్మెంట్ ఫిజిటల్ (ఫిజికల్ ం డిజిటల్) నుండి పూర్తిగా డిజిటల్‌కు మారడానికి సిద్ధంగా ఉంది, ముఖ్యంగా యుపిఐ పెరుగుతున్న స్వీకృతితో.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి ఉన్న ఫినో బ్యాంక్ యొక్క 31791 మర్చంట్ పాయింట్లలో దేనిలోనైనా గటి సేవింగ్స్ ఖాతాను తెరిచి ప్రయోజనాలను పొందవచ్చు. జీరో బ్యాలెన్స్ గటి ఖాతాను eKYC ప్రామాణీకరణ ద్వారా కేవలం రూ. 100 వన్-టైమ్ ఖాతా ప్రారంభ రుసుముతో తక్షణమే తెరవవచ్చు. వ్యాపారి సహాయంతో వారు తక్షణ లావాదేవీలను అనుమతించే యుపిఐ ఐడిని ఆటో-క్రియేట్ చేసే ఫినో మొబైల్ బ్యాంకింగ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇంకా, ఖాతా నిర్వహణ ఛార్జీలు వార్షిక రుసుముకు బదులుగా ప్రతి త్రైమాసికంలో రూ. 50 మాత్రమే విధించబడతాయి, ఇది వినియోగదారులకు సౌకర్యవంతంగా సరసమైనదిగా చేస్తుంది.ఫినో పేమెంట్ బ్యాంక్ నేషనల్ హెడ్ (చానెల్స్) దర్పణ్ ఆనంద్ చెప్పారు, "వయస్సు సంబంధం లేకుండా, గ్రామీణ ప్రాంతాల్లో స్మార్ట్‌ఫోన్ వినియోగం పెరుగుతుంది, సీనియర్ సిటిజన్లలో కూడా. గతి సేవింగ్స్ అకౌంట్ ప్రవేశపెట్టడం మా వ్యూహాత్మక ఉద్దేశానికి అనుగుణంగా, ఈ కస్టమర్ సెగ్మెంట్‌కు డిజిటల్ బ్యాంకింగ్‌ను మరింత చేరువ చేస్తుంది. రాష్ట్రంలోని మా మర్చంట్‌లు గతి ఖాతాను సులభంగా ఓపెన్ చేయడంలో సహాయం చేస్తారు మరియు వారు తక్షణమే లావాదేవీలకు సిద్ధంగా ఉంటారు. గతి బ్యాంకింగ్‌ను సురక్షితంగా, సులభంగా అనుసరించే గ్రామీణ కస్టమర్లకు మరింత ప్రేరణ ఇస్తుందని మనం విశ్వసిస్తున్నాము."గటి, ఫినో బ్యాంక్ ముఖ్యంగా యుపిఐ ఉపయోగించే బ్యాంకింగ్ కార్యకలాపాలలో తరచుగా పాల్గొనే కస్టమర్లను లక్ష్యంగా పెట్టుకుంది. వారు 18 ఏళ్లు పైబడినవారు, 12వ తరగతి ఉత్తీర్ణత కలిగినవారు, ఉద్యోగులు లేదా స్వయం ఉపాధి కలిగినవారు, స్మార్ట్‌ఫోన్ కలిగినవారు కావచ్చు. ముఖ్యంగా బ్యాంకింగ్‌కు కొత్తగా చేరిన యువత, మహిళలు, వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల లాభార్థులు మరియు వృద్ధులు. వారు డబ్బు పంపడం లేదా స్వీకరించడం, జీతం, పెన్షన్ పొందడం, మర్చంట్ లేదా బిల్లు చెల్లించడం కోసం వేగవంతమైన బ్యాంకింగ్ సేవలు కోరుకుంటున్నారు.గతి ఫినో నుంచి గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ బ్యాంకింగ్ వినియోగాన్ని పెంచే ఇన్నోవేటివ్ మరియు ఆర్థికంగా అనుకూలమైన సేవల జాబితాలో చేరింది. ఫినో పే యాప్ ద్వారా కస్టమర్లు ఎప్పుడైనా, ఎక్కడైనా ఇన్సూరెన్స్ కొనుగోలు చేయవచ్చు, డిజిటల్ గోల్డ్ కొనవచ్చు, రిఫరల్ లోన్ల కోసం అప్లై చేయవచ్చు.

## కేటీఆర్ ను కలిసిన సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి



సత్తుపల్లి జూలై 18 (వృదయం ప్రతినిధి) ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేసిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావును మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికిన సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్.

## ప్రభుత్వ పాఠశాలల్లో, జూనియర్ కళాశాలల్లో సమస్యలు పరిష్కరించాలి

దుబ్బాక, జూలై 18(వృదయం ప్రతినిధి): ప్రభుత్వ పాఠశాలల్లో, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలలు బంద్ నిర్వహిస్తున్నట్లు పీడీఎస్యూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్ శుక్రవారం తెలిపారు. వారితో పాటు ఏఐపీఎస్ఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నె కుమార్, ఎస్ఎఫ్ఎఐ జిల్లా కార్యదర్శి ఆముదాల రంజిత్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రసన్నకుమార్ తెలిపారు. విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ కు టీడబ్ల్యూజేఎఫ్ నేతల వినతి
- జర్నలిస్టులపై దాడుల నియంత్రణ కోసం జిల్లా స్థాయి కమిటీని నియమించాలని విజ్ఞప్తి



హనుమకొండ, జూలై 18(వృదయం జిల్లా ప్రతినిధి) : వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, జిల్లా అధ్యక్షుడు టివి రాజు ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్ కోరారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ కు టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్టులు వృత్తిలో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, చాలా మంది జర్నలిస్టులు దాదాపు దారిద్ర్యరేఖకు దిగువన ఉండి ఈ వృత్తిని కొనసాగిస్తున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాలు, వివిధ అభివృద్ధి పనులను కథనాల రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్తూ జర్నలిస్టులు తమ వృత్తి ధర్మాన్ని నెరవేరుస్తున్నారని గుర్తుచేశారు. ఈ క్రమంలో తమ సమస్యలు, హక్కులను ప్రభుత్వంతో పాటు, ముఖ్యంగా జిల్లా కలెక్టర్ స్థాయిలో పరిష్కరించాలని కోరారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్లను వర్కింగ్ జర్నలిస్టులకు కేటాయించాలని, వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులను అందజేయాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టులపై దాడుల నియంత్రణకై జిల్లా స్థాయి కమిటీని నియమించాలని, జర్నలిస్టులపై దాడులకు పాల్పడుతున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ తో పాటు, జిల్లా అధ్యక్షులు టీవీ రాజు, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, కోశాధికారి ఈసంపెల్లి రమేష్, సంయుక్త కార్యదర్శి ఈర్ల తిలక్, పశ్చిమ నియోజకవర్గం అధ్యక్షులు గిరెడ్డి అనిల్, కార్యదర్శి దామెర వెంకటేష్, సంపత్ రెడ్డి, అంకేశ్వరపు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



నారాయణపేట టౌన్ జూలై 18(వుదయం ప్రతినిధి) ఏఐయు కె ఎస్ ఆధ్వర్యంలో ఈనెల 25న నిర్వహించి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు కోరారు. అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) నారాయణపేట మండల మహాసభ కోటకొండ గ్రామంలోని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యాలయం (మార్క్స్ భవన్) లో ప్రతినిధులతో రైతు సంఘం మండల అధ్యక్షులు బురుజుకాడి నారాయణ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్య వక్తలుగా అఖిల భారత ఐక్య రైతు సంఘం( ఏ ఐ యు కె ఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కే కాశీనాథ్ హాజరు అయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తూ రైతులు వ్యవసాయంపై పెట్టిన పెట్టుబడికి అదనంగా 50 శాతం కలిపి ధర నిర్ణయించి 2022 సంవత్సరం నాటికి దేశ రైతాంగాన్ని రెట్టింపు ఆదాయంతో ధనవంతులుగా మారుస్తామని హామీ ఇచ్చారు. దీనికి పూర్తి భిన్నంగా రైతాంగ సమస్యలు ఏ మాత్రం పట్టించుకోవడంలేదని,దేశానికి అన్నం పెట్టే రైతన్నకు సున్నం పెట్టే విధంగా రైతుకు నష్టం కలిగించే విధంగా కార్పొరేట్లకు,పెద్ద పెద్ద పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలను తీసుకువచ్చి రైతులను తీవ్ర ఇబ్బందుల ఇబ్బందుల పాలు చేస్తున్నారని వారు విమర్శించారు. రైతు వ్యతిరేక కార్పొరేట్ వ్యవసాయ నల్ల చట్టాలు తీసుకురావడంతో దేశ రైతాంగం ఒక్క తాటిపైకి వచ్చి సంయుక్తా కిసాన్ మోర్చ (ఎస్ కె ఎం ) ఏర్పాటు చేసుకుని ఢిల్లీ కేంద్రంగా ప్రపంచం కనివిని ఎరగని రీతిలో రైతాంగం 13 నెలల పాటు ఉద్యమించి దేశ ప్రధాని నరేంద్ర మోడీ మెడలు వంచి నల్ల చట్టాలను వెనక్కి నెట్టగలిగిందన్నారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ దేశ రైతాంగానికి క్షమాపణ చెబుతూ తాము కోరుకున్నట్టుగా రైతులు పండించిన పంటలకు మద్దతు ధరలు నిర్ణయించి దాని అమలుకై మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేస్తానని 2021 నవంబర్ న రాతపూర్వకంగా హామీ ఇచ్చాడన్నారు. కానీ నేటికీ ఇచ్చిన హామీని అమలు చేయకపోగా దొడ్డి దారిన జాతీయ మార్కెట్ వ్యవసాయ చట్టాన్ని తీసుకువచ్చి మరో మారు దేశ రైతాంగాన్ని మోసం చేశారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలన్నారు. నారాయణపేట– కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా వెనుకబడిన నారాయణపేట ప్రాంత భూములకు ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని, భూ సేకరణ సందర్భంగా భూములు కోల్పోయిన రైతాంగానికి ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారంగా రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్లో సాగు చేస్తున్న రైతులకు డిఏపి ఏరియా కొరత లేకుండా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో రైతాంగ సమస్యలను, మారిన ఆర్థిక రాజకీయ సామాజిక పరిస్థితులను శాస్త్రీయంగా విశ్లేషించుకుని దేశవ్యాప్తంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం దేశంలో, రాష్ట్రంలో,జిల్లాలో రైతు ఉద్యమాలను సమీక్షించుకోని రైతాంగ ఉద్యమాలను బలోపేతం చేయుటకు, ప్రతిష్టపరుచుకొనుటకు జాతీయస్థాయి, రాష్ట్ర, జిల్లా మహాసభలల్లో భాగంగా నారాయణపేట జిల్లా మహాసభలను 2025 జూన్ 25న నారాయణపేట జిల్లా కేంద్రంలో, రాష్ట్ర మహాసభలు ఆగస్టు 25, 26న ఉమ్మడి జిల్లా మహబూబ్ నగర్ పట్టణంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. రైతులు, రైతాంగ ఉద్యమకారులు, ప్రజాస్వామికవాదులు అధిక సంఖ్యలో పాల్గొని పై తేదీల్లో జరుగు మహాసభలను జయప్రదం చేయాలని వారు కోరారు. అనంతరం నారాయణపేట మండలం కమిటీని ఎంపిక చేశారు. అధ్యక్షులుగా బుజ్జికాడి నారాయణ, కార్యదర్శిగా అంగడి బాలకృష్ణ, ఉపాధ్యక్షులుగా కోలుకుంది కాశన్న, సహాయ కార్యదర్శిగా మంగలి సుభాష్, నీరటి అంజి, కోశాధికారిగా మంగలి హనుమంతు తోపాటు 11 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి బి నరసింహ, అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా నాయకులు ఎదిరింటి రాములు,
వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ప్రశాంత్, ఉపాధ్యక్షులు వెంకట్ రాములు, కోశాధికారి హాజీ మలక్ కృష్ణ, బసప్ప , రామాంజనేయులు, బి వెంకటయ్య , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబిడ్డల ప్రభుత్వం

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



జయశంకర్ భూపాలపల్లి జులై 18(వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబిడ్డల ప్రభుత్వమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు శుక్రవారం చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గ్రామీణ అభివృద్ధి శాఖ, సెర్ఫ్ అధ్వర్యంలో జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబురాల ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఆడబిడ్డల ప్రభుత్వం అని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలో మహిళల ఆర్థికాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు మండలానికి ఒకటి చొప్పున బస్సు ఇస్తున్నామని అన్నారు. నైనిపాక లో 4 ఎకరాలలో సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామని, విద్యుత్తు ప్రభుత్వమే కొనుగోలు చేసి సంఘాలను నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. అన్ని మండలాల్లో ప్రభుత్వ భూములను గుర్తించి మహిళా సంఘాల పేరున పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా మహిళా సంఘాల పేరున మూడు సోలార్ విద్యుత్ ప్లాంటులు కూడా ఏర్పాటు చేయనున్నామని అన్నారు. మహిళ సంఘాల ద్వారా దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తో పాటు ఆరోగ్య శ్రీని 10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. మిగులు రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పులు పాలు చేసినా, చేసిన అప్పులకు వడ్డీ చెల్లిస్తూ సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున అమలు చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో 6700 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెల్లించామని, అలాగే నిమ్స్ లో అంచనాలు వేయించి ఆరోగ్య శ్రీ కవరు కానీ 1100 మందికి ఉచిత వైద్య సేవలు అందించామని తెలిపారు. చదువుకున్న విద్యావంతులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. ధనవంతులు తినే బియ్యమే పేదలు తినాలన్న సంకల్పంతో సంవత్సరానికి 4 వేల కోట్ల రూపాయలు భారం పడుతున్నా పేదలకు సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. సన్న దాన్యం పండించిన రైతులకు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. ఆనాడు వై ఎస్ రాజశేఖర రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్తునిచ్చారని, నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదకల ఇళ్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని ఇప్పటి వరకు గృహజ్యోతి ఉచిత విద్యుత్తుకు 280 కోట్లు చెల్లించామని అన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో గాంధీనగర్ వద్ద ఇంటిగ్రేటెడ్. మోడల్ రెసిడెన్షియల్. పాఠశాల నిర్మాణము చేపట్టనున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో వరదలు సందర్భంగా 6 గురు వ్యక్తులు, 1190 జీవాలు మరణించాయని, 124 చెరువులు తెగిపోయాయని ఆనాడు ముఖ్యమంత్రి పరామర్శించలేదని, తమ ప్రభుత్వం ఏర్పాటు తదుపరి మరణించిన వ్యక్తులకు, జీవాలకు పరిహారం, అలాగే తెగిన చెరువులకు 30.70 కోట్లతో మరమ్మతులు చేసి పంట పొలాలకు సాగు నీరు అందించామని తెలిపారు. జిల్లాలో ఇసుక దందాకు చెక్ పెట్టామని, ప్రజలకు సులభంగా ఇసుక లభ్యమయ్యేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. 6.60 కోట్లతో గోరి కొత్తపల్లి, గణపురం మండలాల్ల్ ఎంపిడిఓ కార్యాలయాలు నిర్మాణము చేసినట్లు తెలిపారు. 100 కోట్లుతో దెబ్బ తిన్న రహదారులు మరమ్మతులు చేశామని, 5.50 కోట్లతో జిల్లాసమాఖ్య భవన నిర్మాణం చేపట్టినట్లు వివరించారు..
ఈ కార్యక్రమంలో సెర్ఫ్ డైరెక్టర్ రజని, అదనపు కలెక్టర్లు అశోక్,కుమార్, విజయలక్ష్మి, డిఆర్డీఓ బాలకృష్ణ, మండల ప్రత్యేక అధికారి వాలియా నాయక్, ఆర్డీఓ రవి,మార్కెట్ కమిటీ చైర్మన్లు శ్రీదేవి, కళ్యాణి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, సింగిలో విండో చైర్మన్లు, ఎంపిడిఓ జయశ్రీ, తహసీల్దార్ ఇమామ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఎకరా రైతుకు రైతు బరోసా ఇవ్వకుండా మోసం చేసిన అధికార పార్టీ.

## కాంగ్రెస్ పార్టీకి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలి.బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ.



నర్సంపేట జూలై 18వ్రుదయం ప్రతినిధి): నర్సంపేట మండలం చిన్న గురిజాల గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ సమావేశం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత రైతు భరోసా ఎకరాకు రూ,15 వేలు ఇస్తాం అని చెప్పి ఇవ్వకుండా రైతులకు ఎకరాకు రూ,19 వేలు బాకీ ఉన్నదని అట్టి బాకీ ఉన్న రైతు భరోసా రూపాయలను వెంటనే రైతులకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టి అధికారం లోకి వచ్చిన తరువాత 2023 – 24 రబీలో ఒక్కో ఎకరాకు రూ,2500/- ఇవ్వకుండా ఎగ్గోటారు. 2023 – 24 లో వానాకాలంలో ఒక్కో ఎకరాకు రూ,7500/- ఎగ్గొట్టారు. 2024 – 25 రభిలో ఒక్కో ఎకరాకు రూ,7500/- ఎగొట్టారు.(3 ఎకరాల లోపు ఉన్న రైతులకు ఎకరాకు రూ 6000/- వేశారు. మిగత రైతులకు ఎగ్గోటారు. 2024 – 25 వానాకాలం లో ఒక్కో ఎకరాకు రూ,1500/- ఎగ్గోటారు. మొత్తం నాలుగు సీజన్లకు కలిపి ఒక ఎకరా భూమి ఉన్న రైతుకు రైతు భరోసా పంతొమ్మిది వెలు ఎగ్గొట్టారని రైతులకు రైతు బరోసా ఇవ్వకుండా ఎగ్గొట్టిన రైతు వ్యతిరేక కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి మోటురి రవి, బండారి రమేష్, గడ్డం రాజు, అల్లి రవి, పోతు శంకర్, మంచిక దేవేందర్, పుప్పాల బిమయ్య, చిప్ప ప్రశాంత్, బండారి చిన్న వెంకటేశ్వర్లు, బొల్లం భక్కయ్య, సంగెం శ్రీకాంత్, చిప్ప రాజు, యశోద నర్సింగం, మినుముల దేవేందర్, కొక్కు బొందన్న, పిండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వరి నాట్లు వేసిన ఎర్రగుంట ఉన్నత పాఠశాల విద్యార్థులు.....





అన్నపురెడ్డిపల్లి, జులై 18 (వుదయం ప్రతినిధి )మండల పరిధిలోని ఎర్రగుంట ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం స్థానిక మోదుగుల కుంట చెరువు పరిసరములో గల వరి పొలాలలో నాట్లు వేశారు. పాఠశాల ఎకో క్లబ్, నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో జరిగింది. ఎకో క్లబ్ ఇంచార్జి ఉపాధ్యాయులు సునంద రెడ్డి,సుశీల ఎన్. జి. సి. ఇంచార్జి ఉపాధ్యాయులు లకవత్ జయరాం 7, 8 వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద కుమార్ కూడా విద్యార్థులతో కలిసి వరి నాట్లు వేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి ఆనంద కుమార్ మాట్లాడుతూ.... విద్యార్థులు క్షేత్ర పర్యటనల ద్వారా పాఠాలను బాగా అర్థం చేసుకుంటారు అని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఇటువంటి క్షేత్ర పర్యటనలకు ప్రోత్సహించాలన్నారు. 6, 7, 8 వ తరగతి సాంఘిక శాస్త్ర పాఠ్య పుస్తకాలలో వ్యవసాయ సంబంధిత పాఠాలు ఉన్నాయని, అందులోని విషయాలను ఉపాధ్యాయురాలు సుశీల విద్యార్థులకు వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శంకర్ మహదేవన్, బి. వెంకటేశ్వర రావు, CRP శిరీష, ఖాసీం పాల్గొన్నారు..

# ఎంజేపి,బీసీ గురుకులాల్లో చదివిన విద్యార్థులకు మత్రమే ఇంటర్ లో చేరే అవకాశమూ?

## ప్రభుత్వ పాఠశాలలలో చదివి మెరిట్ విద్యార్థులకూ ఇంటర్ లో చేరే అవకాశం లేదా



హనుమకొండ, జూలై 18(వుదయం జిల్లా ప్రతినిధి) : మహాత్మా జ్యోతి రావు పూలే గురుకులాల్లో పదవ తరగతి వరకు చదివిన వారికే ఇంటర్లో చేరే అవకాశం ఉన్నదా లేదా ? ప్రభుత్వ పాఠశాలలలోచదివి మెరిట్ గల విద్యార్థులకూ. ఇంటర్ లో చేరే అవకాశం ఉన్నదా లేదా ఎంజేపి, బీసీ గురుకులాల అధికారులు స్పష్టత ఇవ్వాలని సామాజిక మహిళా న్యాయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ ఉమా రాజేందర్ గౌడ్ కోరారు. ప్రభుత్వ పాఠ శాలలోనూ ఇతర గురుకులాల్లో చదివి మెరిట్ వచ్చిన విద్యార్థులు గురుకులాల కు అప్లై చేసుకున్నారు ఒక నెల ముందు వరంగల్ ఎంజేపి,బీసీ అప్లై చేసిన ఫామ్ ద్వార ధరఖాస్తు.. చేసు కోవడం జరిగింది అప్పుడు మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తామని తెలిపిన అధికారి ఇప్పుడు సీటు గురించి మెరిట్ గురించి మాట్లాడితే ఈ విద్యార్థులు మా %ఎంజూ ఎష% గురుకులాల లో చదవలేదు కావున వీరికి సీట్లు ఇవ్వలేం అని తెలుపుడం బాధాకరం ఇదే విషయం అప్లై చేసినప్పుడు ఎందుకు తెలుపలేదు అని ప్రశ్నిస్తే అది పై అధికారుల ఆర్ధర్ అని తెలుపుచున్నారు మరి కొంతమంది మీ గురుకులం లో చదువ కున్నా సీట్లు ఇచ్చారు కదా అని అడుగుతే అది మా రాష్ట్ర కార్యదర్శి నుండి వ్రాయించుకొని వచ్చిన వారికి మాత్రమే ఇచ్చామని తెలుపుచున్నారు వరంగల్. Rco రెండు నాలుకల దోరణి పై స్పష్టత ఇవ్వాలని సామాజిక మహిళా న్యాయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమా రాజేందర్ గౌడ్ ఎంజేపి,బీసీ రాష్ట్ర కార్యదర్శి ని కోరారు

# కుంచపర్తి గ్రామ రెగ్యులేటర్ వద్ద సీతారామ జలాల నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు



సత్తుపల్లి జూలై 18 (వుదయం ప్రతినిధి)సత్తుపల్లి నియోజకవర్గం వేంసూరు మండలం–కుంచపర్తి గ్రామంలో సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి, కృష్ణ జలాల అనుసంధానం నీటిని వేంసూరు మండలం, కుంచపర్తి గ్రామ రెగ్యులేటర్ వద్ద రైతు సోదరులతో కలిసి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్, డాక్టర్ మట్టా దయానంద్ సీతారామ ప్రాజెక్ట్ సాకార కల నెరవేర్చిన భగీరదుడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుసీతారామ ప్రాజెక్ట్ నీటితో రైతుల కాళ్ళు కడుగుతాం అని మాట ఇచ్చి నెరవేర్చిన మహా నాయకుడు మంత్రి తుమ్మల నాగేశ్వరావు అని రాగమయి దయానంద్ తెలిపారు. సీతారామ ప్రాజెక్ట్ పూర్తి కి సహకరించి, రైతు నీటి కష్టాలు తీరుస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్య మంత్రి బట్టి కి, రాష్ట్ర మంత్రిలు తుమ్మల నాగేశ్వరావు కి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి రైతుల అందరి తరుపున ప్రత్యేక ధన్యవాదములు, కృతజ్ఞతలు తెలియజేసిన. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులుమన జిల్లా నుండి ముగ్గురు మంత్రులు ఉండటం మన అందరి అదృష్టం అని తెలిపారు. త్వరలో రానున్న స్థానిక ఎన్నికల్లో ఎటువంటి వర్గ విబేధాలు లేకుండా కాంగ్రెస్ అభ్యర్థి ని ఎన్నుకొని భారీ మెజారిటీ తో గెలిపించి కోవాలి అని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు కోరారు. ఈ కార్యక్రమం లో వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు ఏఎంసీ వైస్ చైర్మన్ గొర్ల వెంకటప్పారెడ్డి,సీనియర్ నాయకులు వెల్ది జగన్మోహన్రావు వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వేంసూరు మండలం రైతు సోదరులు పాల్గొన్నారు.

# "అంజయ్యకు ఆర్థిక సహాయం"



నకిరేకల్ , జూలై 18,( వుదయం ప్రతినిధి): అనారోగ్యంతో బాధపడుతున్న మండల బిజెపి సీనియర్ నాయకుడు గడ్డం అంజయ్యకు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని బిజెపి సీనియర్ నాయకుడు యనాల శంకర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుడిగే సైదులు, మాజీ మండల అధ్యక్షుడు యానాల శ్రీనివాస్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతే దోమల నివారణకు పరిష్కారం

నిర్మల్, జూలై 18వ్రుదయం ప్రతినిధి): పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడమే దోమల నివారణకు ముఖ్య మార్గమని ఎఎన్ఎం ఎస్. రాధ అన్నారు. శుక్రవారం కురానాపేట్, అంబేద్కర్ నగర్లో ఆశావర్కర్ భాగ్యలక్ష్మితో కలిసి దోమలపై అవగాహన కల్పించారు. పాత టైర్లు, డబ్బాలు, కొబ్బరి బోండాలు తొలగించాలన్నారు. డెంగీ వల్ల ప్రాణాపాయం ఉందని హెచ్చరిస్తూ, ప్రతి శుక్రవారం "డ్రై డే"గా పాటించాలని సూచించారు.

# గ్రామాల్లో నిత్యం శానిటైజేషన్ పనులు తప్పనిసరి

ముథోల్, జూలై 18వ్రుదయం ప్రతినిధి): గ్రామాలలో ప్రతిరోజు శానిటైజేషన్ పనులు తప్పనిసరిగా చేపట్టాలని ఎంపీఓ గోవర్ధన్ అన్నారు. శుక్రవారం దిలావర్పూర్ మండలం న్యూ లోలం గ్రామంలో చేపట్టిన డ్రైడి ఫ్రైడే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. నీటి ట్యాంకులను శుభ్రపరుచుకోవాలని లేదంటే నాచు ఏర్పడి చర్మవ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి పలు సూచనలు చేశారు.

# మహాలక్ష్మి అమ్మవారికి మొక్కులు చెల్లించిన యంజి గ్రూపు సభ్యులు...



మెట్ పల్లి జూలై 18 (వుదయం విలేఖరి) ఆషాఢమాస బోనాల పండుగ సందర్భంగా మెటుపల్లి పట్టణ శివారులో గల మహాలక్ష్మీ అమ్మవారికి యంజి గ్రూపు సభ్యులు శుక్రవారం మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా గ్రూపు సభ్యులు మాట్లాడుతూ మెట్ పల్లి పట్టణ చుట్టూ ప్రక్కల అన్ని గ్రామాల ప్రజలందరూ చల్లగా ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కూరవాలని ప్రజలందరు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆయురారోగ్యాలతో అష్టఐశ్వర్యాలతో ఉండాలని కోరుకొని మొక్కులు చెల్లించుకుంటున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి రాంప్రసాద్ ఆకుల ప్రవీణ్ అంగడి పురుషోత్తం పన్నాల మాధవ రెడ్డి జెట్టి లక్ష్మణ్ బొడ్ల గౌతమ్ కోరుట్ల రాజు బీరుకుల విజయ్ పొల్కం శివ రమేష్ యాదవ్ దైవిక్ పటేల్ హిమాన్షు పటేల్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ యకులతో విస్తృత స్థాయి సమావేశం.

- కాంగ్రెస్ అంటేనే కరువు, ఎరువుల కోసం రైతుల అవస్థలు.
- స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలి
- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మ రెడ్డి.





పరకాల జులై 18 (వుదయం ప్రతినిధి): :బోగస్ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విసుగెత్తిపోయారని వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.శుక్రవారం పరకాల పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్లో పరకాల మరియు నడికుడ మండలాల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో ఏర్పాటుచేసిన విస్తృతస్థాయి సమావేశంలో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సమావేశంలో కార్యకర్తల అనుభవాలను మాజీ ఎమ్మెల్యే తో పంచుకున్నారు.గ్రామాల్లో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సమీక్షించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..రైతులకు అన్యాయం చేసి..మోసం చేసింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం..రైతులకు ఇస్తానన్న రూ.500 బోనస్ ఇవ్వలె..రైతు భీమా ఎగవేత..రైతుబంధు ఎగ్గొటింది.. రైతు పండించిన ధాన్యానికి మద్దతు ధర కేటాయించక పోవడమే కాకుండా ధాన్యం కొనుగోలు సకాలంలో చేయక చేతికందిన పంట వర్షానికి తడిసి ముద్దయితే కనీసం రైతును ఓదార్చలే ఈ కాంగ్రెస్ మంత్రులు,ఎమ్మెల్యేలు.కాంగ్రెస్ అంటేనే కరువు..ఆరుగాలం కష్టంచేసే రైతన్నలకు ఎరువులు కోసం ఉదయం నుండి పడిగాపులు కాస్తూ రైతుల అవస్థలు పడుతున్నారు.చెప్పులను క్యూ లైన్లో పెట్టి రైతులు, మహిళా రైతుల ఇబ్బందులు పడుతున్నారు.పొలం పనులు వదులుకొని రోజంతా తిప్పలు పడితే, రెండు యూరియా బస్తాలే ఇస్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఎరువులు ఎందుకివ్వరని రైతులు ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు. అన్నం పెట్టె రైతన్నలపై అక్రమ కేసులు పెట్టింది ఈ ప్రభుత్వం. కనీసం వ్యసాయానికి ఎరువులు అందివ్వని ఈ చేతకాని ప్రభుత్వం గద్దె దిగాలన్నారు.50 సార్లు ఢిల్లీ వెళ్లి 50 బస్తాల యూరియా తీసుకురాలేదు.ముఖ్యమంత్రి.ఎరువుల సరఫాలో ఈ ప్రభుత్వం విఫల చెందింది.బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇలాంటి సంఘటలకు తావులేదు.రైతులకు కావాల్సిన ఎరువులను ముందస్తు ప్రణాళికతో అందుబాటులో ఉంచిన ఘనత కేసీఆర్ ది. తెలంగాణ ప్రధాన సమస్యగా మారిన నీటి సమస్యను శాశ్వతముగా పరిష్కరించేందుకు దేశానికే తలమానికంగా నిలిచేలా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ ను నిర్మించి తెలంగాణ సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు కేసీఆర్.కేవలం రాజకీయ కక్షసాగింపుకు నేడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్ట్ కూలిందని దుష్ప్రచారం చేసి వదిలేసింది.నేడు వర్షాలు లేక రాష్ట్రంలో పరిస్థితులు ఎలా మారినాయి ప్రజలు గమనించాలి.కేసీఆర్ పాలనలో మండుటెండల్లో నిండుకుండలా చెరువులు మత్తళ్ల తొక్కిన రోజులను ప్రజలు గుర్తుచేసుకోవాలి.చంద్రబాబు నాయుడుతో రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందం పెట్టుకొని తెలంగాణ నీటి బొట్టు ఆంధ్రాకు తాకట్టు పెడుతున్నారు. మన నీళ్ళ కోసం మరో ఉద్యమం- ప్రజా పోరాటానికి తెలంగాణ సన్నద్ధం చేసుకోవాల్సిన పరిస్థితి నేడు రాష్టంలో నెలకొంది.బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చే పెన్షన్లను పెంచి ఇస్తామని ఎన్నికల్లో గప్పాలు కొట్టిన రేవంత్ రెడ్డి పెన్షన్లు పెంచుడు ఏమోగానీ ఉన్న పెన్షన్లే రెండు నెలలు ఎగ్గొట్టిండు ప్రజలను మోసం చేసిండు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జిల్లా కలెక్టర్ల సమక్షంలో అర్హులైన వారందరికీ గృహలక్ష్మి పథకంలో 3000 ఇండ్లు మంజూరు చేయడం జరిగింది. ఇండ్లు నిర్మాణం కూడా లబ్ధిదారులు ప్రారంభించారు. బోగస్ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వారి అనుచరులకు కార్యకర్తలకు ఇండ్లు ఇవ్వాలనే నెపంతో గృహలక్ష్మి లబ్ధిదారులకు బిల్లులు ఇవ్వపోకా అవి రద్దు చేసింది.గృహలక్ష్మి లబ్దిదారులందరు కోర్టును ఆశ్రయించగా కోర్టు వారికి మద్దతుగా నిలిచి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చివాట్లు పెట్టింది.వెంటనే గృహలక్ష్మి పథకంలో ఇండ్లు నిర్మాణం చేపట్టిన వారికి బిల్లులు చెల్లించాలని కోర్టు ప్రభత్వాన్ని ఆదేశించింది.

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్,మాజీ మంత్రి కేటీఆర్ గార్ల సహకారంతో నియోజకవర్గ ప్రజల మద్దతుతో దేశానికే తలమానికంగా నిలిచేలా కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమ ఏర్పాటుచేయడం జరిగింది. వస్త్ర పరిశ్రమకు ఏర్పాటుకు సంహరించి భూములు ఇచ్చిన రైతులను బిఆర్ఎస్ ప్రభుత్వం అక్కున చేర్చుకుంది.ఎకరాకు మంచి ధర ఇచ్చి,వంద గజాల ప్లాట్ ఇవ్వడం జరిగింది. సుమారు 1000 కోట్లతో వస్త్ర పరిశ్రమలో అభివృద్ధి పనులు చేశాము.ఆ వస్త్ర పరిశ్రమలో బిఆర్ఎస్ హయాంలో నెలకొన్న కంపెనీలు తప్ప ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక చేసిందేమి లేకపోగా..పలు కంపెనీలు ఒప్పందాలు రద్దు చేసుకొని వెళ్లిపోయాయి.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదింటి విద్యార్థులకు కేజీ నుండి పిజి వరకు ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా పనిచేసింది.రాష్టంలో 100 గురుకులాలు ఉంటే 1022 పెంచిన ఘనత కేసీఆర్ గారిది.ఉన్నవాళ్ల పిల్లలు తినే సన్నబియ్యమే గురుకులాల్లో చదివే పేద విద్యార్థులకు సన్నబియ్యంతో అన్నంపెట్టిన ఘనత కేసీఆర్ గారిది.

సీ ఎం రేవంత్ రెడ్డి పాలనలో గురుకులాలల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. విద్యార్థులకు కనీసం మంచి భోజనం,కనీస వసతులు కల్పించడంలో విఫలమయ్యారు. ఫుడ్ పాయిజనింగ్ తో కొంతమంది..గురుకులాల్లో నెలకొన్న వివిధ సమస్యలతో ఆత్మహత్యలు చేసుకొని మృతిచెందిన ఘటనలు చాలా ఉన్నాయి. గురుకులాల్లో ఇంత జరిగిన కనీసం సీఎం రేవంత్ రెడ్డి స్పందించక పోవడం విచారకరం.పల్లెలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని,రాష్ట్రంలో ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పల్లెప్రగతి కార్యక్రమం కేసీఆర్ గారు చేపట్టారు. గ్రామాలలో మౌలిక వసతుల కల్పన, నూతన గ్రామపంచాయతి భవనాలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు నిర్మాణాలు, జిపిలకు ట్రాక్టర్లు, ట్రాలీలో, ట్యా%శీ%కర్లు, నర్సరీలు,పల్లెప్రకృతివనాలు ఏర్పాటు, గ్రామానికి అనుసంధానంగా ఉండే రోడ్లు,అంతర్గత రోడ్లు నిర్మాణం చేసి కనీవినీ ఎరగని రీతిలో గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ గారిది. నేడు కాంగ్రెస్ హయాంలో కనీస పారిశుధ్య పనులు చేయించేవారు లేరు,జిపి సిబ్బందికి జీతాలు లేవు, ట్రాక్టర్లకు పోయడానికి డీజిల్ లేదు. పల్లె ప్రకృతివనాలలను, వైకుంఠధామాలను శుభ్రం చేసేవారు లేరు. గతంలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు అన్ని అనుమతులతో మొరం వాడుతుంటే గగ్గోలు పెట్టిన కాంగ్రెస్ నాయకులు నేడు అదే మొరం అక్రమంగా అమ్ముకుంటూ ఒక మాఫియాగా మారి ట్రిప్పుకు ఇంత వసూళ్లు చేస్తున్నారు. పేదవాడు ఇంటికి కావాలంటే సవాలక్ష అనుమతులు అడిగే అధికారులు ఈ మాఫియాకు కొమ్ముకాస్తున్నారు.గ్రామాల అభివృద్ధికోసం అప్పోసొప్పోచేసి పనులు చేస్తే 18 నెలలుగా వారికి బిల్లులు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ ఈ ప్రభుత్వానికి వారి ఉసురు తాకుతుంది.బడా కాంట్రాక్టర్లకు పర్సంటేజీలు తీసుకొని వేలకోట్ల బిల్లులు మంజూరుచేస్తూ..గ్రామాల అభివృద్ధికోసం పనిచేసిన వారికి ఎందుకివ్వరు.వారి కుటుంబంలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి.వారి కుటుంబంలో ఎవరికైనా ఏమైనా జరిగితే అందుకు పూర్తి బాధ్యత రేవంత్ రెడ్డిదే.వెంటనే సర్పంచుల బిల్లులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న.

బోగస్ హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి మోసాలను ప్రజలు గమనిస్తున్నారు.వచ్చే స్థానిక సంస్థ ఆ పార్టీకి బుద్ధిచెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.మోసపూరిత ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకంపోయింది.మళ్లి వీళ్ళ మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరు.స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు కూడా దొరకరన్నారు.ప్రజాపాలన పేరుతో ప్రజల సొమ్మును దోచుకుంటున్నారు. ఈ స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటడం ఖాయమని అన్నారు. అందుకోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలి.కార్యకర్తలు ఎవరి బెదిరింపులకు,కేసులకు భయపడాల్సిన పనిలేదు.మీకు అండగా నేనుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట నిమ్స్ ఫార్మసీలో దొంగలు.

**35000 దొంగతనం జరిగినట్టు చెప్పిన యజమాని.**




నర్సంపేట జూలై 18వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు లోని నాలుగు కూడళ్లలో నిత్యం జనసంచారంతో రద్దీగా ఉండే ప్రాంతం ఇటుపక్క పెట్రోల్ బంకు అటు చౌరస్తా చుట్టూ సీసీ కెమెరాలు ఇద్దరు దొంగలు ఈ ఏరియాలో ని నిమ్స్ ఫార్మసీలో షట్టర్ తాళం పగలగొట్టి కౌంటర్లో ఉన్న 35000 ఎత్తుకెళ్లినట్టు ఫార్మసీ యజమాని వెల్లడించారు. క్లూస్ టీం వారు వారిని ఎవరో కనిపెట్టే పనిలో ఉన్నట్టు తెలిపారు. పట్టణ ప్రజలు నిఘాను పెంచాలని పోలీసులను కోరారు.

## పెద్దపులి.. మరో ఆవుపై దాడి

కామారెడ్డి, జూలై 18వుదయం ప్రతినిధి): కామారెడ్డి మండలం గోకుల్ తండా పరిధిలో రాత్రి సమయంలో ఆవుల మందపై పెద్ద పులి దాడి చేసి, బాదావత్ పుల్యాకు చెందిన అవును కొరికేసిందని శుక్రవారం ఉదయం తండావాసులు తెలిపారు. గత ఆరు రోజుల క్రితం స్కూల్ తండా పరిధిలో ఓ ఆవుపై పెద్దపులి దాడి చేసిన ఘటన మరువక ముందే ఈ సంఘటన చోటు చేసుకుంది. పులికోసం అటవీ శాఖ అధికారుల సెర్చింగ్ జరుతుండగానే మళ్ళీ పులి ఆవుపై దాడితో తాండవాసులు భయాందోళనకు గురి అవుతున్నారు.

## ఉత్కృష్ట అవార్డుకు ఎంపికైన హెూంగార్డు మారుతి

బోధన్,జూలై 18వుదయం ప్రతినిధి): ప్రాణాలు పణంగా పెట్టి, విలువైన జీవితాన్ని కాపాడిన పిట్లం పోలీస్ స్టేషన్లో హెూంగార్డుగా పని చేస్తున్న మారుతికి అరుదైన గౌరవం దక్కింది. కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ అందించే ప్రతిష్ఠాత్మకమైన ఉత్కృష్ట పోలీస్ అవార్డుకు శుక్రవారం ఎంపికయ్యారు. సావిత్రి అనే వివాహిత ఊర చెరువులో ఆత్మహత్యకు యత్నించింది. యువకులు 100కు డయల్ చేయగా వెంటనే స్పందించిన హెూంగార్డు మారుతి చెరువు దగ్గరికి వెళ్లి ప్రాణాలకు తెగించి ఆమెను కాపాడారు.

## లింగంధన పోషమ్మ గుడి నిర్మాణానికి విరాళం

షాద్‌నగర్, జూలై 18వుదయం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండలంలోని లింగంధన గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోషమ్మ గుడి నిర్మాణానికి లింగంధన గ్రామస్థుల కోరిక మేరకు పోషమ్మ గుడి నిర్మాణానికి విరాళంగా 1,02,116 ఒకలక్ష రెండువేల నూరు పదహారు రూపాయల విరాళాన్ని లింగంధన గ్రామస్తులకు శుక్రవారం లింగంధన మాజీ సర్పంచ్ ఎడమ రాంరెడ్డి ఈ కార్యక్రమంలో కావాలి గుమ్మడయ్య, నాగిళ్ళ చిన్న రామస్వామి అందజేసినట్టు తెలియజేశారు.

## రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య

సికింద్రాబాద్, జూలై 18వుదయం ప్రతినిధి): అప్పుల బాధ భరించ లేక ఉత్తరప్రదేశ్ కు చెందిన యువకుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. జీఆర్పీ హెడ్ కానిస్టే బుల్ పందరి వివరాల మేరకు దీపుగౌతమ్ (26) బాచుపల్లి లో నివాసం ఉంటూ అదే ప్రాంతంలో పెయింటింగ్ పనులు చేసుకునేవాడు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు చేరుకున్నాడు. ఒకటవ నెంబర్ ప్లాట్ ఫారం నుండి వేగంగా వస్తున్న గోల్కొండ ఎక్స్ ప్రెస్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు.

# వన మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ.



పరకాల జులై 18 (వుదయం ప్రతినిది) జడ్.పి.హెచ్.ఎస్ వెల్లంపల్లి పాఠశాల ఆవరణలో మండల విద్యాధికారి శ్రీమతి రమాదేవి ఆధ్వర్యంలో వన మహెూత్సవం నిర్వహించడం జరిగింది. ఇందులో జిల్లా వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్ మరియు పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరకాల మండల స్పెషల్ ఆఫీసర్ అయిన డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాదు ,వాటిని సంరక్షించి వాటి ఎదుగుదల కోసం దోహద పడినప్పుడే వనమహెూత్సవానికి అర్థమని , మొక్కల వల్ల కాలుష్యాన్ని నివారించడంతోపాటు ,సకాలంలో వర్షాలు వచ్చి దేశం సుభిక్షంగా ఉ ఒడడానికి ఉపయోగపడతాయని , అలాగే మనిషి జీవితంలో ప్రతి సందర్భంలో మొక్కల ద్వారా ఎన్నో అవసరాలు తీరుస్తాయని కావున ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటి వాటిని కాపాడాలని పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధ్యాయులకు అంగన్వాడీ సిబ్బందికి గ్రామపంచాయతీ సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీ పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ ఒకప్పుడు అడవులు బాగా ఉండటం వల్ల కోతులు వాటి స్థావరంలో ఉండేవని , కానీ ప్రస్తుతం మన స్వార్థం కోసం వాటిని నరికి వేయడం వలన అవి మన ఇళ్లల్లో చొరబడి ఇబ్బందులు కలిగిస్తున్నాయని తిరిగి అవి అడవుల్లో చేరాలంటే మొక్కలు నాటి పెంచి పోషించినప్పుడే సాధ్యమవుతుందని తెలిపారు . అలాగే మండల విద్యాధికారి శ్రీమతి రమాదేవి గారు మాట్లాడుతూ మొక్కలే మనిషికి జీవనాధారం అని మొక్కలను పెంచి కాలుష్యాన్ని తగ్గించే బాధ్యతను మా పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు తీసుకుంటారని ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు .పాఠశాల ఉపాధ్యాయులు బొల్లం నవీన్ ,ఎస్ బాబు ,అజ్మీరా రాజారాం , జయ మేడం ,అనిత మేడం ,అల్లం అనూష మేడం ,తోట శ్యాంప్రసాద్ , అలాగే ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్ సింగ్ ,రవి ,రానా గ్రామపంచాయతీ సెక్రటరీ , సిబ్బంది ,అంగన్వాడి టీచర్లు బొట్ల రమాదేవి గారు తదితరులు పాల్గొన్నారు.

# తారు రోడ్డు నిర్మాణ పనుల పర్యవేక్షణ...

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



కోరుట్ల జూలై 18 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం చిన్న మెట్పల్లి గ్రామంలో పిఎంజివై పథకం ద్వారా హై లెవెల్ బ్రిడ్జి చిన్న మెట్పల్లి నుండి కట్లకుంట వరకు కట్లకుంట నుండి తొంబర్రావు పేట్ వరకు తారు రోడ్డు పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ శుక్రవారం జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం చిన్న మెట్పల్లి బ్రిడ్జి వివిధ గ్రామాలకు వెళ్ళుటకు రోడ్ల పనులను నడుస్తున్నందున ప్రజలకు ఎలాంటి జంతువులకు హాని జరగకుండా జాగ్రత్తగా పనులు చేయాలని కాంట్రాక్టర్లకు సంబంధిత అధికారులకు ఆదేశించారు నాణ్యత పరిమాణాలు పాటించాలి అధికారులు సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులకు ఆదేశించారు ప్రధానమంత్రి గ్రామీణ యోజన పథకం ద్వారా చిన్న మెట్పల్లి గ్రామంలోని హై లెవెల్ బ్రిడ్జ్ చిన్న మెట్పల్లి నుండి కట్లకుంట వరకు కట్లకుంట నుండి తొంభర్రావుపేట వరకు జరుగుతున్న తారు రోడ్డు పనులను వేగవంత పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జివాకర్ రెడ్డి ఈపిఆర్ఓ లక్ష్మణ్ రావు మండల ఎమ్మార్వోలు,మ ఎంపీడీవోలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎఎస్పీ చిత్తరంజన్.

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 18 (వుదయం జిల్లా ప్రతినిధి) కొమురం భీమ్ జిల్లా ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు, మాదకద్రవ్యాల వ్యసన నివారణపై అవగాహన కల్పించేందుకు రెబ్బెన మండలం, గోలేటి సింగరేణి పాఠశాల మైదానంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని ఆసిఫాబాద్ ఏ.ఎస్.పి శ్రీ చిత్తరంజన్ ప్రారంభించారు. ఆయన రెబ్బెన మండల యువత మరియు క్రీడాకారులకు గంజాయి, డ్రగ్స్ వాడక దుష్ప్రభావాలు, న్యాయపరమైన ఫలితాలు గురించి స్పష్టంగా వివరించారు. యువత ఆరోగ్యకరమైన జీవనశైలి అవలంబించాలని పిలుపునిచ్చారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రీడల ద్వారా మానసిక శారీరక అభివృద్ధి ఉంటుందని సూచించారు. క్రీడల వల్ల ఏకత్వం, క్రీడా స్ఫూర్తి, సానుకూల దృక్పథం ఏర్పడుతుందని అన్నారు. ఈ టోర్నమెంట్ నందు మొత్తం 16 టీమ్స్ పాల్గొన్నాయి.

# పాఠశాల లలో పోలీస్ షీ టీమ్ మరియు పోలీస్ కళాబృందం అవగాహన కార్యక్రమం.


బెజ్జూర్ జులై 18 (వుదయం ప్రతినిధి) కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు, సిర్పూర్ టి మండల కేంద్రం లోని సోషల్ వెల్ఫేర్ బాలికల, రెబ్బెన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీ టీమ్ మరియు పోలీస్ కళాబృందం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ... విద్యార్థినులకు ఈవ్ టీజింగ్,సోషల్ మీడియా వేధింపులు, మహిళల అక్రమ రవాణా, బాల్యవివాహాలు, బాల కార్మికులు , గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ క్రైమ్స్, వంటి వాటిపై షీ టీం సభ్యులు స్వప్న,రజని,దినేష్ లు వివరించారు. కళాబృందం వారు పాటలతో సైబర్ క్రైమ్ పైన నాటకాలతో వివరించారు. మహిళలు, విద్యార్థులు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్,వాట్సప్, ఇంస్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సిర్పూర్ టి ఏ.ఎస్.ఐ సంజీవ్ పాల్ డ్రగ్స్ పైన తగు జాగ్రత్తలు వివరించారు.ఎవరైనా మహిళలు విద్యార్థులు పిల్లలు వేధింపులకు గురి అయినట్లయితే, లేదా ఇతరఎవరైనా వేధింపులకు గురిఅయినట్లు తెలిస్తే, గమనిస్తే పోలీసుల సంప్రదించాలని, కాగజ్నగర్ షీ టీమ్ నెంబర్ 8712670565, లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శారద , పాఠశాల అధ్యాపకులు, షీ టీం సిబ్బంది స్వప్న, రజిని, దినేష్, హెూమ్ గార్డ్ సురేఖ, హాజీ, కళాబృందం సిబ్బంది రాంచందర్, రోహిత్, రజిత, సంఘావి, శ్రీను, చంద్రశేఖర్ లు పాల్గొన్నారు

## కరీంనగర్ పోలీస్ పోలీస్ శాఖలో విషాదం...పోలీస్ ట్రైనింగ్ సెంటర్ డిఎస్పీ మహేష్ గుండెపోటుతో మృతి



కరీంనగర్ 18 (వుదయం ప్రతినిధి): హుజురాబాద్ ఏసిపి మాధవి భర్త ట్రైనింగ్ సెంటర్ డిఎస్పీ మహేష్ కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన సతీమణి మాధవి హుజురాబాద్ లో ఏసిపిగా పని చేస్తున్నారు. ఆదర్శ దంపతులుగా ఉన్న ఆ కుటుంబంలో హాట్ స్ట్రోక్ విషాదాన్ని నింపింది., హుజురాబాద్ లో తన భార్య ఏసిపి మాధవి వద్దకు వెళ్ళిన మహేష్ బాబు ఒక్కసారిగా గుండెపోటుకు గురి కావడంతో వెంటనే హుజరాబాద్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ప్రాణాలు కోల్పోవడంతో ఏసిపి మాధవి తో పాటు పోలీస్ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఎస్సై నుంచి ఇద్దరు ఒకేసారి సిఐ గా డీఎస్పీగా ప్రమోషన్ పొంది పలుచోట్ల పనిచేసి ఫ్రెండ్లీ పోలీసుగా పలువురి మన్ననలు అందుకున్నారు. డీఎస్పీ మహేష్ బాబు మృతితో సిపి గౌస్ ఆలం తో పాటు పలువురు పోలీసు అధికారులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి ప్రగాడ సంతాపం సానుభూతి తెలిపారు. ఏసిపి మాధవిని ఓదార్చారు.

# అంతర్జాతీయ లయన్స్ క్లబ్ మహాసభలలో పాల్గొన్న శ్రీకాంత్ రెడ్డి




జన్నారం, జూలై 18(వుదయం విలేకరి) అంతర్జాతీయ లయన్స్ క్లబ్ మహాసభలకు జన్నారం మండల కేంద్రానికి చెందిన లయన్ డాక్టర్.ఏనుగు శ్రీకాంత్ రెడ్డి వెళ్లారు.మంగళవారం రోజున యూఎస్ఏ దేశంలోని ఫ్లోరిడా లో గల ఒర్లాండో లోని ఆరెంజ్ కౌంటీ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన అంతర్జాతీయ 107 వ వార్షిక మహాసభలలో ఆయన పాల్గొన్నారు.ఈ సభలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడిగా ఏ.పి. సింగ్ ప్రమాణ స్వీకారం చేశారు.కాగా ఈ కార్యక్రమానికి ప్రపంచ నలుమూలల నుండి సుమారు 20000 మంది లైన్స్ క్లబ్ సభ్యులు హాజరయ్యారు.ఈ అంతర్జాతీయ మహాసభలో పాల్గొన్న శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సృష్టిలో పర్యావరణం మనకు దేవుడిచ్చిన ఒక వరమని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అలాగే తోటి మనిషి ఆపదలో ఉన్నప్పుడు సేవ దయా గుణం కలిగి ఉండాలని, ముఖ్యంగా దేశ భవిష్యత్తు నేటి యువత చేతిలోనే ఉందని అన్నారు.అలాగే ప్రతి భారతదేశ పౌరుడు సేవా రంగంలో భారతదేశాన్ని ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉంచాలని కోరారు.ఈ కార్యక్రమానికి జిల్లా 320జి గవర్నర్ లయన్ సింహరాజుల కోదండరాం, పలువురు లయన్స్ క్లబ్ సభ్యులు హాజరయ్యారు.

# అప్రమత్తతోనే సైబర్ నేరాలు అరికట్టవచ్చు

ఆదిలాబాద్, జూలై 18వుదయం ప్రతినిధి): సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ డిఎస్పి హసీబుల్లా సూచించారు. శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని గెజిటెడ్ నంబర్-2 ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. సైబర్ నేరానికి గురైన వెంటనే 1930 నంబర్‌ను సంప్రదించాలన్నారు. గంటలోపు సంప్రదిస్తే డబ్బులు తిరిగి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. అప్రమత్తతోనే సైబర్ నేరాలను అరికట్టవచ్చన్నారు.

# యువతి ఆత్మహత్య

బోథ్, జూలై 18వుదయం ప్రతినిధి): భీంపూర్ మండలంలో పురుగు మందు తాగి యువతి ఆత్మహత్య చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం. మండలంలోని గోముత్రికి చెందిన హర్షిత (21)అనారోగ్యంతో బాధపడుతోంది. ఎంతకీ నయం కాకపోవడంతో శుక్రవారం పురుగు మందు తాగింది. గమనించిన కుటుంబీకులు ఆదిలాబాద్ లోని రిమ్స్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆమె మరణించడంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# సాంకేతికతను సమగ్రంగా తెలుసుకుంటే వార్తల సేకరణ సులభతరం

- జర్నలిస్టులు శిక్షణ ద్వారా నైపుణ్యాలు పొంది ప్రజల మన్ననలను పొందేలా ఉండాలి జర్నలిస్టులు
- సిద్దిపేట జిల్లా విపంచి కళా వేదిక లో పాత్రికేయులకు రెండు రోజులపాటు శిక్షణ తరగతులు
- మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి
- సిద్దిపేట శాసనసభ్యులు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు








సిద్దిపేట జిల్లాబీ జులై 18 (వుదయం ప్రతినిధి) : ఆధునిక యుగం జర్నలిజంలో చరిత్రాత్మకమైన మార్పులు వస్తున్నాయని మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా విపంచి కళా వేదిక లో పాత్రికేయులకు రెండు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని ఆయన తెలిపారు, సాంకేతికతను సమగ్రంగా తెలుసుకుంటే వార్తలు సేకరణ సులభం అవుతుంది తెలిపారు, పాఠకుల వ్యక్తిగత అభిరుచులకు అనుగుణంగా వార్తలు ఉండాలని, తెలుగు వార్తలను సులువైన భాష లో వ్రాయాలని సూచించారు. త్వరలోనే మీడియా అకాడమీ ఆధ్వర్యంలో %ూఅ% అనే అంశంపై సెమినార్ వర్క్ షాప్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.సిద్దిపేట శాసనసభ్యులు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ, రాజకీయ రంగంలోనైనా, మీడియా రంగంలో అయినా, ఇతర ఏ రంగంలోని వారు అయినా ప్రతినిత్యం సామాజిక మార్పులకు, అవసరాలకు అనుగుణంగా మనల్ని మనం తీర్చిదిద్దుకోవాలని అన్నారు. జర్నలిస్టులు క్షేత్రస్థాయిలో పర్యటించి అనేక వార్తలను సేకరించి, అధికారులతో ధృవీకరించుకొని, క్రోడీకరించి వార్తలను విడుదల చేస్తారన్నారు. ఆయా వార్తలు ప్రజల్ని ప్రభావితం చేస్తాయన్నారు. జర్నలిస్టులు శిక్షణ ద్వారా నైపుణ్యాలు పొంది ప్రజల మన్ననలను పొందేలా జర్నలిస్టులు ప్రతి విషయాన్ని విపులీకరించి సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో వార్తలు రాయాలన్నారు. సమాజంలో యువత బెట్టింగ్, డ్రగ్స్ బారినపడి చెడిపోతున్నందున దానిని నిర్మూలించడానికి పరిశోధనాత్మక వార్తలు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల కాలంలో మైక్రో ఫైనాన్స్ ఆగడాలు ఎక్కువ వారి వేధింపులను తట్టుకోలేక బాధితులు అనేక అవస్థలు అవమానాలు చివరికి ఆత్మహత్యలకు దారి తీస్తున్నాయి అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు సమాచార హక్కు చట్టం 2005 అనే అంశంపై సీనియర్ జర్నలిస్ట్, ఆర్టిఐ మాజీ కమిషనర్ దిలీప్ రెడ్డి, వార్త కథనాలు ప్రత్యేక కథనాలు అనే అంశంపై దిశా ఎడిటర్ మార్కండేయ, భాషా తప్పుఒప్పులు, దిద్దుబాటు అనే అంశంపై విశాలాంధ్ర ఎడిటర్ ఆర్.వి రామారావు బోధించారు.ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్, మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

# నివాసయోగ్యమైన భూగోళ పరిరక్షణ అనే అంశంపై వ్యాసరచన పోటీలు.




హైదరాబాద్,జూలై 18(వుదయం పతినిధి): మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా, ప్రజల సైంటిస్టు, మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం గారి పదవ వర్ధంతిని పురస్కరించుకొని హనుమకొండ మరియు వరంగల్ జిల్లాలలో నీ విద్యార్థులకు నేరెళ్ల వేణుమాధవ్ ఆడిటోరియం, పబ్లిక్ గార్డెన్, హన్మకొండ నందు తేదీ :21-7-2025, సోమవారం నాడు ఉదయం 10:00 గంటల నుండి 12 :00గంటల వరకు జిల్లాలోని ప్రైవేట్ మరియు గవర్నమెంట్ స్కూల్ లలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు మాత్రమే నివాసయోగ్యమైన భూగోళ పరిరక్షణ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని లీడ్ గ్లోబల్ ఫౌండేషన్ సమన్వయకర్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు డాక్టర్ అబ్దుల్ కలాం గారి వర్ధంతి 27- 07- 2025 వ తారీఖు, ఆదివారం నాడు బాలవికాస, ఫాతిమా నగర్, కాజీపేట లో జరిగే ప్రభుత్వ కార్యక్రమంలో ప్రశంసా పత్రాలు & బహుమతులు తెలంగాణ రాష్ట్ర మంత్రులు, కలెక్టర లు, అతిథుల చే అందజేయబడతాయని , వ్యాసరచన పోటీల్లో పాల్గొన దలచిన విద్యార్థులు ముందుగా హనుమకొండ జిల్లా సమన్వయకర్త వారణాసి వోహాన్ ఫోన్ నెంబర్ : 9908094440, మరియు వరంగల్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ ఫోన్ నెంబరు : 8304892985 ,9949892985 లలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఈ పోటీలకై విద్యార్థులను ప్రోత్సహించాలని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఏయిడే డూ,అన్ని పాఠశాలల యాజమాన్యాలు, మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారిని డాక్టర్ అశోక్ పరికిపండ్ల (9989310141)కోరారు.

# మహాలక్ష్మి అమ్మవారికి బోనం సమర్పించిన జువ్వాడి నర్సింగరావు





మెట్ పల్లి జూలై 18 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణంలో గల మహాలక్ష్మి అమ్మవారికి ఆషాడ మాసం సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు బోనాన్ని సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ అమ్మవారి కృపా కటాక్షాల వల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో పిల్లాపాపలతో జీవించాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర ప్రిజన్

**డిపార్ట్మెంట్ డిఐజి కి శుభాకాంక్షలు తెలిపిన క్రాంతి కుమార్ బృందం.**





హైదరాబాద్,జూలై 18(వుదయం పతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రిజన్ డిపార్ట్మెంట్ డిఐజి డాక్టర్ శ్రీనివాస్ దుద్దెల కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ జర్నలిస్టు క్రాంతికుమార్ , నేషనల్ డైరెక్టర్ ఆఫ్ విఐపి హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఎండి జహంగీర్( మున్నా) , మూసాపేట్ రామసేన యూత్ ప్రెసిడెంట్ డోల రాము, ఈ కార్యక్రమం లో డిఐజి గారికి శుభాకాంక్షలు తెలిపి మరియు ప్రిసన్ శాఖ కు సంబంధించి పలు అంశాలు చర్చించడం జరిగింది.

## జువ్వాడి నర్సింగరావు ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్వో నీత




మెట్ పల్లి జూలై 18 (వుదయం విలేఖరి) మెట్పల్లి ఎమ్మార్వోగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నీత శుక్రవారం మెట్పల్లి పట్టణంలో గల జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలు అందజేశారు

# ఐదు చేతుల పోచమ్మకు బోనాలు సమర్పించిన అరెకటిక సంఘం మహిళలు...



కోరుట్ల జూలై 18 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణానికి చెందిన ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా ఐదు చేతుల పోచమ్మ తల్లికి మహిళలు డప్పు చెప్పులు పోతరాజు విన్యాసాల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి బోనాన్ని నైవేద్యంగా సమర్పించుకొని మొక్కులు చెల్లించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు

## 100 కేవిఏ నియంత్రికను ఏర్పాటు చేసిన విద్యుత్ అధికారులు



మెట్ పల్లి జూలై 18 (వుదయం విలేఖరి) చిట్టాపూర్ గ్రామంలో వ్యవసాయ క్షేత్రలలో ఓవర్ లోడ్ సమస్యతో ట్రాన్స్ఫార్మర్ ఫ్యూజులు పోతున్నాయని రైతులు విద్యుత్ అధికారులకు విన్నవించగా రైతుల సమస్యను తెలుసుకున్న అధికారులు స్పందించి అదనంగా 100 కేవిఏ సామర్థ్యం గల నియంత్రికను ఏఈ సిరిపురం సంతోష్ ప్రారంబించారు అనంతరం ఏఈ మాట్లాడుతూ రైతులు విద్యుత్ మోటార్లకు స్టార్టర్లకు ఫైబర్ డబ్బాలు ఏర్పాటు చేసుకోవాలని నాణ్యమైన విద్యుత్ పరికరాలనే వినియోగించాలని జాగ్రత్తలు పాటించాలన్నారు రైతుల సమస్యను త్వరగా పరిష్కరించినందుకు రైతులు హర్షం వ్యక్తం చేశారు అదే విధంగా విద్యుత్ సమస్యలను త్వరగా పరిష్కరిస్తూ మెరుగైన సేవలు అందిస్తున్నందుకు ఏఈ ని విద్యుత్ సిబ్బందిని రైతులు సన్మానించారు ఈకార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ సురేష్ లైన్ మెన్ శంకర్ అసిస్టెంట్ లైన్మెన్ శ్రీనివాస్ రైతు సంఘం నాయకులు బద్దం రాజేశ్ రెడ్డి సింగిరెడ్డి భీమరెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు

## అన్నదాన నిర్వహణకు 1,00,116-00 రూపాయలు విరాళం



అలంపూర్ జూలై 18(వుదయం ప్రతినిధి) గుంటూరు వాస్తవ్యులు ఏ. విజయ్ శైలేంద్ర శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానము నందు అన్నదానము నిర్వహణకు రూ. 1,00,116- ఒక లక్ష నూట పదహారు రూపాయలు విరాళంగా సమర్పించారని ఆలయాల కార్యనిర్వహణాధికారి ఆర్. పురేందర్ కుమార్ తెలిపారు.

## శాంతి భద్రత పరిరక్షణకు సహకరించాలి: సిఐ రమణమూర్తి



జన్నారం, జూలై 18(వుదయం విలేకరి) శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి, జన్నారం ఎస్సై గొల్లపల్లి అనుష సూచించారు. శుక్రవారం జన్నారం మండలంలోని బంగారు తండా, హాస్టల్ తండాలలో వారు పర్యటించి ప్రజలతో సమావేశం నిర్వహించారు.అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. యువత చదువుపై దృష్టి సారించి అభివృద్ధి బాటలో నడవాలని అన్నారు.గిరిజన గ్రామాలలో ఏర్పడిన సమస్యలను పరిష్కరిస్తామని వారు భరోసా ఇచ్చారు.అనంతరం ఆశ్రమ గిరిజన పాఠశాల విద్యార్థులకు ఫోక్సో చట్టం, సైబర్ నేరాలు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా ప్రారంభించాలి...

**ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



కోరుట్ల జూలై 18 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండలం కేంద్రంలో గల సిఎంఆర్ గార్డెన్ లో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మల్లాపూర్ మండలానికి మంజూరైన 225 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణాలు త్వరగా ప్రారంభించాలని బిల్లుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తానని తెలిపారు ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలని వినతి...

**జువ్వాడి నర్సింగరావు ని కలిసిన రైతులు...**



మెట్ పల్లి జూలై 18 (వుదయం విలేఖరి) మెట్పల్లి మండలం వెల్లుల్ల జగ్గాసాగర్ మేడిపల్లి గ్రామాలకు చెందిన రైతులు ఎస్సారెస్పీ కెనాల్ లో నీరు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన జువ్వాడి నర్సింగరావు ఎస్సారెస్పీ సంబంధిత అధికారులు టీఎంసీ ఎస్సీ ఈఈ లతో మాట్లాడి ఎస్సారెస్పీ నీటి విడుదల చేయాలని అధికారులకు తెలుపగా సానుకూలంగా స్పందించిన అధికారులు నీటి విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్లు జువ్వాడి నర్సింగరావు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు వెల్లుల్ల జగ్గాసాగర్ మేడిపల్లి గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి వారిని దర్శించుకున్న

**ఎమ్మెల్యే విజయుడు**



ఆలంపూర్ జూలై 18(వుదయం ప్రతినిధి) 5వ శక్తి పీఠమైన శ్రీశ్రీశ్రీ జోగులాంబ అమ్మవారిని బాలబ్రహ్మేశ్వర స్వామి వారిని ఆషాడ మాసం చివరి శుక్రవారం సందర్భంగా ఆలంపూర్ శాసనసభ్యుడు విజయుడు దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారిని స్వామివారిని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ఈఓ పురంధర్ కుమార్ ఎమ్మెల్యే కి పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శులతో సబ్ కలెక్టర్ సమీక్ష



నిజాంసాగర్, జుల్కె 18 (వుదయం ప్రతినిధి): బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి శుక్రవారం నాడు నిజాంసాగర్ మండలంలోని అన్ని గ్రామపంచాయతీల కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆమె ఎంపీడీఓ కార్యాలయ సమావేశమందిరంలో ఉపాధిహామీ సిబ్బంది, హౌసింగ్ శాఖ వారితో సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ ఇంటి నిర్మాణం త్వరగా రూఫ్ లేవల్, స్లాబ్లు పూర్తి చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు ఈజీఎస్ సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## గాయత్రీ ఆశ్రమంలో ప్రత్యేక పూజలు

సిరిసిల్ల, జూలై 18(వుదయం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలోని పద్మనగర్ గాయత్రీ ఆశ్రమంలో ఆషాడ బహుళ సప్తమి శుక్రవారం గాయత్రీ మహా యజ్ఞం నిర్వహించారు. తరువాత శ్రీఈశ్వర అభిషేకం, గాయత్రి మాత పూజ్యం నిర్వహించినట్టు తెలిపారు. ప్రజలందరికీ గాయత్రి మాత ఆశీస్సులు అనుగ్రహం ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చి సేవలో తరించారు. స్వామివారిని ప్రత్యేక పుష్పాలతో, శోభయమానంగా అలంకరించారు.

## రౌండ్ టేబుల్ సమావేశం పోస్టర్ ఆవిష్కరణ

వేములవాడ, జూలై 18(వుదయం ప్రతినిధి): యూత్ ఇన్ పాలిటిక్స్ అనే అంశం పై రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయిలో ఆదివారం 20వ తేదీన సిరిసిల్ల పాత బస్టాండ్ దగ్గర జరగబోయే రౌండ్ టేబుల్ సమావేశం యొక్క గోడపత్రికలు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసేవే పరమావధిగా నేటి యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు యువతలో చైతన్యం నింపుతాయని, కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు.




# బిజినెస్



## విమానంలో ప్రయాణించేటప్పుడు ఇలాంటివి ధరించకూడదు..?




ఈ రోజుల్లో చాలా మంది సుదూర ప్రయాణాల కోసం విమానంలో ప్రయాణిస్తారు. కొంతమంది ఇప్పటికే విమానంలో ప్రయాణించి ఉండవచ్చు. కొందరు మొదటిసారి ప్రయాణం చేస్తుంటారు. మీరు కూడా విమానంలో ప్రయాణించాలని ప్లాన్ చేస్తుంటే, మీ విమాన ప్రయాణంలో మీరు ఏ వస్తువులను ధరించకూడదో తెలుసుకోవడం చాలా ముఖ్యం. కొన్ని వస్తువులను ధరించడం సర్వసాధారణం. కానీ విమానంలో భద్రతా నియమాల ప్రకారం, అవి కొన్నిసార్లు సరైనవి కావు. విమానంలో ప్రయాణించేటప్పుడు ఈ ప్రయాణం సాధారణ ప్రయాణం కంటే కొంచెం భిన్నంగా ఉంటుంది. విమానం లోపల వాతావరణం చాలా నియంత్రిస్తారు. కానీ దానిలో కూడా కొన్ని సవాళ్లు ఉన్నాయి. అక్కడ గాలిలో తేమ తక్కువగా ఉన్నట్లుగా, ఉష్ణోగ్రత హెచ్చుతగ్గులకు లోనవుతుంది. అలాగే సీటింగ్ స్థలం కూడా పరిమితంగా ఉంటుంది. అందువల్ల ఫ్యాషన్ కోసం మాత్రమే కాకుండా, సౌకర్యం, భద్రత కోసం కూడా విమానంలో సరైన దుస్తులను ధరించడం చాలా ముఖ్యం. విమానంలో ప్రయాణించేటప్పుడు మీరు చాలా బిగుతుగా లేదా మెరిసే దుస్తులను ధరించకూడదు. ఇది ప్రయాణంలో అసౌకర్యాన్ని కలిగిస్తుంది. కదలికలో సమస్యలను కలిగిస్తుంది. దీనితో పాటు, విమానంలో ప్రయాణించేటప్పుడు ఫ్లిప్-ఫ్లాప్స్, చెప్పులు లేదా హైహీల్స్ ధరించడం సరైనది కాదు. ఇవి అత్యవసర పరిస్థితుల్లో మీరు వేగంగా నడవకుండా లేదా పరిగెత్తకుండా నిరోధించవచ్చు. పాదాలకు సరైన రక్షణను అందించవు. కొన్నిసార్లు విమాన ప్రయాణంలో పాదాలు ఉబ్బుతాయి. అందుకే బిగుతుగా ఉండే బూట్లు ధరించకుండా ఉండండి. దుస్తులు, బూట్లు కాకుండా విమానంలో ప్రయాణించేటప్పుడు ఉపకరణాలు ధరించకుండా ఉండండి. ఇవి విమానాశ్రయ భద్రతలో సమస్యలను కలిగిస్తాయి. అలాగే విమాన ప్రయాణంలో కూడా తప్పిపోవచ్చు. విమానంలో ప్రయాణించేటప్పుడు సహజ బట్టతో తయారు చేసిన దుస్తులను ధరించండి. కాటన్, మెరినో ఉన్ని లేదా మోడల్ వంటివి. ఈ దుస్తులు చర్మానికి మంచివి, సౌకర్యవంతంగా ఉంటాయి. దీనితో పాటు విమానంలో ప్రయాణించేటప్పుడు పూర్తి దుస్తులు ధరించండి. ఇది మీ చర్మాన్ని వేడి వస్తువుల నుండి లేదా ఏదైనా అధిక ఉష్ణోగ్రత, స్థాయి నుండి సురక్షితంగా ఉంచుతుంది. అలాగే, లేయర్‌లలో ఉన్న బట్టలు తేలికపాటి లోపలి దుస్తులు, ఆపై వెచ్చని పొర, పైన తేలికపాటి జాకెట్ లేదా స్వెటర్ ధరించండి. దీనితో, ఉష్ణోగ్రత మారినప్పుడు మీరు సులభంగా మిమ్మల్ని మీరు సర్దుబాటు చేసుకోవచ్చు. మహిళలు ముఖ్యంగా విమాన ప్రయాణంలో స్కార్ఫ్ లేదా శాలువా తీసుకెళ్లాలి. మీరు దానిని దుప్పటిగా లేదా ప్రైవసీ కోసం ఉపయోగించవచ్చు.

ఇవన్నీ కాకుండా కంప్రెషన్ సాక్స్ ధరించండి. మీ విమాన ప్రయాణం 3-4 గంటల కంటే ఎక్కువ ఉంటే లేదా మీకు ఏదైనా రక్త ప్రసరణ సమస్య ఉంటే ఈ సాక్స్, స్లిప్-ఆన్ షూస్ లేదా స్నీకర్స్ ధరించడం ఉత్తమం. ఇవి పాదాల వాపు, రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మీరు తేలికైన, సౌకర్యవంతమైన, పొరలుగా ఉన్న దుస్తులు ధరిస్తే ప్రయాణంలో మీరు మంచి అనుభూతి చెందడమే కాకుండా అత్యవసర పరిస్థితుల్లో కూడా మీరు సురక్షితంగా ఉంటారని నిపుణులు విశ్వసిస్తున్నారు.



## మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు

అంతర్జాతీయంగా పసిడికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది.. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కోసారి పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతూ వస్తుంటాయి.. అయితే.. ఇటీవల కాలంలో బంగారం, వెండి ధరలు ఆల్‌టైమ్ రికార్డు స్థాయికి చేరుకున్న విషయం తెలిసిందే.. ఆ తర్వాత స్వల్పంగా తగ్గినప్పటికీ.. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులతో మళ్లీ ధరలు పెరుగుతున్నాయి.. తాజాగా.. బంగారం ధర పెరగగా.. వెండి ధర స్వల్పంగా తగ్గింది.

జులై 18 2025 శుక్రవారం ఉదయం 6 గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.99,340 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.91,060 గా ఉంది. పది గ్రాముల బంగారంపై రూ.10 మేర ధర పెరిగింది. వెండి ధర రూ.100 తగ్గి రూ.1,13,900 లుగా ఉంది. అయితే, ప్రాంతాల వారిగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,340 ఉండగా..

22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.91,060 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,23,900 గా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.99,340, 22 క్యారెట్ల ధర రూ.91,060లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,23,900 లుగా ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,490, 22 క్యారెట్ల ధర రూ.91,140 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,13,900 లుగా ఉంది.ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,340, 22 క్యారెట్ల ధర రూ.91,060 ఉంది. వెండి ధర కిలో రూ.1,13,900 గా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.99,340 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.91,060 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,23,900 లుగా ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.99,340, 22 క్యారెట్ల ధర రూ.91,060 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,13,900 లుగా ఉంది.

## ఆర్బీఐ ఎఫెక్ట్, ఒక్క రోజులో 3.5 లక్షల కోట్లకు పైగా లాభం




ఇవాళ భారత స్టాక్ మార్కెట్లు బ్లాక్‌బస్టర్ ఫ్రైడేని చవిచూశాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటు తగ్గింపుతో నిఫ్టీ 25,000 మార్క్ దాటింది. బ్యాంక్ నిఫ్టీ అయితే, ఏకంగా రికార్డు గరిష్ట స్థాయికి చేరుకుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఊహించిన దానికంటే ఎక్కువ రెపో రేటు తగ్గింపుతో పాటు నగదు నిల్వ నిష్పత్తి (CRR) Cash Reserve Ratio తగ్గింపుతో ఇవాళ (జూన్ 6)న భారత బెంచ్‌మార్క్ సూచీలు మూడవ సెషన్‌లోనూ లాభాలు మూటగట్టుకున్నాయి. ఇక, నిఫ్టీ మూడు వారాల్లో ఉత్తమ ట్రేడ్ డే ను నమోదు చేసింది. శుక్రవారం వారాంతంలో మార్కెట్లు ముగిసే సమయానికి సెన్సెక్స్ 746.95 పాయింట్లు లేదా 0.92 శాతం పెరిగి 82,188.99 వద్ద ఉంది. నిఫ్టీ 252.15 పాయింట్లు లేదా 1.02 శాతం పెరిగి 25,003.05 వద్ద ఉంది. ఇక, నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.2 శాతం పెరగగా, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.8 శాతం పెరిగాయి. ఇక, బిఎస్ఇ-లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ నిన్నటి రూ. 447.5 లక్షల కోట్ల నుండి రూ.451 లక్షల కోట్లకు పెరగడంతో పెట్టుబడిదారుల సంపద ఒక్కరోజులో రూ. 3.5 లక్షల కోట్లకు పైగా పెరిగింది. ఆర్‌బిఐ రెపో రేటును తగ్గించాలనే నిర్ణయం EMIలను తగ్గిస్తుందని అంచనా వేయడం, హెూం లోన్స్ ఇచ్చే బ్యాంకు షేర్లకు ఊతం వచ్చింది. దీంతో బ్యాంకింగ్ స్టాక్స్ తోపాటు రియాల్టీ ఇండెక్స్ 4 శాతం పెరిగింది. దీంతోపాటు, బంగారు రుణాలకు సంబంధించి లోన్-టు-వాల్యూ నిష్పత్తి పరిమితిని 85%కి పెంచుతామని ఆర్‌బిఐ చెప్పడంతో గోల్డ్ ఫైనాన్సింగ్ కంపెనీల షేర్లు 5 నుంచి 7 శాతం వరకూ పెరిగాయి. ఆర్బీఐ తాజా నిర్ణయం.. బ్యాంకింగ్ వ్యవస్థలోకి రూ.2.5 లక్షల కోట్ల లిక్విడిటీని ఇంజెక్ట్ చేయడానికి దోహదపడింది. ఆర్బీఐ.. CRRని దశలవారీగా 100 బేసిస్ పాయింట్లు తగ్గించి 3%కి తీసుకురావడంతో ఇది సాధ్యమైంది. తద్వారా బ్యాంకుల దగ్గర నగదు నిల్వలు పెరిగి మరిన్ని రుణాలిచ్చేందుకు వీలవుతుంది. ఫలితంగా మార్కెట్లోకి మనీ మరింతగా వస్తుంది. ఇలా ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ ఆర్బీఐ 9.5లక్షల కోట్ల డబ్బును వ్యవస్థలోకి తీసుకువచ్చింది. ఆర్బీఐ తాజా నిర్ణయాలతో నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ 1.5 శాతం పెరిగి కొత్త రికార్డు గరిష్ట స్థాయి 56,695కి చేరుకుంది. ఆటో, మెటల్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ప్రైవేట్ బ్యాంక్ ఇండెక్స్‌లు ఒక్కొక్కటి 1 శాతానికి పైగా పెరిగాయి. మరోవైపు, మీడియా ఇండెక్స్ 1 శాతం తగ్గింది. నిఫ్టీలో అత్యధికంగా లాభపడిన వాటిలో శ్రీరామ్ ఫైనాన్స్, బజాజ్ ఫైనాన్స్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, యాక్సిస్ బ్యాంక్, మారుతి సుజుకి ఉన్నాయి. అయితే హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, భారత్ ఎలక్ట్రానిక్స్, టాటా స్టీల్, భారతి ఎయిర్‌టెల్, సన్ ఫార్మా నష్టపోయిన వాటిలో ఉన్నాయి.

## బెంట్లే సిస్టమ్స్ అత్యాధునిక సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రదర్శన



ప్రముఖ ఇంజనీరింగ్ టెక్ దిగ్గజం బెంట్లే సిస్టమ్స్ గురువారం హైదరాబాద్‌లో తమ అత్యాధునిక సాఫ్ట్‌వేర్ సొల్యూషన్‌లను ప్రదర్శించింది. ఇవి భారతదేశంలో మెట్రో, నీటి సరఫరా, విద్యుత్ రవాణా, ఎయిర్‌పోర్ట్ విస్తరణ, 3డి సిటీ మ్యాపింగ్ వంటి బహుళ రంగాల్లో విస్తృతంగా ఉపయోగించబడుతున్నాయని బ్రెంట్లే సిస్టమ్స్ సౌత్ ఏసియా రీజినల్ ఎగ్జిక్యూటివ్ కమలకన్నన్ తిరువది తెలిపారు. నగరంలో ఏర్పాటు చేసిన బెంట్లే ఇన్నోవేషన్ డేలో పాల్గొన్న కమలకన్నన్ అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తమ సాఫ్ట్‌వేర్ జల్ జీవన్ మిషన్, అమృత్ ప్రాజెక్ట్, నాగ్‌పూర్‌లో నీటి లీకేజీ తగ్గింపు వంటి కీలక ప్రాజెక్టులలో డిజిటల్ ట్విన్ టెక్నాలజీ ద్వారా ప్రణాళిక, డిజైన్, నిర్మాణం, నిర్వహణ దశలను సమర్థవంతంగా నిర్వహిస్తోన్నామన్నారు. నాగ్‌పూర్‌లో నీటి లీకేజీ తగ్గింపు వంటి ప్రాజెక్టులలో డిజిటల్ ట్విన్ టెక్నాలజీ ద్వారా ప్రణాళిక, డిజైన్, నిర్మాణం, నిర్వహణ దశలను సమర్థవంతంగా నిర్వహిస్తోన్నామన్నారు. విద్యుత్ రంగంలో ట్రాన్స్‌మిషన్ టవర్‌ల డిజైన్, నిర్వహణ, 3డి మోడలింగ్‌లో బెంట్లే సాఫ్ట్‌వేర్ ఉపయోగపడుతోందన్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా తగ్గనున్నాయా?




పెట్రోల్, డీజిల్ ధరలు త్వరలో తగ్గే అవకాశం ఉందని పెట్రోలియం మంత్రి హార్దీప్ సింగ్ పూరి సూచించారు. ముడి చమురు ధరలు రాబోయే రెండు, మూడు నెలలు ప్రస్తుత స్థాయిలోనే ఉంటే, భారతదేశం పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించే అవకాశం ఉందని ఆయన గురువారం అన్నారు. భారతదేశం వివిధ దేశాల నుండి ముడి చమురును దిగుమతి చేసుకోవడానికి ప్రయత్నిస్తోందని ఆయన పేర్కొన్నారు. మన దగ్గర తగినంత చమురు ఉంది. ఇంధన భద్రత కోసం, భారతదేశం గతంలో కంటే ఎక్కువ దేశాల నుండి చమురు కొనుగోలు చేసే విధానంపై పనిచేస్తోందని అన్నారు. ఇదిలా ఉండగా, భారతదేశం తన ముడి చమురు దిగుమతి నెట్‌వర్క్‌ను గతంలో కంటే విస్తరించిందని పూరి అన్నారు. భారతదేశం ఇప్పుడు 27 దేశాల నుండి కాకుండా 40 దేశాల నుండి చమురును దిగుమతి చేసుకుంటోంది. చమురు మార్కెట్ వృద్ధిలో 16% భారతదేశం నుండే వచ్చిందని, కొన్ని నివేదికలు ఇది 25% వరకు పెరగవచ్చని చెబుతున్నాయి. రష్యా నుండి చమురు కొనుగోలు చేసే దేశాలపై ద్వితీయ ఆంక్షలు విధించే అమెరికా బెదిరింపుపై పూరి మాట్లాడుతూ, ప్రపంచంలోని మొత్తం చమురు ఉత్పత్తిలో రష్యా 10% వాటాను కలిగి ఉందని అన్నారు. రష్యా లేకపోతే చమురు ధర బ్యారెల్‌కు $130 వరకు పెరిగేదని డేటా చూపిస్తుందన్నారు. టర్కీ, చైనా, బ్రెజిల్, యూరోపియన్ యూనియన్ కూడా రష్యా నుండి చమురు, గ్యాస్‌ను కొనుగోలు చేశాయన్నారు. గత వారం రష్యా నుండి ముడి చమురు కొనుగోలును కొనసాగించడం వల్ల ప్రపంచ ఇంధన ధరలు స్థిరంగా ఉండవచ్చని, లేకుంటే రష్యా నుండి చమురు దిగుమతులను నిలిపివేసి ఉంటే ముడి చమురు ధర బ్యారెల్‌కు $120-130కి చేరుకునేదని మంత్రి అన్నారు.

# జాతీయం – అంతర్జాతీయం




## కాంగ్రెస్‌కు 50కు పైగా సీట్లు!

పాట్నా : బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్, ఆర్జేడీ మధ్య సీట్ల విషయంలో చర్చలు ముగింపు దశకు వచ్చినట్టు తెలుస్తోంది. కాంగ్రెస్‌కు 50కు పైగా సీట్లు ఇవ్వడానికి ఆర్జేడీ సుముఖంగా ఉన్నట్లు సమాచారం. 2020 ఎన్నికలు మాదిరిగానే ఈసారి కూడా 70 సీట్లు ఇవ్వాలని కాంగ్రెస్ కోరినా ఆర్జేడీ మాత్రం అందుకు అంగీకరించలేదని, 50 పైగా సీట్లు ఇవ్వడానికి ఒప్పుకుందని సంబంధిత వ్యక్తులు చెప్పారు. బీహార్‌లో మహాగట్‌బంధన్ పేరుతో ఆర్జేడీ, కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ(ఎంఎల్), సీపీఐ 2020 ఎన్నికల్లో పోటీ చేశాయి. రాష్ట్రంలో మొత్తంగా 243 అసెంబ్లీ స్థానాలు ఉండగా, ఆర్జేడీ 144 స్థానాలు, కాంగ్రెస్ 70, సీపీఐ(ఎం) నాలుగు, సీపీఐ ఆరు, సీపీఐ (ఎంఎల్) 19 స్థానాల్లోనూ పోటీ చేశాయి. ఈ ఏడాది కాంగ్రెస్‌తో చర్చలు గురించి ఆర్జేడీ సీనియర్ నాయకులు ఒకరు మాట్లాడుతూ సానుకూల వాతావరణంలో ఈ చర్చలు జరుగుతున్నట్టు చెప్పారు. త్వరలో చర్చలు ముగుస్తాయని చెప్పారు

## నాటో హెచ్చరికలను కొట్టిపారేసిన భారత్



న్యూఢిల్లీ : రష్యాతో వాణిజ్యం ముఖ్యంగా గ్యాస్, చమురు రంగాల్లో వ్యాపారం చేసే దేశాలపై వంద శాతమూ సుంకాలు విధిస్తామంటూ నాటో చీఫ్ మార్క్ రూటె చేసిన బెదిరింపులను భారత్ గురువారం కొట్టిపారేసింది. ద్వంద్వ ప్రమాణాలు అనుసరించవద్దంటూ పశ్చిమ దేశాలను హెచ్చరించింది. రూటె వ్యాఖ్యలపై విదేశాంగ శాఖ ప్రతినిధి రణీధ్ జైస్వాల్ స్పందిస్తూ, దేశ ఇంధన అవసరాలు తీర్చడం అన్నింటికన్నా అత్యధిక ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. మార్కెట్లలో తమకు అందుబాటులో వున్నదేమిటి, అప్పటి అంతర్జాతీయ పరిస్థితులు ఏమిటీ ఇవన్నీ తమ నిర్ణయాలకు కారణాలుగా వుంటాయని పేర్కొన్నారు. ఎవరూ ద్వంద్వ ప్రమాణాలు అనుసరించినా భారత్ సహించబోదని హెచ్చరించారు. కేంద్ర మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ కూడా గురువారం దీనిపై స్పందించారు. రష్యన్ ఉత్పత్తులపై సెకండరీ ఆంక్షలు విధిస్తే భారత్ వాటిని కచ్చితంగా ఎదుర్కొనాల్సిన రీతిలో ఎదుర్కొంటుందని చెప్పారు. 25నుండి 40దేశాల వరకు ఏ దేశ చమురునైనా భారత్ కొనుగోలు చేస్తుంది. ఒకవేళ ఏదైనా జరిగితే, తాము ఎదుర్కొనగలమని వ్యాఖ్యానించారు.

## దేశ వ్యవస్థలో ఎలాంటి జోక్యాన్నీ సహించం

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌నకు బ్రెజిల్ ప్రెసిడెంట్ లూలా డ సిల్వా గట్టి షాక్‌లే ఇస్తున్నారు. ప్రపంచదేశాలపై టారిఫ్ యుద్ధాన్ని కొనసాగిస్తున్న డోనాల్డ్ ట్రంప్.. బ్రెజిల్ పైనా భారీ సుంకాలు విధిస్తామన్నారు. బ్రెజిల్ మాజీ అధ్యక్షుడిపై జరుగుతున్న విచారణకు ముగింపు పలకాలన్న డిమాండ్‌తో ట్రంప్ ఈ బెదిరింపులకు దిగారు. బ్రెజిల్ న్యాయవ్యవస్థలో పరోక్ష జోక్యానికి ట్రంప్ ప్రయత్నించారు. అయితే బ్రెజిల్‌లోని ప్రగతిశీల ప్రభుత్వం మాత్రం ట్రంప్ బెదిరింపులకు తలొగ్గటం లేదు. టారిఫ్‌లు విధించినా, తమ దేశ వ్యవస్థలలో జోక్యం చేసుకునే ప్రయత్నం చేసినా అందుకు తగిన పరిణామాలుంటాయని హెచ్చరించింది. పరస్పర సుంకాలకు వెనుకాడబోమని స్పష్టం చేసింది. అమెరికా కొనసాగిస్తున్న టారిఫ్ వార్‌కు తాము తలొగ్గేది లేదని బ్రెజిల్ స్పష్టం చేస్తున్నది. బ్రెజిలియన్ గూడ్స్‌పై 50 శాతం సుంకం విధిస్తామంటూ డోనాల్డ్ ట్రంప్ ప్రకటనలు చేసిన విషయం విదితమే. బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారో ఎదుర్కొంటున్న విచారణకు ముగింపు పలకాలంటూ ట్రంప్ ఈ టారిఫ్ బెదిరింపులకు దిగుతున్నారు. దీనికి సంబంధించి ఈనెల 7న బ్రెజిల్ ప్రభుత్వానికి లేఖను కూడా రాశారు. ట్రంప్ బెదిరింపులకు లూలా డ సిల్వా వెంటనే గట్టి సందేశాలే పంపారు. ఈ లేఖ బ్రెజిల్‌ను అవమానించటమేనని చెప్పారు. ఆయన మొత్తం ప్రపంచంతో ఈ విధంగానే వ్యవహరించాలని చూస్తున్నారని అన్నారు. బ్రెజిల్ నిర్ణయాలు, దాని న్యాయవ్యవస్థ సార్వభౌమాధికారాన్ని కలిగి ఉంటాయని లూలా నొక్కి చెప్పారు. ఈ విషయంలో అవి ఎలాంటి జోక్యాన్నైనా తిరస్కరిస్తాయని స్పష్టం చేశారు. ఒకవేళ ఆయన (ట్రంప్) మాపై 50 శాతం సుంకాన్ని విధిస్తే.. తాము కూడా ఆయనపై 50 శాతం టారిఫ్‌ను విధిస్తామని హెచ్చరించారు. ద్రవ్యలోటు విషయంలో యూఎస్ ఇచ్చిన సమాచారం అవాస్తవమన్నారు. "బ్రెజిల్ ఉత్పత్తులు అమ్మకమవుతోన్న ప్రధాన దేశంగా ప్రస్తుతం అమెరికా లేదు. మా నుంచి కొనుగోలు చేసేదాని కంటే.. ఆ దేశం బ్రెజిల్‌కు అమ్ముతున్నదే ఎక్కువగా ఉన్నది. దీనర్థం ఈ ట్రేడ్ వార్ ద్వారా ఎక్కువగా నష్టపోయే ప్రమాదం యూఎస్‌కే ఉన్నది" అని ఆయన వివరించారు. టారిఫ్ బెదిరింపులతో బ్రెజిల్ తన వద్దకు చర్చలకు వస్తుందనుకున్న ట్రంప్‌నకు ఎదురుదెబ్బ తగిలిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ట్రంప్ యంత్రాంగంతో చర్చలు జరపటానికి లూలా సిద్ధపడకపోవటాన్ని వారు గుర్తు చేస్తున్నారు. "మాకు అనేక ఆప్షన్‌లు ఉన్నాయి. మేము అంతర్జాతీయ వాణిజ్య సంస్థ(డబ్ల్యూటీఓ) వద్దకు వెళ్లి, అంతర్జాతీయ దర్యాప్తును ప్రారంభించొచ్చు. వైట్ హౌజ్ నుంచి వివరణలు కోరవచ్చు.

## బలూచ్ ఆర్మీ భారీ ఎటాక్.. 21 మంది పాక్ జవాన్లు మృతి

పాకిస్తాన్ ఆర్మీకి బలూచ్ లిబరేషన్ ఆర్మీ అనూహ్య దాడులకు పాల్పడుతూ పాక్ సైన్యానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఈ నేపథ్యంలో కలాట్, క్వెట్టాలో జరిగిన రెండు వేర్వేరు ఆపరేషన్లలో 29 మంది పాకిస్తానీ భద్రతా దళాలను హతమార్చినట్లు బలూచ్ లిబరేషన్ ఆర్మీ పేర్కొంది. పాకిస్తాన్ సైన్యానికి వ్యతిరేకంగా ఈ యుద్ధాన్ని కొనసాగిస్తామని బీఎల్ఏ తెలిపింది. బలూచిస్తాన్ కు స్వాతంత్ర్యం వచ్చే వరకు పాక్ సైన్యం తగిన మూల్యం చెల్లించుకుంటుందని తెలిపారు. బలూచ్ లిబరేషన్ ఆర్మీ ఒక ప్రకటన విడుదల చేస్తూ, క్వెట్టాలోని బీఎల్ఏ ప్రత్యేక విభాగం ఫతా స్క్వాడ్ పాకిస్తాన్ సైనిక సిబ్బంది ప్రయాణిస్తున్న బస్సును లక్ష్యంగా చేసుకుని ఐఈడీ దాడి చేసిందని తెలిపింది. బలూచ్ లిబరేషన్ ఆర్మీ తన నిఘా విభాగం ZIRAB నుంచి నిఘా సమాచారం అందుకున్న తర్వాత ఈ దాడి చేసింది. పాకిస్తాన్ సైనికులతో వెళ్తున్న బస్సును జిరాబ్ నిరంతరం పర్యవేక్షిస్తూనే ఉంది. ఈ బస్సు కరాచీ నుంచి క్వెట్టాకు పాకిస్తాన్ సైనికులతో వెళుతోంది. ఈ దాడిలో 27 మంది పాకిస్తాన్ సైనికులు అక్కడికక్కడే మరణించగా, చాలా మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ బస్సులో ఖవ్వాలి గాయకులు కూడా ఉన్నారు.



## జెరిమి కార్బిన్ నేతృత్వంలో బ్రిటన్‌లో కొత్త పార్టీ !

లేబర్ పార్టీ మాజీ నేత, స్వతంత్ర వామపక్ష పార్లమెంట్ సభ్యుడు జెరిమి కార్బిన్ కొత్త రాజకీయ పార్టీని పెడుతున్నారు. దేశంలోని ప్రధాన రాజకీయ పార్టీలకు ఇది నిజమైన ప్రత్యామ్నాయంగా వుంటుందని ఆయన పేర్కొన్నారు. లేబర్ పార్టీలో కొన్ని రోజుల కిందటి వరకు అత్యంత పిన్న వయస్కురాలైన జురా సుల్తానా కూడా ఈ కొత్త పార్టీ నిర్మాణంలో చేతులు కలుపుతున్నారు. పాలక పార్టీ నుండి జులై 3నే ఆమె బయటకు వచ్చారు. ఇప్పటివరకు ఈ కొత్త పార్టీకి పేరు పెట్టలేదు. కానీ రాజకీయ పరిశీలకులు మాత్రం అప్పుడేదీనిపై విశ్లేషణలు జరుపుతున్నారు. కార్బిన్ నేతృత్వంలోని ఈ పార్టీకి 18శాతం మంది బ్రిటన్లు ఓటు వేసే అవకాశం వుందని యువ్‌గవ్ గత వారం అంచనా వేసింది. దేశవ్యాప్తంగా 10శాతం ఓట్లను ఆకర్షించే అవకాశం వుందని మరికొన్ని సంస్థలు విశ్లేషించాయి. కొత్తగా ఏర్పాటు చేసే ఈ వామపక్ష భావజాల పార్టీ బ్రిటన్‌లో మనగలిగే పరిస్థితులు వున్నాయా లేదా అన్నది ఇప్పుడు పరిశీలించాల్సిన అంశంగా వుంది. దశాబ్దాల తరబడిదేశంలో ప్రధానంగా రెండు పార్టీల వ్యవస్థే నెలకొని వున్న తరుణంలో కొత్తగా మూడో పార్టీ రావడం ఎంతమేరకు ఉపకరిస్తుందన్నది తెలియడం లేదు. గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న సుదీర్ఘ యుద్ధం కొత్త పార్టీకి ముఖ్య అంశంగా మారినట్లు కనిపిస్తోంది. కార్బిన్, సుల్తానాలు ఇజ్రాయిల్ విధానాలను తీవ్రంగా విమర్శిస్తున్నారు. తమ పార్టీ శాంతియుత విదేశాంగ విధానాన్నే అవలంబిస్తుందని కార్బిన్ చెప్పారు.

## బంగ్లాదేశ్‌లో మరోసారి ఘర్షణలు



బంగ్లాదేశ్‌లో మరోసారి ఘర్షణ చెలరేగింది. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా మద్దతుదారులకు, భద్రతాదళాలకు మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘటనలో నలుగురు మరణించగా, పలువురు గాయపడ్డారని స్థానిక మీడియా తెలిపింది. ఉద్రిక్తతలు తీవ్రమవడంతో హసీనా నివాసం, అవామీ లీగ్ పార్టీకి బలమైన కోటగా ఉన్న గోపాల్‌గంజ్ జిల్లాలో భద్రతా దళాలు కర్ఫ్యూ విధించాయి. వివరాల ప్రకారం.. గతేడాది ఆగస్టులో హసీనాకు వ్యతిరేకంగా తిరుగుబాటుకు నేతృత్వం వహించిన విద్యార్థులు ఏర్పాటు చేసిన నూతన రాజకీయ పార్టీ నేషనల్ సిటిజన్ (ఎన్‌సి) తిరుగుబాటు జ్ఞాపకార్థం బుధవారం ర్యాలీకి పిలుపునిచ్చింది. ఈర్యాలీ గోపాల్ గంజ్ జిల్లాకు చేరుకోగానే ఎన్‌సి కార్యకర్తల వాహనాలపై సాయుధులైన హసీనా మద్దతుదారులు దాడికి దిగారు. కార్యకర్తలను తీసుకువెళుతున్న సుమారు 20 వాహనాలపై కర్రలతో దాడి చేయడంతో పాటు వాటికి నిప్పటించారు. దీంతో వారు స్థానిక పోలీస్ చీఫ్ కార్యాలయంలో తలదాచుకున్నారు. అదే సమయంలో హసీనా మద్దతుదారులపై భద్రతాదళాలు విరుచుకుపడ్డాయి. ఈ ఘర్షణలో సుమారు నలుగురు మరణించినట్లు బంగ్లాదేశ్‌లోని పత్రిక డైలీ స్టార్ నివేదించింది. దాడికి పాల్పడిన హసీనా మద్దతుదారులను విడిచిపెట్టబోమని మొహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించింది.

గోపాల్‌గంజ్‌లో జరిగిన హింసను "పూర్తిగా సమర్థించలేనిది" అని అభివర్ణించింది. దాడికి కారణమైన వారిని అరెస్ట్ చేయాలని విద్యార్థి నేత నహీద్ ఇస్లాం అధికారులకు 24 గంటల అల్టిమేటం ఇచ్చాడు. హింసను నిరసిస్తూ ఫరీదాపూర్‌లో గురువారం ర్యాలీ చేపట్టనున్నట్లు ప్రకటించారు. మాజీ ప్రధాని హసీనా రాజీనామా అనంతరం దేశంలో శాంతి భద్రతలను తీసుకువస్తామని యూనస్ ప్రభుత్వం ప్రకటించినప్పటికి.. పరిస్థితులు అదుపులోకి రాలేదని విమర్శకులు హెచ్చరిస్తున్నారు. పరిస్థితి మెరుగుపడకపోతే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## మొదటి రోజే 30 కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు

రాయ్‌పూర్ : అసెంబ్లీ సమావేశాల మొదటి రోజునే ఛత్తీస్‌గఢ్ స్పీకర్ 30మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు వేశారు. అసెంబ్లీ ప్రతిపక్ష నేత చరణ్‌దాస్ మహంత్, మాజీ సిఎం భూపేశ్ బఘేల్ సహా 30మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఒకరోజు పాటు సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ రమణ్‌సింగ్ గురువారం ప్రకటించారు. వారిని సభ నుండి బయటకు వెళ్లాలని ఆదేశించారు. ఛత్తీస్‌గఢ్ వర్షాకాల సమావేశాలు జులై 17 నుండి ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం డైఅమ్మోనియం ఫాస్ఫేట్ (డిఎపి) ఎరువులను తగినంతగా సరఫరా చేయడంలో విఫలమయ్యారని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆందోళన చేపట్టారు. చర్చ సమయంలో స్పీకర్ సభను రెండు సార్లు వాయిదా వేశారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఈ అంశాన్ని లేవనెత్తుతూ .. కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యే ఉమేష్ పటేల్ రాష్ట్రంలో డిఎపి డిమాండ్, సరఫరా గురించి ప్రశ్నించారు. ఎరువుల కొరత ఉందా అని అడిగారు. ఈ ప్రశ్నకు రాష్ట్రవ్యవసాయ శాఖ మంత్రి రాంవిచార్ నేతమ్ సమాధానమిస్తూ.. 2025 ఖరీఫ్




పంట సీజన్‌లో కేంద్రం రాష్ట్రం కోసం 3,10,000 మెట్రిక్ టన్నుల డిఎపిని కేటాయించిందని అన్నారు. కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ ఏప్రిల్ నుండి జూన్ వరకు 2,19,100 మెట్రిక్ టన్నుల సరఫరా చేయాలని ప్రణాళికను జారీ చేసిందని, దీనికి వ్యతిరేకంగా జూన్ 30 వరకు 1,08,155 టన్నుల సరఫరా జరిగిందని అన్నారు. గత సీజన్ (2024-25 రబీ)పొదుపు స్టాక్ 40,746 మెట్రిక్ టన్నులతో సహా మొత్తం 1,48,900 మెట్రిక్ టన్నులు నిల్వ చేయబడిందని అన్నారు. దీంతో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో జూన్ 30 వరకు జారీ చేసిన సరఫరా ప్రణాళికకు వ్యతిరేకంగా డిఎపి సరఫరాలో కొరత ఏర్పడిందని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని రైతుల కోసం ప్రత్యామ్నాయ ఫాస్ఫేటిక్ ఎరువులను నిల్వ చేస్తున్నామని, వారిని వినియోగించాలని ప్రోత్సహిస్తున్నామని మంత్రి తెలిపారు. అయితే మొత్తం డిమాండ్‌లో ఇప్పటివరకు 50శాతం కూడా సరఫరా కాలేదని పటేల్ మండపడ్డారు.

## తుదిదశకు భారత్‌తో వాణిజ్య ఒప్పందం

భారత్‌తో అమెరికా వాణిజ్య ఒప్పందం తుదిదశకు చేరుకుందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించారు. ఒక్క లేఖ పంపితే ఇండియాతో డీల్ కుదిరినట్టేనని స్పషం చేశారు. బుధవారం బహ్రెయిన్ క్రౌన్ ప్రిన్స్ సల్మాన్ బిన్ హమద్ బిన్ ఇసా అల్ ఖలీఫాతో ద్వైపాక్షిక సమావేశం సందర్భంగా ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. భారత్‌తో ట్రేడ్ డీల్ గురించి తెలిపారు. ఆగస్టు1 నుంచి తాము విధించే టారిఫ్‌లు అమల్లోకి రానున్నాయి. ఆ రోజు తమకు ఎంతో కీలకమైనదనీ, అలాగే తమ దేశానికి చాలా సంపద రానున్నట్టు ట్రంప్ పేర్కొన్నారు. "ఇప్పటి వరకు అనేక దేశాలతో వాణిజ్య ఒప్పందాలు చేసుకున్నాం. 100 బిలియన్ డాలర్లకుపైగా సేకరించాం. మంగళవారం కూడా మరో దేశంతో ఒప్పందం కుదిరింది. ఇప్పుడు భారత్‌తో మరో డీల్ ఓకే కానుంది. ఆగస్టు 1న అమెరికా ఖజానాకు పెద్ద మొత్తంలో డబ్బులొచ్చే రోజవుతుంది. ఇప్పటి వరకు స్టీల్, ఆటోమొబైల్ తప్ప టారిఫ్‌లు పెద్దగా అమల్లోకి రాలేదు. కానీ ఆ రోజుతో భారీ మార్పులు ఉండ నున్నాయి"అని ట్రంప్ వెల్లడించారు. భారత్ మార్కెట్‌లోకి అమెరి కాకు పూర్తి ప్రవేశం కల్పించేలా రెండు దేశాల మధ్య చర్చలు జరుగుతు న్నాయని ట్రంప్ తెలిపారు. 'ఇప్పటివరకు మా ఉత్పత్తులకు భారత్ సహా పలు దేశాల్లో ప్రవేశం లేదు. ఇప్పుడు టారిఫ్‌ల కారణంగా ఆయా దేశాలు ప్రవేశం కల్పిస్తున్నాయి. భారత్‌తో డీల్ చివరి దశలో ఉంది. ఒక లెటర్ పంపితే అది ఉత్తమ డీల్ కానుంది. ఆ లేఖలో 30శాతం, 35శాతం, 25శాతం, 20శాతం టారిఫ్‌లు చెల్లించాలని చెబుతాం' అని అమెరికా అధ్యక్షుడు వెల్లడించారు.

## తూర్పు ఇరాఖ్ షాపింగ్ సెంటర్‌లో అగ్నిప్రమాదం




తూర్పు ఇరాక్‌లో కొత్తగా తెరిచిన షాపింగ్ సెంటర్‌లో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుందని, పిల్లలు సహా 60కిపైగా జనులు ప్రాణాలు కోల్పోయారని ఇరాఖీ అధికారులు గురువారం తెలిపారు. మంటల్లో చిక్కుకుపోయిన 45 మందికిపైగా జనులను సివిల్ డిఫెన్స్ బృందాలు రక్షించాయని సమాచారం. సామాజిక మాధ్యమంలో వచ్చిన దృశ్యాలు షాపింగ్ సెంటర్‌లో చాలా భాగం మంటల్లో చిక్కుకున్నట్లు కనిపించింది. వారం క్రితం మాత్రమే తెరిచిన ఐదు అంతస్తుల షాఫింగ్ సెంటర్ అయిన కార్నిచ్ హైపర్ మార్కెట్ మాల్ పూర్తిగా మంటల్లో చిక్కుకున్నట్లు స్థానిక మీడియాలో ఫోటోలు, వీడియోలు వచ్చాయి. షాపింగ్ సెంటర్ అగ్నిప్రమాదంలో 61 మంది మరణించారని, వారిలో ఎక్కువ మంది ఊపిరాడక మరణించారని ఇరాక్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో తెలిపింది. చనిపోయిన వారిలో 14 కాలిపోయిన మృతదేహాలు ఉన్నాయని, వాటిని ఇంకా గుర్తించలేదని తెలిపింది. ఇదిలావుండగా మూడు రోజులపాటు సంతాప దినాలు ప్రకటించినట్లు ప్రాంతీయ గవర్నర్ ముహమ్మద్ అల్-మయ్యాహ్ ఓ ప్రకటనలో తెలిపారు. అగ్ని ప్రమాదానికి గల కారణం దర్యాప్తులో ఉందని, భవన యజమాని, షాపింగ్ సెంటర్ యజమానిపై చట్టపరమైన కేసులు నమోదుచేశామని కూడా ఆయన తెలిపారు. అయితే ఆరోపణలు ఏమిటన్నది మాత్రం ఆయన వివరించలేదు.

## రాబర్ట్ వాద్రాపై ఈడీ ఛార్జిషీట్

న్యూఢిల్లీ : గురుగ్రామ్‌లో 2008లో జరిగిన ఒక భూ ఒప్పందానికి సంబంధించిన కేసులో వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీట్ నమోదు చేసింది. ఈ విషయాన్ని ఇడి అధికారులు గురువారం వెల్లడించారు. మనీలాండరింగ్ చట్టం కింద వాద్రాపై అభియోగాలు మోపినట్టు తెలిపారు. ఏప్రిల్‌లో ఈ కేసు విషయంపై వాద్రాను వరసగా మూడు రోజులు పాటు ఈడీ విచారించింది. తరువాత వాద్రాపై ఇదే ఈడీ తొలి ఛార్జిషీట్. గురుగ్రామ్‌లోని షికోపూర్ ప్రాంతంలో ఉన్న 3.53 ఎకరాల భూ ఒప్పందంలో మనీలాండరింగ్ జరిగిందని ఇడి ఆరోపిస్తోంది. రూ. 7.5 కోట్ల విలువైన ఈ భూమిని కొనుగోలు చేసే సమయంలో కాంగ్రెస్ నాయకులు సోనియాగాంధీ అల్లుడైన వాద్రాకు చెందిన రెండు సంస్థల బ్యాంకు ఖాతాల్లో కేవలం రూ 2 లక్షలు మాత్రమే ఉన్నాయని ఈడీ అధికారులు చెప్పారు. వాణిజ్య కార్య కలాపాల కోసం భూమిని అభివృద్ధి చేయడానికి వాద్రా సంస్థ దరఖాస్తు చేసుకోగా, హర్యానా ప్రభుత్వం కేవలం నాలుగు రోజుల్లోనే అనుమతి మంజూరు చేసిందని చెప్పారు.

వాద్రాకు చెందిన స్కై లైట్ హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ (ఎస్‌ఎల్‌హెచ్‌పీఎల్) ప్రభుత్వానికి ఎటువంటి చెల్లింపు చేయకుండానే భూమిని కొనుగోలు చేసిందని, మరో సంస్థ స్కై లైట్ రియాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ (ఎస్‌ఎల్‌ఆర్‌పిఎల్) చెక్కు జారీ చేసినా ఈ చెక్కును నగదుగా మార్చడానికి బ్యాంక్‌కు ప్రభుత్వం ఎప్పుడూ సమర్పించలేదని ఈడీ అధికారులు ఆరోపించారు.

# చక్కని ఆరోగ్యం

## హగ్ చేసే మ్యాజిక్ ఊహించలేరు..!



ఒక్క ప్రేమతో కూడిన హగ్.. మానసిక, శారీరక ఆరోగ్యానికి నిజంగా మెడిసిన్ లా పనిచేస్తుంది. ఇది కేవలం ప్రేమను చూపడం మాత్రమే కాదు.. మన హార్మోన్ లను స్టిమ్యులేట్ చేసి స్ట్రెస్, బీపీ తగ్గించడంలో హెల్ప్ చేస్తుంది. ఒక నార్మల్ హగ్.. ఇది కేవలం ప్రేమను చూపే మార్గం మాత్రమే కాదు.

. బాడీని, మైండ్‌ను హెల్దీగా ఉంచే ఒక పవర్‌ఫుల్ టూల్ కూడా. లవ్‌డ్ వన్‌ని నిమిషాలపాటు హత్తుకున్నప్పుడు.. బాడీలో బోలెడు హార్మోన్లు రిలీజ్ అవుతాయి. వీటి వల్ల మన ఫిజికల్, మెంటల్ హెల్త్ సూపర్ స్ట్రాంగ్‌గా మారుతుంది. ముఖ్యంగా మన లవ్‌డ్ వన్‌ని నిమిషాలపాటు హత్తుకున్నప్పుడు ఈ బెనిఫిట్స్ క్లియర్‌గా కనిపిస్తాయి. మన ప్రియమైన వ్యక్తిని హత్తుకున్నప్పుడు.. బాడీలో వేగస్ నర్వ్ యాక్టివ్ అవుతుంది. దీని ఎఫెక్ట్ తో హార్ట్ బీట్ స్లో అవుతుంది. బాడీ ప్రశాంతంగా మారుతుంది. దీని వల్ల బ్లడ్ ప్రెషర్ స్టేబుల్ గా ఉంటుంది. ఎక్కువ స్ట్రెస్ ఫీల్ అయ్యేవాళ్లకి ఇది ఒక నాచురల్ రిలీఫ్ లా పనిచేస్తుంది. హగ్ చేసుకున్న కొన్ని క్షణాలకే బాడీ ఆక్సిటోసిన్ అనే హార్మోన్‌ను రిలీజ్ చేస్తుంది. ఇది మనలో నమ్మకాన్ని, బంధాన్ని పెంచేలా పనిచేస్తుంది. ఎందుకంటే ప్రేమ, అటాచ్‌మెంట్ డీప్‌గా స్ట్రాంగ్ అవ్వడానికి ఆక్సిటోసిన్ చాలా అవసరం. అందుకే హగ్ తర్వాత మనలో సంతోషం, ప్రశాంతత వెల్లివిరుస్తుంది. హగ్‌తో గుండెల్లో శాంతి కలిగితే.. మన బాడీలోని కార్టిసాల్ అనే స్ట్రెస్ హార్మోన్ లెవెల్ తగ్గుతుంది. కష్టపడి గడిపిన రోజుల్లో.. ఒక చిన్న హగ్ కూడా మనం రిలీఫ్ ఫీల్ అయ్యేలా చేస్తుంది. మైండ్ టెన్షన్‌గా ఉన్నప్పుడు ప్రేమతో లవ్‌డ్ వన్‌ని నిమిషాలపాటు హత్తుకున్నప్పుడు ఎందుకు ప్రశాంతంగా అనిపిస్తుందంటే.. అసలు కారణం ఇదే. మన బాడీలో ఎండోర్ఫిన్స్ అనే హార్మోన్లు రిలీజ్ అవుతాయి.

ఇవి నాచురల్ పెయిన్ కిల్లర్స్ లాగా పనిచేస్తాయి. తలనొప్పి, బాడీ పెయిన్స్ లాంటి చిన్న చిన్న నొప్పులు కూడా హగ్ వల్ల తగ్గిపోతాయి. ఎమోషనల్ గా లో ఫీల్ అయినప్పుడు లేదా ఫిజికల్ గా అనీజీగా ఉన్నప్పుడు ఒక మంచి ఆలింగనం ఎంతో రిలీఫ్ ఇస్తుంది. హగ్ వల్ల బాడీలో వైట్ బ్లడ్ సెల్స్ (తెల్ల రక్తకణాలు) ఉత్పత్తి పెరుగుతుంది. ఇవి బాడీని వ్యాధుల నుంచి కాపాడే సెల్స్. అందుకే ప్రేమగా, అటాచ్‌మెంట్‌తో జీవించేవాళ్లు హెల్దీగా ఉండే ఛాన్స్ ఎక్కువగా ఉంటుంది. ఒక నార్మల్ హగ్ వల్ల కలిగే బెనిఫిట్స్ షాకింగ్‌గా ఉంటాయి. ఇది కేవలం ఒక ఎమోషనల్ రెస్పాన్స్ మాత్రమే కాదు.. ఇది మన హెల్త్‌ను కాపాడే ఒక పవర్‌ఫుల్ టూల్ కూడా. ప్రతిరోజూ మీ పార్ట్‌నర్‌ని ప్రేమగా హత్తుకోండి. మీ బాడీకి, మైండ్‌కి అది ఒక చిన్న మ్యాజికల్ మెడిసిన్ లా పనిచేస్తుంది.



## ఆయుర్వేదం, యునాని, సిద్ధవైద్యం.. వీటి మధ్య తేడాలేంటి?

ఆరోగ్య సంరక్షణలో భారతదేశం శతాబ్దాలుగా గొప్ప సంప్రదాయాన్ని కలిగి ఉంది. ఇక్కడ ఆయుర్వేదం, యునాని, సిద్ధ వంటి మూడు ప్రధాన వైద్య విధానాలు ప్రజలకు సేవలందిస్తున్నాయి. ఈ మూడూ శరీరం, మనస్సు, ఆత్మల సంపూర్ణ ఆరోగ్యంపై దృష్టి సారిస్తాయి. అయితే, వాటి పుట్టుక, సిద్ధాంతాలు, వ్యాధులను నిర్ధారించే పద్ధతులు, చికిత్సా విధానాల్లో కొన్ని కీలకమైన తేడాలు ఉన్నాయి. ఈ వ్యత్యాసాలను అర్థం చేసుకోవడం వల్ల ప్రతి వైద్య విధానం అందించే ప్రత్యేక ప్రయోజనాలను తెలుసుకోవచ్చు. భారతదేశంలో శతాబ్దాలుగా వాడుకలో ఉన్న ఆయుర్వేదం, యునాని, సిద్ధ అనే మూడు సంప్రదాయ వైద్య విధానాలకు వేటికవే ప్రత్యేక సూత్రాలు, చికిత్సా పద్ధతులు, చారిత్రక మూలాలు ఉన్నాయి. ఈ వైద్య పద్ధతులు అన్నీ ఆరోగ్యానికి సంపూర్ణ విధానాన్ని అనుసరించినా, వాటి నిర్ధారణ, చికిత్సా పద్ధతులలో ప్రధానంగా తేడాలు కనిపిస్తాయి. ఆయుర్వేదం: పుట్టుక: ప్రాచీన భారతదేశంలో పుట్టిన అత్యంత పురాతన వైద్య విధానాలలో ఆయుర్వేదం ఒకటి. తత్వశాస్త్రం: వాత, పిత్త, కఫ దోషాల మధ్య సమతుల్యత ఉన్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది అనే సిద్ధాంతంపై ఆయుర్వేదం ఆధారపడి ఉంది. చికిత్స: సాధారణంగా మూలికలతో కూడిన చికిత్సలు, ఆహార నియమాలు, జీవనశైలి మార్పులు, యోగా, ధ్యానం ఆయుర్వేదంలో ఉంటాయి. రోగ నిర్ధారణ: రోగి దోషాల సమతుల్యతను అంచనా వేయడంతో పాటు, నాలుక, పల్స్, మూత్రం, శరీర, మానసిక స్థితిని పరిశీలించి రోగ నిర్ధారణ చేస్తారు. యునాని: పుట్టుక: యునాని వైద్య పద్ధతి ప్రాచీన గ్రీస్‌లో పుట్టింది. తర్వాత పర్షియా, అరేబియా వైద్యులు దీనిని అభివృద్ధి చేశారు. తత్వశాస్త్రం: రక్తం, కఫం, పసుపు పిత్తం, నలుపు పిత్తం అనే నాలుగు శరీర ద్రవాలు సమతుల్యంగా ఉంటేనే ఆరోగ్యం నిలబడుతుంది అనే సిద్ధాంతంపై యునాని వైద్యం ఆధారపడుతుంది. చికిత్స: మూలికలు, ఖనిజాలు, జంతువుల ఉత్పత్తులు యునాని చికిత్సలలో వాడతారు. ఆహార నియమాలు, జీవనశైలి మార్పులకు కూడా ప్రాధాన్యత ఇస్తారు. రోగ నిర్ధారణ: నాడి, మూత్రం, మలం, ఇతర శారీరక పరిశీలనల ద్వారా యునానిలో రోగ నిర్ధారణ చేస్తారు. సిద్ధ: పుట్టుక: సిద్ధ వైద్యం ప్రాచీన తమిళనాడు, భారతదేశంలో సిద్ధర్‌లు అనేవారు దీనిని రూపొందించారు. తత్వశాస్త్రం: పిత్తం, కఫం, వాతం అనే మూడు శరీర ద్రవాలు, భూమి, నీరు, అగ్ని, గాలి, ఆకాశం అనే ఐదు మూలకాల మధ్య సమతుల్యత సిద్ధ వైద్యానికి ఆధారం. చికిత్స: ఖనిజాలు, లోహాలు, మొక్కల ద్వారా సిద్ధ చికిత్సలు అందిస్తారు. ధ్యానం, యోగా, ఆహార సలహాలు కూడా దీనిలో భాగంగా ఉంటాయి. రోగ నిర్ధారణ: సిద్ధ రోగ నిర్ధారణలో ద్రవాలు, మూలకాల సమతుల్యతను, క్లినికల్ పరీక్ష, మూత్రం, పల్స్‌ను పరిగణనలోకి తీసుకుంటారు.

## ఈ టీ తాగితే రక్తపోటు తగ్గి గుండెకి చాలా మంచిదట..!



లెమన్ గ్రాస్ టీ మిమ్మల్ని రిలాక్స్ చేస్తుంది. ఉదయాన్నే లెమన్ గ్రాస్ టీ తీసుకుంటే రోజంతా యాక్టివ్ గా ఉండవచ్చు. ఇది టెన్షన్లను తగ్గించి, మెదడును రిలాక్స్ చేస్తుంది. ఇది తలనొప్పి సమస్యను పరిష్కరిస్తుంది. అలాగే నిద్రలేమిని దూరం చేస్తుంది. దీన్ని రోజూ రెండుసార్లు తీసుకోవడం వల్ల శరీరానికి యాంటీ ఆక్సిడెంట్లు అందుతాయి. లెమన్ గ్రాస్ ఒక సూపర్ హెర్బ్. యాంటీఆక్సిడెంట్స్, యాంటీమైక్రోబయల్ లక్షణాలు సమృద్ధిగా ఉన్న లెమన్ గ్రాస్ తో చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. దీనిని ఉదయమే టీ గా తీసుకోవటం వల్ల ఈజీగా బరువు తగ్గడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. లెమన్ గ్రాస్ టీ తాగడం వల్ల గట్ లో మంచి బ్యాక్టీరియా పరిమాణం పెరుగుతుంది. ఇది జీవక్రియను పెంచుతుంది. ఈ ఫ్యాట్ బర్నింగ్ టీ ని రోజుకు రెండుసార్లు తీసుకోవడం వల్ల పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు కరిగిపోతుంది. ఉబ్బరం, మలబద్ధకం, గ్యాస్ ను నివారిస్తుంది. ప్రతిరోజూ ఒక కప్పు లెమన్ గ్రాస్ టీ తాగడం వల్ల ఎసిడిటీ, గ్యాస్ట్రిక్ అల్సర్ల నుండి ఉపశమనం లభిస్తుంది. అలాగే, ప్రేగు కదలిక సాఫీగా ఉంటుంది. ఇది గట్ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. ఉదయమే కొంచెం లెమన్ గ్రాస్ టీ తీసుకోవడం వల్ల సీజనల్ ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. యాంటీఆక్సిడెంట్స్, యాంటీమైక్రోబయల్ లక్షణాలు సమృద్ధిగా ఉన్న లెమన్ గ్రాస్ టీ శరీరంపై ఫ్రీ రాడికల్స్ ప్రభావాలను తగ్గిస్తుంది. సీజనల్ ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. దీన్ని ఉదయాన్నే పరగడుపున తీసుకోవడం వల్ల ప్రయోజనం ఉంటుంది. కీళ్ల నొప్పులు తగ్గుతాయి. లెమన్ గ్రాస్ టీ లో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇది కీళ్లలో వాపు, నొప్పి తగ్గిస్తుంది. ఇందులో ఉండే ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్ సమ్మేళనాలు మంట నుంచి ఉపశమనం కలిగిస్తాయి. లెమన్ గ్రాస్ టీ మిమ్మల్ని రిలాక్స్ చేస్తుంది. ఉదయాన్నే లెమన్ గ్రాస్ టీ తీసుకుంటే రోజంతా యాక్టివ్ గా ఉండవచ్చు. ఇది టెన్షన్లను తగ్గించి, మెదడును రిలాక్స్ చేస్తుంది. ఇది తలనొప్పి సమస్యను పరిష్కరిస్తుంది. అలాగే నిద్రలేమిని దూరం చేస్తుంది. ఇక, లెమన్ గ్రాస్ టీ తయారీ కోసం ఒక గిన్నెలో ఒక కప్పు నీటిని వేడి చేయాలి.. ఇప్పుడు లెమన్ గ్రాస్ ఆకులు వేసి కాసేపు మరగనివ్వాలి. టీ రెడీ అయ్యాక వడకట్టాలి. రుచి కోసం కొంత తేనెను యాడ్ చేసుకోవచ్చు. దీన్ని రోజూ రెండుసార్లు తీసుకోవడం వల్ల శరీరానికి యాంటీ ఆక్సిడెంట్లు అందుతాయి.

## కిడ్నీలు, లివర్ ఆరోగ్యంగా ఉండాలంటే..!



మనం ఎప్పుడూ హార్ట్ హెల్త్ గురించే ఎక్కువ ఆలోచిస్తాం. కానీ మన బాడీలో లివర్, కిడ్నీలు చేసే పని గురించి పెద్దగా పట్టించుకోం. నిజానికి ఈ రెండు అవయవాలు మన శరీరంలో ఇంపార్టెంట్ పనులు చేస్తాయి.. ఫుడ్ లోని పోషకాలను లాక్కోవడం, బ్లడ్‌ను క్లీన్ చేయడం, బాడీలోని టాక్సిన్స్‌ను బయటికి పంపడం లాంటివి. ఒక పవర్‌ఫుల్ లైఫ్ స్టైల్‌కి ఇవి మెయిన్ పిల్లర్స్ లాంటివి. మన బాడీలో లివర్, కిడ్నీలు నాన్ స్టాప్‌గా పనిచేస్తూనే ఉంటాయి కాబట్టి వాటిని క్లీన్ చేసుకోవడం.. జాగ్రత్తగా చూసుకోవడం చాలా అవసరం. అప్పుడే మన బాడీ బ్యాలెన్స్‌డ్ గా హెల్దీగా పనిచేస్తుంది. లివర్, కిడ్నీలను నాచురల్‌గా క్లీన్ చేయడానికి 6 రకాల పండ్లను మీ డైట్‌లో చేర్చండి.

నేరేడు పండ్లు: ముఖ్యంగా వీటి గింజల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని ఆక్సిడేటివ్ ఒత్తిడి నుండి రక్షిస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉన్నవారికి ఇవి కిడ్నీలకు అద్భుతమైన రక్షణను అందిస్తాయి. ఇది శరీర మెటబాలిజాన్ని మెరుగుపరచడంతో పాటు కాలేయ ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. వారానికి ఒకసారి నేరేడు పండ్లు తిన్నా మంచి ఫలితాలు కనిపిస్తాయి. దానిమ్మ: దానిమ్మలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ ప్రాపర్టీస్ లివర్ ను, కిడ్నీలను ఫుల్ సేఫ్ గా ఉంచుతాయి. ఇవి ఇన్ఫ్లమేషన్ వల్ల వచ్చే డ్యామేజ్ ను తగ్గించి.. రెండు అవయవాల పనితీరును టాప్‌లో ఉంచుతాయి. బొప్పాయి: బొప్పాయిలో ఉండే పపైన్ అనే ఎంజైమ్ లివర్ క్లీనింగ్ కు గ్రేట్ హెల్ప్ చేస్తుంది. ఇది టాక్సిన్స్ ను బాడీ నుంచి బయటికి పంపడంలో సపోర్ట్ చేస్తుంది. విటమిన్ C, ఫ్లేవనాయిడ్స్ బాగా ఉండటంతో ఫ్యాటీ లివర్ నుంచి ప్రొటెక్షన్ ఇస్తుంది. ఆయుర్వేదంలో కూడా బొప్పాయికి స్పెషల్ ప్లేస్ ఉంది. క్రాన్బెర్రీ: క్రాన్బెర్రీలు పవర్ ఫుల్ డిటాక్సిఫైయింగ్ గుణాలున్న పండ్లు. ఇవి కిడ్నీలు, లివర్ లో ఉండే డేంజరస్ బ్యాక్టీరియాను తీసేయడంలో హెల్ప్ చేస్తాయి. దీని వల్ల క్రానిక్ ఇన్ ఫెక్షన్లు రాకుండా చూసుకోవచ్చు. మోసంబి: మోసంబి కేవలం జీర్ణవ్యవస్థను ఇంప్రూవ్ చేయడమే కాదు.. లివర్, కిడ్నీలను కూడా డిటాక్స్ చేయడంలో సపోర్ట్ చేస్తుంది. ఇందులో ఉండే లిమోనాయిడ్ పదార్థాలు లివర్ లోని టాక్సిన్లను తీసేయడంలో హెల్ప్ చేస్తాయి. వారానికి ఒకసారి తీసుకుంటే నాచురల్ డిటాక్స్ జరిగే ఛాన్స్ ఉంటుంది.

## మష్రూమ్ కాఫీ మస్త్ లాభాలు..!



ఇవి శరీరంలోని తెల్ల రక్త కణాలను సక్రియం చేస్తాయి. ఇన్ఫెక్షన్లతో పోరాడటం ద్వారా సరైన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి. మాష్రుమ్ కాఫీలో సాధారణ కాఫీ కంటే తక్కువ కెఫిన్ ఉంటుంది. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో తక్కువ మొత్తంలో కెఫిన్ తీసుకోవడం వల్ల రాత్రిపూట మంచి నిద్రకు దారితీస్తుంది.

పుట్టగొడుగు కాఫీ.. ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మష్రూమ్ కాఫీ గురించి వింటే ఆశ్చర్యపోవచ్చు. కానీ వీటితో అనేక ఆరోగ్య లాభాలుంటాయి. ఈ పుట్టగొడుగులతో తయారు చేసిన కాఫీ తాగటం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు. మంచి నిద్ర, ఎక్కువ శక్తి, మెరుగైన దృష్టి, రోగనిరోధక శక్తిని పెంచే ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు. పుట్టగొడుగుల కాఫీని సాధారణంగా మీరు కిరాణా దుకాణంలో లభించే వంటకు ఉపయోగించే పుట్టగొడుగుల నుండి కాకుండా, ఔషధ పుట్టగొడుగుల నుండి తయారు చేస్తారు. పుట్టగొడుగుల కాఫీ మిశ్రమాలలో ఉపయోగించే సాధారణ రకాల్లో చాగా, లయన్స్ మేన్, రీషి, కార్డిసెప్స్, కింగ్ ట్రంపెట్, టర్కీ టెయిల్ వంటివి ఎక్కువగా ఉన్నాయి. ఔషధ పుట్టగొడుగుల నుంచి ఈ కాఫీని తయారు చేస్తారు. పుట్టగొడుగులతో చేసే కాఫీ%ూ% విశ్రాంతిని ప్రోత్సహిస్తుంది. ఆందోళనను తగ్గించడానికి సహాయపడతుందని నిపుణులు చెబుతున్నారు.

పుట్టగొడుగు కాఫీలో కార్డిసెప్స్ ఉంటాయి. ఇవి శరీరంలో ఆక్సిజన్ వినియోగాన్ని పెంచుతాయి. అలసట, బలహీనత వంటి సమస్యలు తగ్గిపోతాయి. ఔషధ పుట్టగొడుగులు రోగ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి తోడ్పడతాయి. దీర్ఘకాలిక వాపు సమస్యలు, గుండె జబ్బుల వంటి సమస్యలను తగ్గిస్తాయి. పుట్ట గొడుగులలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియ మెరుగుపడడానికి ఉపయోగపడుతుంది. చాగా, రీషి వంటి పుట్టగొడుగులలో బీటా-గ్లూకాన్‌లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలోని తెల్ల రక్త కణాలను సక్రియం చేస్తాయి. ఇన్ఫెక్షన్లతో పోరాడటం ద్వారా సరైన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి.

మాష్రుమ్ కాఫీలో సాధారణ కాఫీ కంటే తక్కువ కెఫిన్ ఉంటుంది. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో తక్కువ మొత్తంలో కెఫిన్ తీసుకోవడం వల్ల రాత్రిపూట మంచి నిద్రకు దారితీస్తుంది.

## రోజూ రెండు లవంగాలు తింటే..?



ఈ సాధారణ అలవాటును అలవర్చుకోవడం ద్వారా ఆసుపత్రులకు దూరంగా ఉండవచ్చునని చెబుతున్నారు.. దీనిలోని ఆరోగ్యకరమైన లక్షణాలు శరీరానికి ప్రయోజనకరంగా ఉంటాయి. అందుకే ఆరోగ్య నిపుణులు కూడా లవంగం తినమని సిఫార్సు చేస్తున్నారు. లవంగాలు ఆరోగ్యానికి చాలా మంచివి. ప్రతిరోజు ఉదయం ఒక లవంగాన్ని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతారు. ఈ సాధారణ అలవాటును అలవర్చుకోవడం ద్వారా ఆసుపత్రులకు దూరంగా ఉండవచ్చునని చెబుతున్నారు.. దీనిలోని ఆరోగ్యకరమైన లక్షణాలు శరీరానికి ప్రయోజనకరంగా ఉంటాయి. అందుకే ఆరోగ్య నిపుణులు కూడా లవంగం తినమని సిఫార్సు చేస్తున్నారు. లవంగాలని పోషకాల పవర్‌హౌజ్ అని కూడా అంటారు. ఇందులో పవర్ ఫుల్ యాంటీ ఆక్సిడెంట్స్, యూజీనాల్ ఉంటాయి. ఇది ఓ రకమైన యాంటీ ఆక్సిడెంట్, ఇది శరీరాన్ని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడేందుకు హెల్ప్ చేస్తుంది. ప్రతిరోజూ రెండు లవంగాలు నమలడం వల్ల కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. లవంగాలలో ఉండే ఔషధ గుణాలు, ఖనిజాల కారణంగా ఆక్సీకరణ ఒత్తిడి, శోథ సమస్యలను తగ్గిస్తుంది. ఇది బరువు తగ్గడానికి దోహదం చేస్తుంది. లవంగాలని తీసుకుంటే క్యాన్సర్, మధుమేహం, పంటి నొప్పి, కడుపుపూతల వంటి సమస్యలు దూరమవుతాయని నిపుణులు చెబుతున్నారు. లవంగాన్ని నమలడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయని చెబుతారు. దీనిలోని యూజినాల్ అనే సమ్మేళనం రక్త కణాల నుండి చక్కెరను తొలగిస్తుంది. ప్రతి ఉదయం ఒక లవంగాన్ని నమలడం వల్ల నోటిలో, ప్రేగులలో జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తి మెరుగుపడి, జీర్ణక్రియ సజావుగా సాగుతుంది. లవంగాలు ఎముకల ఆరోగ్యానికి చాలా మంచివని చెబుతారు. ఒక లవంగాన్ని తినడం వల్ల ఎముకలు బలపడతాయి. అంతేకాకుండా ఇది దంత ఆరోగ్యానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. లవంగాలను నమలడం వల్ల చిగుళ్ల సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది.

# సినిమా



## కింగ్‌డమ్ హీరోకు డెంగ్యూ.. ఆస్పత్రిలో విజయ్ దేవరకొండ !

ఫిల్మ్ స్టార్ విజయ్ దేవరకొండ ఆస్పత్రిలో చేరాడు. అతను డెంగ్యూతో బాధపడుతున్నట్లు తెలిసింది. ఈనెల 20వ తేదీన అతను ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. విజయ్ దేవరకొండ కానీ ఇతర సభ్యులు ఎవరూ ఈ విషయాన్ని ధ్రువీకరించలేదు. దేవరకొండ నటించిన కొత్త చిత్రం కింగ్‌డమ్ ఈనెల 31వ తేదీన రిలీజ్ కానున్నది. కింగ్‌డమ్ చిత్రాన్ని గౌతం తిన్ననూరి డైరెక్ట్ చేశాడు. ఆ ఫిల్మ్‌లో భాగ్యశ్రీ బోర్సే, సత్యదేవ్ నటిస్తున్నారు. సీతార ఎంటర్‌టైన్మెంట్స్, ఫార్చ్యూనర్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌పై ఆ మూవీని రిలీజ్ చేస్తున్నారు. పూర్తి స్థాయి కమర్షియల్ ఫిల్మ్‌గా కింగ్‌డమ్‌ను రూపొందించారు. వాస్తవానికి మార్చి 30న రిలీజ్ కావాల్సిన ఆ సినిమాను పోస్టు ప్రొడక్షన్ సమస్య వల్ల వాయిదా వేశారు. కింగ్‌డమ్ ఫిల్మ్‌కు చెందిన హిందీ వర్షన్‌ను థియేటర్లలో కాకుండా నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజ్ చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. రణ్‌వీర్ సింగ్ నటిస్తున్న డాన్ 3 చిత్రంలో విలన్ పాత్రలో విజయ్ దేవరకొండ పోషించనున్నట్లు తెలుస్తోంది. ఫర్హాన్ అక్తర్‌కు సంబంధించిన ఆ ఫిల్మ్‌లో విక్రాంత్ మాసే స్థానంలో దేవరకొండకు ఛాన్స్ దక్కినట్లు కొన్ని రూమర్స్ వినిపిస్తున్నాయి.

## అమ్మాయి పోస్టర్ చూడగానే అందరూ పారిపోతారు

అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో వస్తోన్న చిత్రం పరదా. లేడీ ఓరియంటెడ్ మూవీగా వస్తోన్న ఈ సినిమాకు ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో సంగీత, దర్శనా రాజేంద్రన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా వచ్చే నెల ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్‌కు ఇంకా నెల రోజుల సమయం ఉండగానే మేకర్స్ ప్రమోషన్స్ ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే ఈ సినిమా నుంచి ఓ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు హాజరైన అనుపమ పరమేశ్వరన్ తన సినిమా గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఒక అమ్మాయి లీడ్ రోల్‌గా సినిమా పోస్టర్ చూస్తే అందరూ కూడా వెనక్కి వెళ్లిపోతారని అనుపమ తెలిపింది. అది ప్రొడ్యూసర్స్, డిస్ట్రిబ్యూటర్స్, ఓటీటీతో పాటు ఆడియన్స్ కూడా కావొచ్చని పేర్కొంది. అయితే అది తప్పని నేను చెప్పట్లేదు..అదే రియాలిటీ అని అనుపమ వెల్లడించింది. ఆ రియాలిటీ నుంచే వచ్చిన సినిమా పరదా అని.. మా సినిమా దాదాపు ఏడాది క్రితమే పూర్తయిందని అనుపమ పరమేశ్వరన్ చెప్పుకొచ్చింది. మా సినిమా రిలీజ్ డేట్ కోసం చాలా కష్టపడ్డామని.. చివరికీ ఆగస్టు 22న మీ ముందుకు వస్తున్నామని తెలిపింది.






## తెలుగులోకి రాబోతున్న తమిళ సూపర్‌హిట్ 'మై బేబీ'.. ఆసక్తికరంగా ట్రైలర్

ఇటీవల తమిళంలో విడుదలై భారీ విజయం సాధించిన '%ణచీూ%' చిత్రం ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది. ఎస్.కె. పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మాత సురేష్ కొండేటి ఈ చిత్రాన్ని 'మై బేబి' పేరుతో ఈనెల జూలై 18న థియేటర్లలో విడుదల చేయబోతున్నారు. నెల్సన్ వెంకట్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నిమిషా సజయన్, అథర్వ మురళి కీలక పాత్రల్లో నటించారు. గతంలో 'ప్రేమిస్తే', 'జర్నీ', 'షాపింగ్ మాల్', 'పిజ్జా' వంటి విజయవంతమైన అనువాద చిత్రాలను అందించిన సురేష్ కొండేటి, 'మై బేబి'తో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ సినిమా విడుదలకు ఒక్కరోజే ఉండడంతో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. హాస్పిటల్ మాఫియా ఆధారంగా తెరకెక్కినట్లు తెలుస్తుంది. ఈ చిత్రం ఆనంద్ (అథర్వ), దివ్య (నిమిషా సజయన్) అనే జంట చుట్టూ తిరుగుతుంది. ఆనంద్ తన లవ్ ఫెయిల్ అవ్వడం వలన మందుకి బానిసగా మారతాడు. దివ్య బోర్డర్‌లైన్ పర్సనాలిటీ డిజార్డర్ అనే మానసిక సమస్యతో బాధపడుతూ ఉంటుంది. వీరిద్దరికి అనుకోకుండా పెళ్లి జరుగుతుంది. అయితే ఆనంద్ దివ్య మానసిక పరిస్థితిని అర్థం చేసుకుని, ఆమెను ప్రేమిస్తాడు. వారిద్దరూ సంతోషంగా జీవిస్తారు. ఈ క్రమంలోనే దివ్య గర్భవతి అవుతుంది, వారికి ఒక బాబు పుడతాడు. అయితే, బిడ్డ పుట్టిన కొన్ని నిమిషాలకే, ఆ బిడ్డ తమది కాదని, ఎవరో ఆసుపత్రిలో మార్చేశారని దివ్య పదేపదే చెబుతుంది. ఆమె మానసిక స్థితి కారణంగా మొదట ఎవరూ ఆమె మాటలు నమ్మరు. కానీ ఆనంద్ తన భార్య మాటలను నమ్మి, నిజం తెలుసుకోవడానికి బయలుదేరతాడు. ఆనంద్ తన బిడ్డను కనుగొనడానికి వెళ్లిన క్రమంలో పిల్లలను కిడ్నాప్ చేసి అమ్ముకునే ఒక పెద్ద నెట్‌వర్క్‌ను కనుగొంటాడు. అయితే ఈ నెట్‌వర్క్‌ని నడిపిస్తుంది ఎవరు. ఆనంద్ ఈ నెట్‌వర్క్‌ని ఎలా కనిపెట్టాడు. దివ్య తనకి పుట్టిన బిడ్డని మార్చేశారు అని ఎలా తెలుసుకుంటుంది అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే.



## సత్యదేవ్ కోటి రూపాయల ఆర్టిస్ట్.. ఆ మార్క్ ఎప్పుడో దాటేశాడు!

టాలెంట్ ఆర్టిస్ట్ సత్యదేవ్ మొదట్లో హీరో స్నేహితుడి పాత్రలు చేసేవాడు. తర్వాత విలనిజం చేశాడు. అలాగే హీరోగానూ సినిమాలు చేస్తున్నాడు. ఆ మధ్య ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలోనూ యాక్ట్ చేశాడు. కానీ ఎడిటింగ్‌లో తను కనిపించే దాదాపు 16 నిమిషాల సీన్లను లేపేశారు. కావాల్సినంత ప్రతిభ ఉన్నా.. ఎందుకో కాస్త వెనకబడుతున్నాడు. ఇతడు చివరగా నటించిన జీబ్రా కూడా బాక్సాఫీస్ వద్ద మంచి ఫలితాన్ని అందుకోలేకపోయింది.

**నేనప్పుడే చెప్పా..**

కానీ సత్యదేవ్ దమ్మున్న నటుడని మాత్రం పేరు సంపాదించుకున్నాడు. ప్రస్తుతం ఇతడు కింగ్‌డమ్ మూవీలో విజయ్ దేవరకొండ సోదరుడిగా నటిస్తున్నాడు. అలాగే సత్యదేవ్ చేతిలో ఫుల్ బాటిల్, గరుడ: చాప్టర్ 1 చిత్రాలున్నాయి. తాజాగా ఇతడు పరదా సినిమా సాంగ్ లాంచ్ ఈవెంట్‌కు హాజరయ్యాడు. ఈ క్రమంలో నిర్మాత విజయ్ డొంకాడ.. సత్యదేవ్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశాడు. సత్యతో 47 డేస్ సినిమా చేశాను. భయ్యా.. నువ్వు త్వరలోనే కోటి రూపాయల ఆర్టిస్టువి అవుతావు అని ఆ సినిమా షూటింగ్‌లోనే అన్నాను.

**చాలా టాలెంట్**

ఆ రూ.1 కోటి మార్కు ఆయన ఎప్పుడో దాటేశారు. సత్య చాలా టాలెంటెడ్ ఆర్టిస్ట్. ఆయన నాకు ఫ్యామిలీ మెంబర్‌లానే అనిపిస్తాడు అని చెప్పుకొచ్చాడు. పరదా సినిమా విషయానికి వస్తే.. ఇందులో అనుపమ ప్రధాన పాత్రలో నటించింది. 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహించగా విజయ్ డొంకాడ, శ్రీనివాసులు పీవీ, శ్రీధర్ మక్కువ నిర్మిస్తున్నారు. ఆగస్టు 22న పరదా విడుదల కానుంది.

# బెంగళూరు తొక్కిసలాటపై ప్రభుత్వం సంచలన నివేదిక

**బెంగళూరు:** ఐపీఎల్–18 సీజన్‌లో రాయల్ బెంగుళూరు ఛాలెంజర్స్ విజయం సాధించి ట్రోఫిని అందుకుంది. అనంతరం, విజయోత్సవాల వేళ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట కారణంగా 11 మంది మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి తాజాగా కాంగ్రెస్ సిద్దరామయ్య ప్రభుత్వం విడుదల చేసిన నివేదికలో కీలక విషయాలను వెల్లడించింది. ఈ నివేదికలో ఆర్సీబీ యాజమాన్యంపై ప్రభుత్వం ఆరోపణలు చేసింది. అలాగే, నివేదికలో విరాట్ కోహ్లీ పేరు కూడా ప్రస్తావించడం సంచలనంగా మారింది. తొక్కిసలాటపై ప్రభుత్వం అందించిన నివేదిక ప్రకారం.. 'ఐపీఎల్–18 సీజన్‌లో ఆర్సీబీ విజయం సాధించింది. దీంతో జూన్ మూడో తేదీన ఆర్సీబీ యాజమాన్యం పోలీసులను సంప్రదించి విజయోత్సవ పరేడ్ గురించి చెప్పారు. వేడుకలకు సంబంధించి వారు సమాచారం మాత్రమే ఇచ్చారు. అంతేగానీ.. వేడుకల గురించి ఫార్మట్ ప్రకారం అనుమతులు కోరుతూ ఎలాంటి అభ్యర్థనలు చేయలేదు. ఇలాంటి ఈవెంట్‌ల కోసం కనీసం ఏడు రోజుల ముందే అనుమతులు తీసుకోవాలి. కానీ, అలాంటిదేమీ లేకుండా.. విజయం అనంతరం పోలీసులను సంప్రదించకుండానే ఆర్సీబీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో విక్టరీ పరేడ్ గురించి పోస్టు పెట్టింది. చిన్నస్వామి స్టేడియంలో జరిగే ఈ వేడుకకు ఉచిత ప్రవేశమని ప్రకటించింది. ఆ తర్వాత.. మరో పోస్టులో విరాట్ కోహ్లీకి సంబంధించిన వీడియోను కూడా పంచుకుంది. అందులో ఆయన ఈ విజయాన్ని బెంగళూరు ప్రజలు, ఆర్సీబీ అభిమానులతో జరుపుకోవాలని ఉందని పేర్కొన్నారు. దీంతో స్టేడియం సామర్థ్యానికి మించి మూడు లక్షల మందికి పైగా హాజరయ్యారు. స్టేడియం చుట్టూ దాదాపు 14 కి.మీ. దూరం



వరకు ప్రజలు గుమిగూడారు. దీంతో మార్గమధ్యలో, స్టేడియం వద్ద పెద్ద మొత్తంలో పోలీసు సిబ్బందిని మోహరించాం. నిర్వాహకులకు సరైన ప్రణాళికలు లేకపోవడం, సంబంధిత అధికారులకు ముందస్తు సమాచారం అందించడంలో విఫలం కావడం వల్లే తొక్కిసలాట జరిగింది. స్టేడియం వద్దకు భారీ సంఖ్యలో అభిమానులు తరలి రావడంతో ఎంట్రీ పాస్‌లు కావాలని నిర్వాహకులు ఎక్స్‌లో పోస్టులు పెట్టారు. దీంతో అప్పటికే అక్కడికి చేరుకున్నవారు గందరగోళానికి గురయ్యారు. గేట్లు తెరిచే క్రమంలో తొక్కిసలాట జరిగింది. మరోవైపు 1,2, 21 గేట్ నంబర్ల వద్ద ప్రజలు బలవంతంగా లోపలికి ప్రవేశించేందుకు ప్రయత్నించగా.. పోలీసులు వారిని అడ్డుకొని ఉద్రిక్తతలను తగ్గించారు. ఈ క్రమంలో వేడుకను రద్దు చేయాల్సి ఉన్నా, కార్యక్రమాన్ని మాత్రమే కుదించారు అని పేర్కొంది. అయితే, ఈ ఘటనకు సంబంధించి తమ నివేదికను రహస్యంగా ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టును అభ్యర్థించింది. అయితే, దాన్ని తిరస్కరించిన న్యాయస్థానం అలాంటి గోప్యతకు చట్టపరమైన కారణాలు లేవని పేర్కొంది.

# బంగ్లాదేశ్‌లో పాక్ తాలిబన్ల నియామకాలు!

**ఇంటర్నెట్‌డెస్క్:** పాకిస్థాన్‌లో ఉగ్రదాడులకు పాల్పడుతున్న తెహ్రీకే ఈ తాలిబన్ పాకిస్థాన్ ఇప్పుడు తన కార్యకలాపాలను బంగ్లాదేశ్‌కు విస్తరించింది. ఈ విషయం భారత్‌కు ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంది. మరోవైపు ఢాకా పాలకులు మాత్రం ఈ విషయాన్ని ఏమాత్రం పట్టించుకోవడంలేదు. ఇటీవల కాలంలో ఇద్దరు బంగ్లాదేశీలు పాక్ మీదుగా అఫ్గానిస్థాన్‌కు చేరుకొన్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. వీరిలో ఒకరు వజీరిస్థాన్‌లో పాక్ సైన్యంతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందాడు. మరోవైపు అదే సమయంలో మిలిటెంట్ నెట్‌వర్క్‌లతో సంబంధాలున్న 36 మంది బంగ్లాదేశీయులను మలేసియాలో అరెస్టు చేశారు. హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత స్థానిక జిహాదీ గ్రూపులు బలపడుతున్న వేళ.. టీటీపీ ఇక్కడ చేరింది. జులైలో.. బంగ్లాదేశ్ యాంటీ టెర్రరిజమ్ స్క్వాడ్ షమిన్ మహఫుజ్, ఎండీ ఫైసల్ అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసింది. వీరికి టీటీపీతో సంబంధాలున్నాయని డెయిలీ స్టార్ పత్రిక పేర్కొంది. ఇప్పటి వరకు కనీసం 8 మంది బంగ్లాదేశ్ వాసులు టీటీపీలో చురుగ్గా ఉన్నట్లు ఆ దేశ ఇంటెలిజెన్స్ గణాంకాలు చెబుతున్నాయి. గతంలో కూడా బంగ్లాదేశ్ వాసులు విదేశీ ఉగ్రసంస్థలతో సంబంధాలు పెట్టుకొన్నారు. 2016లో ఢాకాలో జరిగిన పేలుడులో 22 మంది చనిపోయారు.



### అతడి చరిత్ర మొత్తం నేరమయం

జులై 14వ తేదీన బంగ్లా యాంటీ టెర్రర్ యూనిట్ షమాని మహఫుజ్‌ను నారాయణ్ గంజ్‌లో అరెస్టు చేసింది. అతడికి టీటీపీతో సంబంధాలు ఉన్నట్లుపేర్కొంది. గతంలో అతడు జమాత్‌ఉల్ ముజాహిద్దీన్ బంగ్లాదేశ్‌లో వ్యవస్థాపకుడు. ఆ తర్వాత జమాత్ ఉల్ అన్సారీ ఫిల్ హిందల్ షరాకియా అనే సంస్థను స్థాపించాడు. 2014లో ఉగ్ర నియమాకాలు చేపట్టినందుకు, 2023లో పేలుడు పదార్థాలు ఉన్నందుకు అతడిని అరెస్టు చేశారు. అతడిని 2024 అక్టోబర్‌లో బెయిల్‌పై విడుదల చేశారు. అతడికి కుకీ–చాన్ నేషనల్ ఫ్రంట్ నేత నాథన్ బోమ్‌తో సంబంధాలున్నాయి. దీనికి చిట్టగాంగ్ హిల్ ప్రాంతంలో ట్రైనింగ్ క్యాంప్‌లు ఉన్నాయి. ఇక తాజాగా అరెస్టు అయిన ఎండీ ఫైసల్ అఫ్గానిస్థాన్‌కు వెళ్లి వచ్చాడు. ఇతడితోపాటు అహ్మద్ జుబైర్ అనే వ్యక్తి ఉన్నా.. అతడు పాక్ ఆర్మీ వజీరిస్థాన్‌లో చేపట్టిన ఆపరేషన్‌లో చనిపోయాడు. వీరిని అఫ్గానిస్థాన్‌లోని ఏరోనాటికల్ ఇంజినీర్ ఇమ్రాన్ హైదర్ టీటీపీలో చేర్చుకొన్నాడు. బంగ్లాదేశ్ నుంచి వచ్చేవారిని జిహాద్‌కు సిద్ధం చేయడంలో అతడిదే కీలక పాత్ర.

# ఎన్నికల 'పవర్ ప్లే'.. ఉచితం అంటూ బీహారీలకు నితీశ్ బంపరాఫర్!

**పాట్నా:** బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల వేళ ఓటర్లను ఆకర్షించేందుకు ప్రభుత్వం, ప్రతిపక్షం.. ప్రజలకు వరాలను ప్రకటిస్తున్నాయి. బీహార్‌లో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ముఖ్యమంత్రి నితిశ్ కుమార్ భారీ ప్లాన్‌తో హామీలు ఇస్తున్నారు. తాజాగా ప్రజలకు బంపరాఫర్ ఇచ్చారు. బీహార్‌లో 125 యూనిట్ల లోపు కరెంటు బిల్లులు వస్తే డబ్బులు చెల్లించాల్సి అవసరం లేదని ఆఫర్ ప్రకటించారు. వచ్చే నెల నుంచే ఇది అమలులోకి వస్తుందని నితిశ్ చెప్పుకొచ్చారు. సీఎం నితీశ్ కుమార్ తాజాగా ట్విట్టర్ వేదికగా మరో పథకాన్ని ప్రకటించారు. ట్విట్టర్‌లో నితిశ్..'బీహార్ ప్రజల అవసరాల కోసం మేం మరో పథకాన్ని తీసుకువస్తున్నాం. మేం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కరెంట్ చార్జీలు అందుబాటు ధరల్లోనే ఇస్తున్నాం. దీనిపై ఇప్పుడు మరో నిర్ణయం తీసుకున్నాం. గృహ వినియోగదారులు 125 యూనిట్ల వరకు కరెంట్ వాడుకుంటే.. వారు ఎలాంటి ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ పథకం ఆగస్టు ఒకటో తేదీ నుంచి అమల్లోకి వస్తుంది. అంటే, జూలై బిల్లులను కూడా కట్టనక్కర్లేదు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని 1.67 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. రానున్న మూడేళ్లలో గృహ వినియోగదారులందరి మద్దతుతో ప్రతి



ఇంటిపై సోలార్ పవర్ ప్లాంట్లను అమర్చాలని నిర్ణయించాం. బీహార్‌లో 10వేల మెగావాట్ల సోలార్ ఎనర్జీని ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాంకుటీర్ జ్యోతి పథకం కింద.. అత్యంత పేద కుటుంబాలకు సోలార్ ప్లాంట్ల ఖర్చును ప్రభుత్వమే భరిస్తుంది. మిగతా వారికి అందుబాటు ధరల్లోనే వీటిని అందజేస్తాం' అని వెల్లడించారు. దీంతో, ఈ పథకంపై బీహార్ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలైంది. ఈ పథకం ఎన్నికల్లో ప్రభావం చూపించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా.. బీహార్ మరికొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అధికారం కోసం అన్ని పార్టీ ప్రజలకు కీలక హామీలు ఇస్తున్నాయి. ఇక, తాము మళ్లీ అధికారంలోకి వస్తే ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని నీతీశ్ ఇటీవల హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

## ప్రజ్ఞానందా చరిత్ర

చెన్నై : అంతర్జాతీయ చెస్ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్‌సన్‌కు దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. భారతీయ యువ గ్రాండ్ మాస్టర్ల చేతిలో వరుసగా ఓటమిపాలవుతూ వస్తున్నాడు. గ్రాండ్ చెస్ టూర్ 2025 జాగ్రెబ్ ఈవెంట్‌లో కార్ల్‌సన్‌ను గుకేశ్ చావు దెబ్బ కొట్టగా.. ఇప్పుడు లాస్ వేగాస్‌లో రమేశ్ బాబు ప్రజ్ఞానందా ఓడించాడు. భారతీయులు కొట్టిన ఈ దెబ్బలకు ఇక మాగ్నస్ కార్ల్‌సన్ ఏకంగా చెస్ నుంచి తప్పుకోవడమే మిగిలుందని కామెంటేటర్లు అనడం విశేషం.లాస్ వేగాస్ వేదికగా జరిగిన ఫ్రీ స్టయిల్ చెస్ గ్రాండ్ స్లామ్ టూర్‌లో ప్రపంచ నెంబర్ 1 మాగ్నస్ కార్ల్‌సన్‌ను భారత గ్రాండ్ మాస్టర్ రమేశ్ బాబు ప్రజ్ఞానంద ఓడించాడు. 19 ఏళ్ల ప్రజ్ఞానందా ఐదు సార్లు ఛాంపియన్ అయిన కార్ల్‌సన్‌ను కేవలం 39 ఎత్తుల్లోనే ఓడించాడు. నార్వేకు చెందిన గ్రాండ్‌మాస్టర్ కార్ల్‌సన్ ఇటీవల భారత ప్రస్తుత ఛాంపియన్ డి.గుకేశ్ చేతుల్లో వరుస పరాభవాలను చవి చూశాడు.ఈ ఏడాది ఇప్పటికే మూడు టోర్నమెంట్లు గెలుచుకున్న ప్రజ్ఞానంద ఇప్పుడు కార్ల్‌సన్‌ను క్లాసికల్, రాపిడ్, బ్లిట్స్ మూడు ఫార్మాట్లలోనూ ఓడించాడు. కార్ల్‌సన్‌ను ఇలా మూడు ఫార్మాట్లలోనూ ఓడించిన తొలి భారతీయుడిగా ప్రజ్ఞానంద నిలవడం విశేషం. ఈ ఓటమితో పాటు మరో మ్యాచ్‌లో వెస్లీ సో చేతితోనూ ఓడిన కార్ల్‌సన్ ఈ ఈవెంట్‌ను బయటకు వెళ్లిపోయాడు.వైట్ గ్రూప్‌లో ఉన్న ప్రజ్ఞానంద మొదటగా అబ్దుసత్తోరోవత్‌తో జరిగిన మ్యాచ్‌లో డ్రా, తర్వాత అసౌబాయేవా, కీమర్‌పై వరుస విజయాలు సాధించాడు. చివరగా కార్ల్‌సన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఎత్తుగడలు వేస్తూ విజయం సాధించడమే కాకుండా 4.5 పాయింట్లతో గ్రూప్ టాప్‌లో నిలిచాడు.ఫ్రీ స్టయిల్ చెస్ గ్రాండ్ స్లామ్ టూర్‌లో ప్రత్యేకత ఏమిటంటే.. ప్రతి ఆటగాడికి పది నిమిషాల టైమ్ కంట్రోల్ ఉంటుంది. ప్రతి మూవ్‌కు పది సెకన్లు. రెండు గ్రూపులుగా విడిపోయి వైట్ అండ్ బ్లాక్‌లో ప్రతి ఒక్కరూ రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో ఎనిమిది మంది ఆటగాళ్లతో ఆడాల్సి ఉంది. టాప్ 4లో నిలిచిన వారి మధ్య టైటిల్ పోరు సాగుతోంది. గురువారం క్వార్టర్ ఫైనల్స్ జరగనుండగా.. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి రెండు లక్షల అమెరికా డాలర్లను బహుమతిగా అందజేయనున్నారు.

## అమర్‌నాథ్ యాత్ర నిలిపివేత..



**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్‌లో కొనసాగుతున్న అమర్‌నాథ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు. యాత్రా మార్గంలో భారీ వర్షాలు కురియనున్నాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో పహల్గామ్, బాల్టాల్ మార్గాలలో కొనసాగుతున్న అమర్‌నాథ్ యాత్రను గురువారం(జూలై 17)న ఒకరోజు నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. కుండపోత వర్షం కారణంగా కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్నందున, ముందు జాగ్రత్త చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వివరించారు. శుక్రవారం (జూలై 18)న యాత్ర తిరిగి ప్రారంభమయ్యే ముందు భద్రతా తనిఖీలు నిర్వహించనున్నారని తెలిపారు. కశ్మీర్ డివిజనల్ కమిషనర్ విజయ్ కుమార్ బిధురి మీడియాతో మాట్లాడుతూ గత రెండు రోజులుగా నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల కారణంగా, ట్రాక్‌లపై మరమ్మతు, నిర్వహణ పనులు చేపట్టాల్సిన అవసరం ఏర్పండిందన్నారు. అందుకే గురువారం నాడు ఈ రెండు బేస్ క్యాంపుల మీదుగా పవిత్ర గుహ వైపు వెళ్లేదారిలో ఎటువంటి రాకపోకలను అనుమతించకూడదని నిర్ణయించామన్నారు. పగటిపూట వాతావరణ పరిస్థితులను అనుసరించి శుక్రవారం యాత్ర తిరిగి ప్రారంభమయ్యే అవకాశం ఉందన్నారు. గందర్‌బాల్ జిల్లాలోని యాత్ర బాల్తాల్ మార్గంలో కొండచరియలు విరిగిపడి ఒక మహిళ మృతిచెందిన నేపథ్యంలో అప్రమత్తమైన అధికారులు యాత్రను ఒకరోజు నిలిపివేసి మరమ్మతులు చేపట్టాలని నిర్ణయించారు. అమర్‌నాథ్ యాత్రా మార్గంలోని బాల్తాల్ ప్రాంతంలో అధిక వర్షపాతం కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. వర్షాకాలంలో పర్వత ప్రాంతాలలో ఇటువంటి ప్రమాదాలు పొంచి ఉంటాయని అధికారులు తెలిపారు. జూలై 3న యాత్ర ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు 2.47 లక్షలకు పైగా యాత్రికులు అమర్‌నాథ్ పవిత్ర గుహను సందర్శించుకున్నారు.

## ప్రభుత్వంలో కలవాలన్న ఆహ్వానం తర్వాత.. ఫడ్నవీస్‌ను కలిసిన ఉద్ధవ్ ఠాక్రే



**ముంబై:** మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌ను శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే గురువారం కలిశారు. కుమారుడు ఆదిత్య ఠాక్రే కూడా ఆయన వెంట ఉన్నారు. ప్రతిపక్షంలో ఉన్న ఉద్ధవ్ ఠాక్రే పాలకపక్షంలోకి మారాలని అసెంబ్లీ వేదికగా సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఆహ్వానించిన ఒక రోజు తర్వాత ఇది జరిగింది. శాసన మండలి చైర్‌పర్సన్ రామ్ షిండే గదిలో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, ఉద్ధవ్ ఠాక్రే సమావేశమయ్యారు. సుమారు 20 నిమిషాలపాటు వీరిద్దరూ మాట్లాడుకున్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడి నియామకం, వివాదాస్పద త్రిభాషా విధానం వంటి అంశాలపై చర్చించారు. కాగా, మహారాష్ట్రకు చెందిన వివిధ సంపాదకులు రాసిన వ్యాసాల సంకలనం 'మనకు హిందీ ఎందుకు అవసరం?' అనే పుస్తకాన్ని సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌కు ఉద్ధవ్ ఠాక్రే అందజేశారు. త్రిభాషా విధాన నిర్ణయాన్ని సమీక్షించే కమిటీకి నేతృత్వం వహిస్తున్న నరేంద్ర జాదవ్‌కు కూడా ఆ కాపీ ఇవ్వాలని ఆయన కోరారు. మరోవైపు ఉద్ధవ్ ఠాక్రే కుమారుడు, మాజీ మంత్రి ఆదిత్య ఠాక్రే కూడా ఆయన వెంట ఉన్నారు. 1వ తరగతి నుంచి మూడు భాషల విధానాన్ని అమలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ అనేక మంది జర్నలిస్టులు, సంపాదకులు రాసిన వ్యాసాల సంకలనాన్ని సీఎం ఫడ్నవీస్‌కు అందజేసినట్లు ఆదిత్య ఠాక్రే తెలిపారు.

## షాపింగ్ మాల్‌లో అగ్ని ప్రమాదం.. 50 మంది మృతి

**ఇంటర్నెట్‌డెస్క్:** ఇరాక్ లోని షాపింగ్‌మాల్‌లో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో 50 మంది ప్రాణాలు కోల్పోయారని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఆల్‌కుట్ ప్రాంతంలో జరిగిన ఈ ప్రమాదం బారినపడి మృతిచెందిన వారిలో పిల్లలు, చిన్నారులే ఎక్కువగా ఉన్నారని పేర్కొన్నాయి. సోషల్ మీడియాలో వెలుగులోకి వచ్చిన దృశ్యాల్లో మాల్‌లో చాలాభాగం మంటల్లో చిక్కుకుపోయినట్లు కనిపించింది (%మీుంంఱజవ టఱతీవ ఫ్ ంష్ట్రశీజూజూఱఅస్త్ర ఝశ్రీశ్రీ). ఐదంతస్థుల మాల్‌లో చోటుచేసుకున్న ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. 48 గంటల్లో ప్రాథమిక దర్యాప్తు వివరాలు వెల్లడిస్తామని స్థానిక యంత్రాంగం వెల్లడించింది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.